

మంగళవారం 14 జూలై 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**మత్స్యకారుల కన్నీళ్లపై రాజకీయాలు మానుకో జగన్**

- మంత్రి అచ్చెన్నాయుడు

- వివరాలు 6 లో..


## ఫాస్ట్ ట్రాక్‌లో పోలవరం

పోలవరం ప్రాజెక్టు పనులు ఫాస్ట్ ట్రాక్‌లో పెట్టి వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపా రు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన ఆయన హెలికాప్టర్ నుంచి ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అధికారులతో ప్రాజెక్టు ను సందర్శించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో వివరాలు వెల్లడించారు. ముందుగా అనకాపల్లి వరకూ పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని తరలించి ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు అఖండ హారతి ఇస్తామని ప్రకటించారు. పోలవరం పనులు ఇప్పటివరకు 89 శాతం మేర పూర్తయ్యాయని వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పనులు పూర్తి చేసి సెప్టెంబరు 1న జాతికి అంకితం చేస్తామని తెలిపారు.

- వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం
- ఆగస్టు 14న అనకాపల్లికి గోదావరి జలాలు
- సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం
- రాష్ట్రవ్యాప్తంగా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు వేగవంతం
- జలధార-జలహారతి పనులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు
- పోలవరం వద్ద మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రాజెక్టును పరిశీలించి పనుల పురోగతిపై సమీక్ష

2



## గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత

- అన్నపూర్ణ ఖ్యాతి సర్ ఆర్థర్ కాటన్‌తో సార్థకం
- రెండేళ్లలో ఇరిగేషన్‌కి రూ.24 వేల కోట్లు ఖర్చు
- క్యాలెండర్‌కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు
- పుష్కరాలకు ముందే పోలవరం జాతికి అంకితం
- పిచ్చుకలంకలో రైతుల సమావేశంలో సీఎం చంద్రబాబు
- ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనుల ప్రారంభం



*గోదావరి డెల్టాకు శాశ్వత రక్షణ కల్పించే చర్యల్లో భాగంగా  సర్ అర్థర్ కాటన్ బ్యారేజ్‌కు కొత్త గేట్లను అమరుస్తున్నట్టు ముఖ్యమం త్రి చంద్రబాబు వెల్లడించారు. ధవళేశ్వరం బ్యారేజీకి రూ.152. 95 కోట్ల వ్యయంతో 117 కొత్త గేట్లను అమర్చే పనులను ఆయన ప్రారంభించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం పిచ్చుకలంకలో రైతులతో ముఖాముఖి సభలో పాల్గొన్నారు.  వచ్చే ఏడాది జూన్ నెలకు కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి డెల్టాకు దేశానికే అన్నపూర్ణ అనే ఖ్యాతి రావడానికి సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్టే కారణమని, అనంతరం ఎన్టీఆర్ హయాంలో నిర్మించిన కొత్త బ్యారేజీతో మరో పంటకు సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందని గుర్తుచేశారు.*

4



## భోగాపురం ఎయిర్‌పోర్టుకు గుర్తింపు

- కేటగిరీ-1 జాబితాతో 39వ స్థానం
- అంతర్జాతీయ విమానాల రాకపోకలకు వీలుగా మార్గం సుగమం

అమరావతి(చైతన్యరథం): త్వరలో ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు ఇచ్చింది. 'ఇమిగ్రేషన్, విదేశీ యుల చట్టం-2025' పరిధిలోకి ఈ ఎయిర్‌పోర్టును చేర్చింది. అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. దీంతో కేటగిరీ-1 విమానా శ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానంలోకి చేరింది. కేంద్ర హోంశాఖ నిర్ణయంతో ఈ ఎయిర్‌పోర్టు నుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలకు మార్గం సుగమం కానుంది. ఈ నోటిఫికేషన్‌తో ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా భోగాపురం ఎయిర్‌పోర్టు గుర్తింపు పొందింది. కేంద్ర హోంశాఖ అదనపు కార్యదర్శి నితేష్‌కుమార్ వ్యాస్ పేరిట ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ప్రధాన కేంద్రంగా మారనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ఆ ప్రాంత అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుంది. విమానా శ్రయం ప్రారంభమైన తర్వాత అంతర్జాతీయ కనెక్టివిటీ పెరగడం తో పాటు వాణిజ్య, ఉపాధి అవకాశాలూ గణనీయంగా విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



## పవన్‌కు మహారాష్ట్ర సీఎం పరామర్శ



*భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సోమవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై కూడా ఆరా తీశారు. తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆస్పత్రికి వచ్చి పరామర్శించి నందుకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు.*

### మరో 325 ఎంబీబీఎస్ సీట్లకు ఎన్‌ఎంసీ ఆమోదం

- రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల లభ్యత 7090కి పెరుగుదల
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం

11



### కాశీబుగ్గ ప్రమాదంలో సాక్ష్యాల తారుమారు

- సీదిరి అప్పలరాజుపై కేసు నమోదు చేయాలి
- బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ డిమాండ్

9

# ఫాస్ట్ ట్రాక్‌లో పోలవరం పనులు

- వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తాం
- ఆగస్టు 14న అనకాపల్లికి గోదావరి జలాలు
- సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం
- రాష్ట్రవ్యాప్తంగా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులు వేగవంతం
- జలధార-జలహారతి పనులకు ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు
- పోలవరం వద్ద మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రాజెక్టును పరిశీలించి పనుల పురోగతిపై సమీక్ష




పోలవరం/ఏలూరు(చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టు పనులు ఫాస్ట్ ట్రాక్‌లో వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సీఎం హెలికాప్టర్ నుంచి ప్రాజెక్టు పనులను పరిశీ లించారు.అనంతరం అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు.ఈఏడాది ఆగస్టు 14తేదీన అనకాపల్లిలో గోదావరి జలాలకు అఖండ హారతి ఇస్తామని ప్రకటించారు. ముందు అనకాపల్లి వరకూ పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటిని తరలించనున్నట్టు వివ రించారు.వచ్చే ఏడాదిలోగా విశాఖకు నీటిని తరలించే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమం చేపడతామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటి కల్లా పూర్తి చేస్తామని.. వర్షపు సీజన్ సహా వరద నీటి ప్రవాహాలకు అనుగుణంగా జూలైలో గ్రావిటీపై నీటిని విడుదల చేయనున్నట్టు తెలిపారు. పోలవరం ఎడమ కాలువకు గోదావరి జలాలను విడుదల చేసి ఆగస్టు 14న అనకాపల్లి జిల్లాలో గోదావరిజలాలకు స్వాగతం పలికి అఖండ హారతి ఇస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని ప్రతినెలా ప్రజలకు వివరిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు జిల్లాలకు భారీ ప్రయోజనం కలుగు తుందని చెప్పారు. 7.2లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందుతుందని, 23.5లక్షల ఎకరాల ఆయ కట్టు స్థిరీ కరణ జరుగుతుందని, 28.5లక్షల మందికి తాగునీరు అందించవచ్చని వివరించారు. 23.44 టీఎంసీల నీటిని పారిశ్రామిక అవసరాలకు వినియో గించుకోవచ్చని, జలవిద్యుత్ ప్రాజెక్టుపూర్తయితే 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. హైబ్రిడ్ మోడల్‌లో పంప్డ్ స్టోరేజ్ అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించినట్లు చెప్పారు.

### నిర్వాసితులకు అన్యాయం జరగనివ్వం

2014లో ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశామని, నిర్వాసితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికే పోలవరంజిల్లాను ఏర్పాటు చేశా మని గుర్తుచేశారు. రంపచో డవరం నియోజకవర్గాన్ని కేంద్రంగా చేసుకుని పోలవరం జిల్లా ఏర్పాటు చేశామని, పునరావాస బాధ్యతను నెరవేర్చేందుకు పని చేశామని తెలిపారు. గతంలో పరిహారం విషయంలో అనేక ఫిర్యాదులు వచ్చేవని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. నిజమైన అర్హులకు న్యాయం చేస్తున్నామని, ఒక ప్రాజెక్టు వల్ల కొందరు లాభపడితే మరికొందరు నష్టపోతారని, నష్టపోయిన వారికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. 2019 నాటికే పోలవరం పనుల్లో 72 శాతం పూర్తి చేశామని, అనంతరం వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాజెక్టుపై కక్షపూరిత ధోరణి ప్రదర్శించిందని ముఖ్యమంత్రి విమర్శించారు. టెండర్లు రద్దు చేయవద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటీ సూచించి నా పట్టించుకోలేదన్నారు. రూ.440 కోట్లతో నిర్మించిన డయా ఫ్రం వాల్ దెబ్బతిన్నా గుర్తించలేదని, దానిని మళ్లీ నిర్మించాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం అదే డయాఫ్రం వాల్‌పై ఈసీఆర్ఎఫ్ నిర్మాణం కొనసాగుతోందని చెప్పారు. 2014 నుంచి ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టుపై 136 సార్లు సమీక్ష నిర్వహిం చానని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి నిధులు విడుదల చేయిం చుకున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమర్థ వంతంగా పనిచేస్తోందని, అధికారులు సమయం కేటాయించి పనులు వేగంగా పూర్తయ్యేలా మార్గనిర్దేశం చేస్తున్నారని చెప్పారు. ప్రాజెక్టును ఫాస్ట్‌ట్రాక్‌లో పెట్టామని, ప్రస్తుతం మొత్తం పనుల్లో 89 శాతం మేర పూర్తయ్యాయని వెల్లడించారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు పూర్తి చేస్తే, తమ ప్రభుత్వం రెండేళ్లలోనే 15 శాతం పనులు పూర్తి చేసి రూ.7,100 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు.

### సెప్టెంబరులో వెలిగొండ

వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పనులు పూర్తి చేసి సెప్టెంబరు 1 తేదీన ప్రాజెక్టు ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. గత పాలకులు పనులు పూర్తి కాకుండానే ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని.. టన్నెల్ బోరింగ్ మిషన్‌ను తీయకుండానే ప్రాజెక్టు పూర్తి అయ్యిందని మభ్య పెట్టారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 36 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులను మూడేళ్లలో పూర్తి చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా అనకాపల్లికి, అనంతరం విశాఖకు గోదావరి జలాలను అందించి తదుపరి గోదావరి-నాగావళి నదుల అనుసంధానాన్ని చేపడతామని వివరించారు. పోలవరం పూర్తయితే ప్రాజెక్టులో 194 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఏర్పడుతుందని, వరద జలాల్లో మరో 200 టీఎంసీలను సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. స్పిల్‌వే, రేడియల్ గేట్లు, కాఫర్ డ్యాం పనులు పూర్తయ్యాయని తెలిపారు. 36 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని తట్టుకునేలా గేట్ల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. గ్యాప్-1లో 40 శాతం, గ్యాప్-2లో 30 శాతం, గ్యాప్-3లో 100 శాతం పనులు పూర్తయ్యాయని, ప్రణాళిక ప్రకారమే పనులు సాగుతున్నాయన్నారు. ప్రాజెక్టు కోసం మొత్తం 94,152 ఎకరాల భూమిని సేకరించామని, అక్టోబర్ 2026 నాటికి భూసేకరణ పూర్తి చేస్తామని తెలిపారు. పునరావాసం కింద ఇప్పటికే 17,500 కుటుంబాలను తరలించామని, 2027 మార్చి నాటికి మిగిలిన వారందరికీ పునరావాసం కల్పిస్తామని చెప్పారు. ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో 17,118 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన పనులు కూడా 2027 మార్చికల్లా పూర్తి అవుతాయని వెల్లడించారు. కుడికాల్వ ఎర్త్ వర్క్స్ 100 శాతం పూర్తయ్యాయని, ఎడమకాల్వ ఎర్త్‌వర్క్స్ 99 శాతం పూర్తయ్యాయని తెలిపారు. కుడికాల్వపై స్ట్రక్చర్లలో మరో 4 శాతం మాత్రమే మిగిలి ఉందని, ఎడమకాల్వ స్ట్రక్చర్లు 83 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులకు వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. లెఫ్ట్, రైట్ ఇరిగేషన్ టన్నెల్ పనులు 100 శాతం పూర్తయ్యాయని తెలిపారు.

### ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతోంది

జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించే ముందు రాష్ట్ర ప్రభుత్వం రూ.4,730 కోట్లు ఖర్చు చేసిందని గుర్తుచేశారు. ఫేజ్-1 పనులకు కేంద్ర ప్రభుత్వం రూ.30,436 కోట్లకు ఆమోదం తెలిపిందని, గత రెండేళ్లలోనే రూ.8,823 కోట్లు విడుదల చేసిం దని తెలిపారు. అందులో రూ.7,100 కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.3,835 కోట్లు కేంద్రం నుంచి రావాల్సి ఉందని చెప్పారు. 22,058 నిర్వాసిత కుటుంబాలకు రూ.2,250 కోట్ల పరిహారం చెల్లించాల్సి ఉందని, ఇంటి స్థలం కొనుగోలు చేసుకునే వారికి అదనంగా రూ.2 లక్షలు ఇస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి శుభారంభమని, ప్రజల చిరకాల వాంఛ, దశాబ్దాల కోరిక అని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చితో ఫేజ్-1 పూర్తవుతుందని, అనంతరం వెంటనే ఫేజ్-2 పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా అనకాపల్లికి, ఆపై విశాఖకు గోదావరి జలాలు అందించి తర్వాత గోదావరి-నాగావళి అనుసంధానాన్ని అమలు చేస్తామని తెలిపారు.



### గత ప్రభుత్వంలో ఎత్తిపోతల పథకాల నిర్వీర్యం

గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను కూడా అటకెక్కించింది. వాటితో పాటు అన్ని సాగునీటి ప్రాజెక్టులను సరిచేస్తే మరో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది. పోల వరం ప్రాజెక్టు పనులు సరైన దిశలో సాగుతుండటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నప్పుడు తీవ్ర మనోవేదనకు గురయ్యా..కొన్ని సందర్భాల్లో నిద్ర కూడా పట్టలేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భగవంతుడి ఆశీర్వా దం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో తిరిగి ప్రాజెక్టు గాడిలో పడిందని తెలిపారు. జలధార కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించామని, నీరు ఉన్న ప్రాంతాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతు న్నామని తెలిపారు. జలధార-జలహారతి పనులను రూ.3,300 కోట్లతో ప్రారంభించామని, సర్దుబాటు పనుల కోసం ప్రతి జిల్లాకు అదనంగా రూ.2 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ప్రతీ గ్రామంలో కురిసే వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మళ్లించి సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### 37 సార్లు సందర్శన.. 136 సార్లు సమీక్షలు

ప్రాజెక్టులోని ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్ 2, గ్యాప్ 1 పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు సందర్శనలో భాగంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పనుల్ని కూడా ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు డ్యామ్ సైట్ వద్ద కాన్ఫరెన్స్ హాలులో అధికారులు, ప్రజా ప్రతి నిధులు, కాంట్రాక్టు సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్ 2, గ్యాప్ 1 పనులు నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కుడి, ఎడమ కాలువల కనెక్టివిటీ టన్నెల్ పనులు ఈ నెలాఖరుకు పూర్తి అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రాజెక్టు డ్యామ్‌కు చేరుకునే వివిధ రోడ్లు, కుడి, ఎడమ గట్లకు సంబం ధించిన పనులు, గండి పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. పునరావాసం, పరిహారం అందించే విషయంలో నిర్వాసితులకు ఇబ్బంది లేకుం డా చూడాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే అంశంపై నిరంతరం శ్రద్ధ వహిస్తున్న సీఎం చంద్రబాబు 2014 నుంచి ఇప్పటివరకూ 37 సార్లు ప్రాజెక్టును నేరుగా సంద ర్శించారు. అలాగే ప్రాజెక్టు సైట్‌తో పాటు సచివాల యంలో 136 సార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల శాసనసభ్యులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

చైతన్యరథం

# పోలవరం పనులను పరిశీలించిన సీఎం చంద్రబాబు



పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన సీఎం చంద్రబాబు హెలికాప్టర్ నుంచి ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. స్పిల్ వే నుంచి గోదావరి వరద నీటి ప్రవాహం, ఎగువ, దిగువ కాఫర్ డ్యాం మధ్యన జరుగుతున్న ప్రాజెక్టు పనులను వీక్షించారు. అనంతరం ప్రాజెక్టులోని ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం గ్యాప్ 1, గ్యాప్ 2లతో పాటు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పనులను పరిశీలించారు. సీఎం చంద్రబాబు వెంట జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు పనులు, రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న 36 ప్రాధాన్యతా ప్రాజెక్టు లపై సీఎం సమీక్ష నిర్వహించారు.















చైతన్యరథం



# గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత

- రెండేళ్లలో ఇరిగేషన్‌కి రూ.24 వేల కోట్లు ఖర్చు
- క్యాలెండర్‌కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు
- పుష్కరాలకు ముందే పోలవరం జాతికి అంకితం
- డబ్బులిచ్చి మరీ గొడ్డలి పార్టీ అరాచకాలు సృష్టిస్తోంది
- పవన్‌ను, వాళ్ల కుటుంబసభ్యులను అవమానిస్తున్నారు
- పిచ్చుకలంకలో రైతుల సమావేశంలో సీఎం చంద్రబాబు
- ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనుల ప్రారంభం




కొత్తపేట/ఆత్రేయపురం(చైతన్యరథం): గోదావరి డెల్టాకు శాశ్వత రక్షణ కల్పించే చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీంట్లో భాగంగానే సర్ అర్థర్ కాటన్‌బ్యారేజ్‌కు కొత్తగేట్లను అమరుస్తున్నట్టు చెప్పారు. ధవళేశ్వరం బ్యారేజీకి రూ.152.95కోట్ల వ్యయంతో 117కొత్త గేట్లను అమర్చే పనులను ఆయన ప్రారంభించారు. ఈమేరకు ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద శిలా ఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెలకు కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు గేట్లను అమర్చే పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ప్రస్తుతం సముద్రంలోకి ఎంత నీరు వెళుతోందని సీఎం ఆరా తీశారు. ప్రస్తుతం 27వేల క్యూసెక్కుల నీరు సము ద్రంలోకి వెళుతోందని అధికారులు వివరించారు. అలాగే కాల్వలకు ఎన్ని క్యూసెక్కులు విడుదల చేశారని అడగ్గా.. 14,700 క్యూసెక్కుల నీరు కాల్వలకు వదిలామని అధికారులు చెప్పారు. కాల్వ చివరి భూములకూ నీరు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సీఎం ఆదేశించారు. ఈవిషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా కొత్తపేట నియోజక వర్గం పిచ్చుకలంకలో రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. గోదావరి డెల్టాకు దేశానికే అన్నపూర్ణ అనే ఖ్యాతి రావడానికి సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్టే కారణమని, అనంతరం ఎన్టీఆర్ హయాంలో నిర్మించిన కొత్త బ్యారేజీతో మరో పంటకు సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందని గుర్తుచేశారు. 2.9టీఎంసీల నీటినిల్వ సామర్థ్యం, 32.2 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునే సామర్థ్యంతో పాటు ఈస్టర్న్, సెంట్రల్,వెస్టర్న్ డెల్టాల్లో కలిపి 10.13 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా బ్యారేజీ ఉపయోగపడుతోందన్నారు. అయితే 50ఏళ్లకు పైగా గేట్లు, మోటార్లు, విద్యుత్‌వ్యవస్థలు పాతబడటంతో వాటి ఆధునికీకరణ అత్యవసరమైందని చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.32 కోట్లతో కొత్త గేట్లను అమర్చిందని, ఇప్పుడు మిగిలిన పాత గేట్ల స్థానంలో 117 కొత్త గేట్లను తొమ్మిది నెలల్లో అమర్చేలా చర్యలు ప్రారంభించామని తెలిపారు. గత పాలకులు ఇరిగేషన్ ప్రాజెక్టులను కనీస నిర్వహణ కూడా చేపట్టలేదని విమర్శించారు. గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని.. కనీసం గ్రీజ్ పెట్టేందుకు అవసరమైన నిధులను కూడా గత పాలకులు ఇవ్వలేదని గుర్తుచేశారు. తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తంగా కొత్తగేట్లను బిగించామని వివరించారు. తాము గత రెండేళ్లలోనే సాగునీటి రంగానికి రూ.24 వేల కోట్లు వెచ్చించామని తెలిపారు.

## పోలవరం నిర్వాసితులను ఆనందంగా ఉంచుతాం

ఒకప్పుడు కోనసీమలో వరికి మద్దతు ధర లేక రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి నెలకొంటే.. ఇప్పుడు రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధరతోపాటు విక్రయించిన 24గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమచేస్తున్నామని తెలిపారు.రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. 2014-19 మధ్య 72శాతం పనులు పూర్తిచేయగా, ఆ తర్వాత ఐదేళ్లలో కేవలం 2శాతం పనులు మాత్రమే జరిగాయని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు వేగవంతమై ప్రస్తుతం 89 శాతం పురోగతి సాధించామని తెలిపారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని, పునరావాసం, పరిహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. వారిని ఆనందంగా ఉంచుతామని.. అనుకున్న సమయానికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. ప్రకటించిన క్యాలెండర్‌కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు చేపడుతోందనిచెప్పారు.పోలవరం పూర్తయితే గోదావరి జిల్లాలకు నీటిసమస్య శాశ్వతంగా తీరుతుందని, పట్టిసీమద్వారా గోదావరిజలాలను కృష్ణాడెల్టా, రాయలసీమకు తరలించి అక్కడి వ్యవసాయ రూపురేఖలనే మార్చామని వివరించారు. మైక్రో ఇరిగేషన్ విస్తరించడంతో ఉద్యాన పంటలు అభివృద్ధి చెందాయని, పరిశ్రమలకు నీటి సరఫరా సాధ్యమై కియా వంటి భారీ పరిశ్రమలు రాయలసీమకు వచ్చాయని పేర్కొన్నారు.

## గోదావరి జిల్లాల ప్రజల అభిమానం తరగనిది

గోదావరి ప్రజలు అభివృద్ధిని ఆదరించే స్వభావం కలవారని, గతంలోనూ టీడీపీకి అపూర్వ ఆదరణ ఇచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి ఇచ్చిన భారీ విజయాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన ఆశీర్వాదంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం, భగవంతుడి ఆశీస్సులతో ఆర్థిక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,పుష్కర ఘాట్ల అభివృద్ధితోపాటు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.1,200 కోట్లతో మౌలికవసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. పిచ్చుకలంక, బొబ్బర్లంక ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని, కోనసీమకు రైల్వేలైన్ తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని చెప్పారు. కోవ్వూరులో కోకో సిటీ ఏర్పాటు చేయనున్నట్లు కూడా ప్రకటించారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, మెట్ట ప్రాంతాల్లో పామాయిల్, కోకో సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్ననేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో శాస్త్రీయ విధానాలు అనుసరించాలని సూచించారు.

## అభివృద్ధి-సంక్షేమమే కూటమి లక్ష్యం

రాష్ట్ర పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రధాని నరేంద్రమోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో కలిసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని స్పష్టం చేశారు. ఈ నెలలోనే తల్లికి వందనం నిధులు జమ చేస్తామని, సామాజిక భద్రత పెన్షన్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, రౌడీయిజంపై రాజీపడబోమని హెచ్చరించారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు,వ్యక్తిత్వ హననం,సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. గంజాయిని ప్రోత్సహించే వారిపైనా, మహిళలను కించపరిచే వారిపైనా కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీలతో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లను మించి గొడ్డలి పార్టీతోనే సమస్యలు సృష్టిస్తోందని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కుటుంబసభ్యులపై అసభ్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని...ఆడవాళ్లని అసభ్యంగా మాట్లాడేవారిని గొడ్డలి పార్టీ సమర్థిస్తోందని విమర్శించారు.సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ గొడ్డలి పార్టీ నేతలు ఫైనాన్స్ చేస్తున్నారు.. స్టూడియోలు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను గొడ్డలి పార్టీ సపోర్ట్ చేస్తోందని... వారికి డబ్బులిచ్చి ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. వీళ్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.








# రైతుల్లో ఉప్పొంగిన ఉత్సాహం

బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం పిచ్చుకులంక గ్రామంలో రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబుకి ఘనస్వాగతం పలికారు. రైతులు కండువాలను తిప్పుతూ ఆనందం వ్యక్తం చేయగా ప్రతిగా తాను కూడా కండువాను గాల్లో తిప్పుతూ చంద్రబాబు వారిని ఉత్సాహ పరిచారు.









కొత్తపేట (చైతన్యరథం): తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాల్లో పర్యటనలో భాగంగా రాజమండ్రి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీ మ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటించారు. ధవళేశ్వరం వద్ద సర్ ఆర్థర్

## ధవళేశ్వరం బ్యారేజ్ గేట్ల పునరుద్ధరణ పనులు ప్రారంభం

కాటన్ బ్యారేజీకి 117 కొత్తగేట్ల ఏర్పాటు పనులను శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. 2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అమర్చింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు శ్రీకారం చుట్టారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన ఆయన వచ్చే ఏడాది జూన్ నెలకు కొత్తగేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.





# ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం

## మంత్రులు సవిత, బాలవీరాంజనేయస్వామి

- బడుగు, బలహీన వర్గాల విద్యకు అధిక ప్రాధాన్యం
- ఇకపై హాస్టళ్లకు బదులు గురుకులాల ఏర్పాటు: మంత్రి సవిత
- ఎస్సీ విద్యార్థులకు 3 ఎక్సలెన్స్ సెంటర్ల ఏర్పాటు: మంత్రి డోలా
- రూ.45 కోట్లతో టంగుటూరు ఎంజేపీ స్కూల్‌కు శాశ్వత భవనం
- త్వరలో భూమి పూజ చేస్తామన్న బాలవీరాంజనేయ స్వామి
- రూ.65 లక్షలతో బీటీ రోడ్డును ప్రారంభించిన మంత్రులు
- సింగరాయకొండ నరసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





కొండెపి/ఒంగోలు : బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం వేల కోట్ల ఖర్చు చేస్తోందని మంత్రులు సవిత, బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. త్వరలో అర్హులకు కొత్త పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇకపై హాస్టళ్లకు బదులు గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. కొండేపి నియోజక వర్గంలోని సింగరాయకొండలో మంత్రులు పర్యటించారు. అక్కడ రూ.65 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం టంగుటూరు ఎంజేపీ గురుకుల బాలిక పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు సవిత, బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తోందన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని జోడు గుర్రాల్లా పరుగులు తీయిస్తోందన్నారు. వీబీ రామ్ జీ పథకం ద్వారా వేల కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. సింగరాయ కొండ ఎస్టీ కాలనీలో రూ.65 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డే దీనికి నిదర్శనమన్నారు.

### విద్యాభివృద్ధికి సీఎం కృషి ఎనలేనిది: డోలా

పేద, బలహీన వర్గాల బాలికల విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబు చేస్తున్న కృషి ఎనలేనిదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఏడు ఎకరాల స్థలంలో రూ.45 కోట్లతో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల నిర్మించనున్నాం. అందుకోసం అనువైన స్థలాన్ని పరిశీలించాం. పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి సవితకు కృతజ్ఞతలు. బాలికల విద్యకు  కూటమి అధిక ప్రాధాన్యతనిస్తోంది. సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం. విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ల ద్వారా సురక్షితమైన మంచినీరు అందిస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హాస్టల్లలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం అవుట్సోర్సింగ్ ఏజెన్సీ తో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాం. అన్ని హాస్టళ్లకు మరమ్మతులు చేశాం. అదనపు టాయిలెట్లు నిర్మించాం. కూటమి ప్రభుత్వం పేద విద్యార్థుల విద్య, సంక్షేమానికి కట్టుబడి ఉందని మంత్రి డోలా పునరుద్ఘాటించారు.

### త్వరలో పెన్షన్లు, ఇళ్ల స్థలాలు: మంత్రి సవిత

రాష్ట్రంలో బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. రూ.500 కోట్ల సాస్కి నిధులతో ఎంజేపీ గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా టంగుటూరు ఎంజేపీ గురుకుల పాఠశాలకు శాశ్వత భవనాన్ని సమకూర్చనున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థలం సమకూర్చామని, రూ.45 కోట్లతో త్వరలో పనులు ప్రారంభించనున్నామని తెలిపారు. మొదటి విడతగా రూ.20కోట్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్రంలో ఆరు ఎంజేపీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో హాస్టళ్లకు బదులు గురుకులాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. గురుకులాల ఏర్పాటుతో నాణ్యమైన విద్యతోపాటు ఆహార భద్రతతో కూడిన రక్షణ విద్యార్థులకు లభిస్తుందన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో గతంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి చేపట్టామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. త్వరలోనే కొత్త పెన్షన్లు మంజూరు చేయనున్నా మన్నారు. వాటితో పాటు అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వచ్చే ఏ ఎన్నికల్లోనైనా కూటమి విజయం తథ్యమని మంత్రి సవిత  ధీమా వ్యక్తంచేశారు.

### నమస్కారమండీ బాగున్నారా..?

హలో... నమస్కారమండీ బాగున్నారమ్మా..? మేం మంత్రులం మాట్లాడుతున్నామంటూ పే ఫోన్ ద్వారా విద్యార్థినుల తల్లిదండ్రులను మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయ స్వామి పలుకరించారు. టంగుటూరు ఎంజేపీ స్కూల్లో బోధన బాగుందా... మీ పిల్లలు బాగా చదువుతున్నారా... నాణ్యమైన భోజనం పెడుతున్నారా...? అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందాయా... ఫ్రీ బస్ సౌకర్యం ఉపయోగించుకున్నారా..? అని విద్యార్థినుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.  మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయుల స్వామి టంగుటూరు ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. తరగతి గదులు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లను, వంట గదిలోని నిత్యావసర సరుకుల పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని గతంలో కంటే అత్యుత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థినులకు మంత్రులు సవిత, బాలవీరాంజనేయులు దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ ట్రాక్ షూట్లు, షూస్ అందజేశారు. అంతకముందు మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయుల స్వామి సింగరాయకొండలోని లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వచనాలతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయానికి విచ్చేసిన మంత్రులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా డా. నూకసాని బాలాజీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుచిత్ర, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

---

# మత్స్యకారుల కన్నీళ్లపై రాజకీయాలు మానుకో జగన్

- నష్టపరిహారం ఇవ్వలేని జగన్‌కు పరామర్శించే అర్హత లేదు
- జగన్ కుట్ర వైఖరిపై మంత్రి అచ్చెన్నాయుడు ఫైర్

అమరావతి (చైతన్య రథం): అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు అందాల్సిన పరిహారాలను సైతం పెండింగ్‌లో పెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, నేడు విశాఖకు వచ్చి పరామర్శ పేరుతో రాజకీయాలు చేయడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారుల కన్నీళ్లు కనిపించని జగన్‌కు, ఇప్పుడు మాత్రం అకస్మాత్తుగా సానుభూతి గుర్తుకు వచ్చిందా అని మంత్రి ప్రశ్నించారు. ఆనాడు నష్టపరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన బాధిత కుటుంబాలను పట్టించుకోని వారు, ఈరోజు పరామర్శ పేరుతో వస్తే ఆ కుటుంబాలు ఎలా నమ్ముతాయని నిలదీశారు.

ఐదేళ్లపాటు అవకాశం ఉన్నప్పటికీ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించకుండా, సంక్షేమ పథకాలకు సకాలంలో నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం, ఇప్పుడు వారి కన్నీళ్లపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మంత్రి అన్నారు. నష్టపరిహారాలను పెండింగ్‌లో ఉంచిన వారు ఇప్పుడు బాధితులను పరామర్శిస్తే అది నిజమైన మానవత్వమా, లేక రాజకీయ ప్రదర్శనా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని మంత్రి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న 63 ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్‌లకు సంబంధించిన రూ.3.15 కోట్లను 2024 జూలై 8న విడుదల చేశామని, అలాగే రూ.9.90 కోట్ల డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను 2024 జూన్‌లోనే విడుదల చేసి మత్స్యకారులకు అందించామని తెలిపారు. విద్యుత్ సబ్సిడీ విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోన్--నాన్ జోన్ పేరుతో వేలాది మంది మత్స్యకారులను అన్యాయానికి గురి చేసిందన్నారు. 2018-19లో 52,946 మందికి విద్యుత్ సబ్సిడీ అందగా, వైసీపీ పాలనలో 2023-24 నాటికి అది 47,091



కలెక్షన్లకు పడిపోయిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జోన్--నాన్ జోన్ అనే వివక్షను పూర్తిగా తొలగించి 54,033 కలెక్షన్లు పునరుద్ధరించడంతో పాటు, 2026లో మరో 12,500 కొత్త కలెక్షన్లు మంజూరు చేసి ప్రస్తుతం మొత్తం 62,181 సబ్సిడీ విద్యుత్ కనెక్షన్లు కల్పించామని, ఇందుకోసం ప్రభుత్వం రూ.1,150 కోట్ల మేర సబ్సిడీ భారం భరిస్తోందని చెప్పారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారులకు అందించే భృతిని కూడా కూటమి ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిందని తెలిపారు. 2023-24లో 1,16,613 కుటుంబాలకు ప్రయోజనం అందగా, 2026-27లో 1,28,388 మత్స్యకార కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.20 వేల చొప్పున భృతి అందించామని వెల్లడించారు.

వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణగా పరిహారాల చెల్లింపుల గణాంకాలను మంత్రి ప్రస్తావించారు. 2022-23లో 74 మరణాలు నమోదైనా కేవలం 31 అర్హులైన క్లెయిమ్‌లకే రూ.3.10 కోట్లు విడుదల చేశారని, 2023-24లో 45 మరణాలు నమోదైనా కేవలం నాలుగు క్లెయిమ్‌లను మాత్రమే పరిష్కరించి రూ.40 లక్షలు చెల్లించారని తెలిపారు. అప్పుడు న్యాయం చేయని గొడ్డలి పార్టీ అధ్యక్షుడు... ఇప్పుడు అండగా ఉంటానంటే ఆ మాటలకు ఎంత విలువ ఉంటుంది? ఓదార్పు కంటే ముందు బాధితులకు న్యాయం చేసిన చరిత్ర చూపించాలి. అదే ప్రజలు అడిగే మొదటి ప్రశ్న అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారుల కోసం చేయాల్సిన పని చేయని జగన్, కూటమి ప్రభుత్వం పెండింగ్ బకాయిలు విడుదల చేసి, సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన తర్వాత విశాఖకు వచ్చి మొసలి కన్నీళ్లు కార్చడం నిజమైన సానుభూతి కాదని, అది కేవలం రాజకీయ నాటకమేనని మత్స్యకారులే ప్రశ్నిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మత్స్యకారుల విశ్వాసం మాటలతో కాదు... చేతలతోనే సంపాదించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# పరామర్శల పేరిట దొంగ నాటకాలా?

- ఏం ఉద్ధరించావని మత్స్యకారుల పరామర్శకు వెళ్తావ్..
- వైజాగ్ హార్బర్‌లో 45 బోట్లు బూడిదైనప్పుడు ఏమయ్యావు?
- అప్పుడులేని పరామర్శ.. ఇప్పుడు గుర్తుకొచ్చిందా?
- ఐదేళ్ల వైసీపీ పాలనలో వల ముక్కనైనా అందించావా..?
- మరణించిన మత్స్యకారులకు రూపాయి అయినా ఇచ్చావా?
- పరామర్శల పేరిట అగ్గి రాజేస్తే.. గుణపాఠం తప్పదు
- జగన్‌కు మంత్రి కొల్లు రవీంద్ర సీరియస్ వార్నింగ్

మంగళగిరి (చైతన్య రథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచి.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పరామర్శల పేరిట దొంగ నాట కాలు ఆడుతున్నావంటూ జగన్‌రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర విరుచుకుపడ్డారు. ఐదేళ్లపాటు అధికారమిస్తే మత్స్యకారుల కడుపుకొట్టి, వాళ్ల నోటికాడి కూడులాక్కున్న జగన్‌రెడ్డి.. ఈరోజు పెద్ద యోగ్యుడిలా పరామర్శల డ్రామాలు ఆడటం నిజంగా సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత 30న వేటకు వెళ్లిన మత్స్యకారుల పడవ ఈనెల 3న ప్రమాదానికి గురైందని, వారు తిరిగి రాలేదని సమాచారం అందిన వెంటనే ప్రభుత్వం యుద్ధప్రాతి పదికన అప్రమత్తమైందని మంత్రి గుర్తు చేశారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నావికాదళం, కోస్ట్ గార్డ్ అధికారులు, ప్రత్యేక రెస్క్యూ పడవలను రంగంలోకి దించి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ప్రమాదంనుంచి చిన్నా అనే మత్స్యకారుడు మాత్రమే ప్రాణాలతో బయటపడగా, 72 గంటలపాటు నావీ, కోస్ట్ గార్డ్ సిబ్బంది గాలింపు చేసినా మిగతా ఆరుగురి ఆచూకీ లభించలేదు. కోస్ట్ గార్డ్ నివేదిక, పోలీస్-ఫిషరీస్-రెవెన్యూ అధికారులతో కూడిన త్రీ-మెన్ కమిటీ సర్టిఫికేషన్ ఆధారంగా వారు మృతిచెందినట్లు నిర్ధారించి, ప్రమాదం జరిగిన 72 గంటల్లోనే ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందజేశాం" అని మంత్రి వివరించారు. ఘటన జరిగిన వెంటనే రాష్ట్ర హోంమంత్రి, తానూ స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి ధైర్యం చెప్పామని, ఇంత వేగంగా ఎక్స్‌గ్రేషియా అందించిన ఘనత దేశ చరిత్రలోనే కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. ప్రాణాలతో బయటపడిన చిన్నాను స్వయంగా పరామర్శించి, అతని పడవను తిరిగి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, మత్స్యశాఖ నుంచి తక్షణ సహాయంగా రూ.50 వేలు అందించడంతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అదనపు నిధులు త్వరలో మంజూరవుతాయని తెలిపారు.

## జగన్‌కు పరామర్శించే అర్హత లేదు..

ప్రమాదాన్ని సైతం రాజకీయం చేయాలని చూస్తున్న జగన్ మోహన్‌రెడ్డికి మాట్లాడే అర్హత లేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రభుత్వం బాధితులకు ధైర్యాన్నిస్తే, జగన్ అక్కడికెళ్లి కులాల మధ్య, గ్రామాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని, దీనివల్ల తమకు అందే నష్టపరిహారం ఆగిపోతుందేమోనని రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. జగన్ ఐదేళ్ల పాలనలో 63మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలు ఐదేళ్లపాటు అధికారుల చుట్టూ తిరిగినా కనీసం డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేకపోయారని విమర్శించారు. దీనివల్ల ఆ కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, పెన్షన్లు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఆ పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేసి 63 కుటుంబాలకు రూ.3.15 కోట్ల ఎక్స్‌గ్రేషియా పంపిణీ చేసిందని వెల్లడించారు. అలాగే మత్స్యకారుల చెరువుల హక్కులను లాక్కుని సన్నిహితులకు దోచిపెట్టేందుకు జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'జీవో నెం.217'ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేసి, ఆ హక్కులను తిరిగి మత్స్యకారులకే అప్పగించామని పేర్కొన్నారు.

హుద్‌హుద్ తుఫాను సమయంలో దేశ చరిత్రలోనే మొదటిసారిగా దెబ్బతిన్న పడవలకు రూ.6 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించిన చరిత్ర చంద్రబాబు నాయుడుదని, దెబ్బతిన్న 2,784 హెక్టార్ల ఆక్వా రైతులను ఆదుకోవడంతో పాటు రూ.17.06 కోట్లతో ఉచితంగా పడవలు, వలలు పంపిణీ చేశామని గుర్తుచేశారు. అయితే ఎన్నికలకు ముందు వైజాగ్ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం జరిగి 45 బోట్లు దగ్ధమైతే బాధితులను పలకరించే తీరిక కూడా జగన్‌కు లేకపోయిందని, ఆ సమయంలో తాము అధికారంలో లేకున్నా చంద్రబాబు ఆదేశాలతో ప్రతి బోటుకు రూ. లక్ష, పవన్ కళ్యాణ్ రూ.50 వేల చొప్పున అందించి మత్స్యకారుల్లో ధైర్యం నింపామని మంత్రి వివరించారు. జగన్ హయాంలో కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల కోసం ఇచ్చిన నిధులకు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్స్ ఇవ్వకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లి పథకాలు నిలిచిపోయాయని, ఐదేళ్లలో ఒక్క వల ముక్కగానీ, బోటుగానీ మత్స్యకారులకు ఇవ్వలేదని ఆరోపించారు. చంద్రబాబు కట్టించిన ఇళ్లను మత్స్యకారులకు అప్పగించకుండా నాశనం చేశారని, ఎన్నికలకు ముందు బీమాను రూ.5 లక్షలనుంచి రూ.10 లక్షలకు పెంచుతానని చెప్పి ఐదేళ్లలో ఒక్క పైసా ఇవ్వలేదని, ఆయిల్ సబ్సిడీ నిధులు సకాలంలో ఇవ్వక పథకాలు నిలిపివేశారని, వాహన మిత్ర తరహాలో మత్స్యకార భరోసా ఇవ్వకుండా 'జీవో నెం.30' తెచ్చి వేధించారని మంత్రి ఆరోపించారు.



## కూటమి ప్రభుత్వ సంక్షేమ చర్యలు..

అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం శ్రమిస్తోందని మంత్రి తెలిపారు. లీటరుకు రూ.9 చొప్పున ఆయిల్ సబ్సిడీని క్రమం తప్పకుండా అందిస్తూ, పెద్ద బోట్లకు నెలకు 3,000 లీటర్లు, చిన్న బోట్లకు 300 లీటర్ల డీజిల్ సబ్సిడీని బడ్జెట్ నిధులతో సకాలంలో విడుదల చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ల పేరుతో వేల కోట్లు దోచుకోగా, కూటమి ప్రభుత్వం రూ.3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లను, రూ.157 కోట్లతో 8 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను వేగంగా పూర్తి చేస్తోందని తెలిపారు. మత్స్యకారుల రక్షణ కోసం 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన' కింద 4,560 శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను ఉచితంగా అందించామని, దీనివల్ల సముద్రంలో ప్రమాదం జరిగినా తక్షణమే అలర్ట్ అందుతుందని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 816 పడవలు, వలలను పంపిణీ చేయడంతో పాటు, గత రెండేళ్లలో మృతిచెందిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా కింద రూ.9 కోట్లు కేటాయించామని తెలిపారు.

వేట నిషేధ కాలంలో మత్స్యకారుల కష్టాలను గుర్తించి చంద్రబాబు తొలిసారిగా రూ.4,000 ఆర్థిక సాయం ప్రారంభించారని, తర్వాత దాన్ని రూ.10,000కు, ఇప్పుడు రూ.20,000కు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 26నే రూ.258.36 కోట్లను 1,29,178 మంది మత్స్యకారుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని, సాంకేతిక కారణాలతో ఆగిన మిగిలిన వారి కోసం అదనంగా రూ.9 కోట్లకు ఫైనాన్స్ క్లియరెన్స్ పంపామని, అవి కూడా త్వరలో అందుతాయని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి బోర్డర్ దాటి ఇరుక్కుపోతే విమానాలు పంపి కాపాడిన చరిత్ర చంద్రబాబుదని, శ్రీకాకుళం నుంచి గుజరాత్ మీదుగా పాకిస్థాన్ సరిహద్దులో చిక్కుకున్న మత్స్యకారులను నాటి ఏవియేషన్ మంత్రి సహాయంతో సురక్షితంగా తీసుకొచ్చామని గుర్తుచేశారు. చెన్నై బోట్ల వల్ల కోస్తా తీరంలో సమస్య తలెత్తినప్పుడు సీఎం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వ పీఎంఎంఎస్‌వై పథకం కింద రూ.1.20 కోట్ల విలువైన లాంగ్ లైనర్ బోట్లకు సబ్సిడీని 40 శాతం నుంచి 60 శాతానికి పెంచి మత్స్యకారులకు బోట్లు సమకూర్చారని తెలిపారు. 50 ఏళ్లకే మత్స్యకారులకు పెన్షన్ ఇచ్చే చారిత్రాత్మక నిర్ణయం కూడా చంద్రబాబు తీసుకున్నారని పేర్కొన్నారు.

## జువ్వలదిన్నె ఘటనపై ఆగ్రహం

జువ్వలదిన్నె హార్బర్‌లో స్థానిక మత్స్యకారులు, గ్రామపెద్దలు సమావేశమై సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందామని చూస్తుంటే, అక్కడికి వెళ్లి కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని మంత్రి తీవ్రంగా విమర్శించారు. మత్స్యకారులంతా అన్నదమ్ముల్లా ఐక్యంగా ఉంటారని, రాజకీయ లబ్ధి కోసం వారి మధ్య వైషమ్యాలు రేపే ప్రయత్నాన్ని సహించబోమని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో మత్స్యకారులకు ఎంత సాయం అందించారో జగన్ చర్చకు రావాలని సవాలు విసిరారు. అప్పట్లో డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, సీదిరి అప్పలరాజులాంటి వారిని పక్కనపెట్టుకుని ఇప్పుడు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. మత్స్యకారులకు ఏ మేలు జరిగినా అది తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం వల్లనే సాధ్యమైందని, దీన్ని రాజకీయం చేయాలని చూస్తే మత్స్యకార సమాజం సహించదని, పరామర్శల పేరుతో వచ్చి తప్పుడు ప్రచారాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# జూలై 15నుంచి అమరావతి ఛాంపియన్‌షిప్ 2.0

- పోస్టర్ ఆవిష్కరించిన శాప్ చైర్మన్ రవినాయుడు
- క్రీడాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు
- 3 లక్షలమంది లక్ష్యంగా అమరావతి ఛాంపియన్‌షిప్
- రూ.94 లక్షల నగదు బహుమతులు




విజయవాడ (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా జూలై 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అమరావతి ఛాంపియన్‌షిప్ 2.0 పోటీల పోస్టర్‌ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ రవినాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని 175 నియోజక వర్గాల్లో ఎంపికలు నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశం కల్పిస్తామన్నారు. అండర్-17, అండర్-23 విభాగాల ద్వారా కొత్త ప్రతిభను వెలికితీయడమే ఈ పోటీల లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాస్థాయి పోటీలు ఆగస్టు 1నుంచి 15వ తేదీ వరకు, రాష్ట్రస్థాయి పోటీలు ఆగస్టు 20 నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తామని రవినాయుడు వివరించారు. ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని, రూ.94 లక్షల నగదు బహుమతులతో 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లో 3 లక్షలమందికి పైగా క్రీడాకారులు పాల్గొనాలన్నదే తమ లక్ష్యమని, మారుమూల గ్రామాలనుంచి నగరాల వరకు ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. పిల్లలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని రవినాయుడు కోరారు. మానసికంగా దృఢంగా, శారీరకంగా బలంగా యువతను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఏపీని 'క్రీడా ఆంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. వర్ధమాన క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే వేదికే అమరావతి ఛాంపియన్‌షిప్ అని అభివర్ణించిన ఆయన, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డీఎస్‌డీవోలు, కోచ్‌లను సన్మానిస్తామని తెలిపారు. కామన్‌వెల్త్, ఆసియా క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను ముందుగానే ప్రోత్సహిస్తున్నామని, పతకాలు సాధించిన తర్వాతే కాదు... సాధించే ముందే క్రీడాకారులకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని రవినాయుడు కొనియాడారు. పారిశ్రామికవేత్తలు, దాతల సహకారంతో క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపిన ఆయన, అమరావతి ఛాంపియన్‌షిప్ విజయవంతానికి మీడియా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శాప్ ఎండి భరణి మాట్లాడుతూ, అమరావతి ఛాంపియన్‌షిప్ కప్పులో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. పాఠశాల స్థాయినుంచి యూనివర్సిటీ స్థాయి విద్యార్థుల వరకు ఇది గొప్ప అవకాశమని భరణి పేర్కొన్నారు.

# చింతూరు అడవుల్లో డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్

- డిప్యూటీ సీఎం ఆదేశాలతో కార్యక్రమానికి శ్రీకారం
- రాష్ట్రంలో తొలిసారి డ్రోన్ సాంకేతికతతో ప్రక్రియ
- అడవులు క్షీణించిన ప్రాంతాల్లో పచ్చదనం పునరుద్ధరణకు చర్యలు
- వర్షాకాలం, భూ అనుకూలతల ఆధారంగా కార్యక్రమ విస్తరణ
- పర్యావరణహిత, దేశవాళీ వృక్ష జాతుల అభివృద్ధికి పవన్ ప్రణాళిక







అమరావతి (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపొందించడం, అడవుల పునరుద్ధరణ లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణ దినోత్సవం రోజున ఎన్టీఆర్ జిల్లా మూలపాడులో ప్రారంభించిన సీడ్ బాల్స్ తయారీ, వెదజల్లే కార్యక్రమం కొనసాగుతోంది. గత నెలలో ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియను చేపట్టిన అటవీశాఖ, ఆ లక్ష్యాన్ని మించి 3.80 కోట్ల సీడ్ బాల్స్‌ను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించింది. వర్షాకాల అనుకూల పరిస్థితులు ఉన్న అటవీ ప్రాంతాల్లో వెదజల్లే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే 90 లక్షల సీడ్ బాల్స్‌ను మానవ వనరుల సాయంతో వెదజల్లే కార్యక్రమాన్ని పూర్తి చేసింది. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చింతూరు అటవీ ప్రాంతంలో డ్రోన్ల సాయంతో సీడ్ బాల్స్ చల్లే కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. రాష్ట్రంలో డ్రోన్ సాంకేతికతతో విత్తన బంతులు జారవిడిచే ప్రక్రియ చేపట్టడం ఇదే తొలిసారి. మనుషులు ప్రవేశించలేని దట్టమైన అడవుల్లో వృక్ష సంపద క్షీణించిన ప్రాంతాన్ని గుర్తించి పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టారు. చింతూరు అటవీ రేంజ్ పరిధిలో మొత్తం 5 లక్షల సీడ్ బాల్స్ తయారు చేయగా, అందులో ఇప్పటి వరకు 2.71 లక్షల సీడ్ బాల్స్‌ను మానవ వనరుల సహాయంతో వెదజల్లారు. మిగిలిన సీడ్ బాల్స్‌ను మారుమూల, ఎవరూ చేరుకోలేని అటవీ ప్రాంతాల్లో డ్రోన్ సాంకేతికతతో జారవిడుస్తున్నారు.



చింతూరు అటవీ ప్రాంత పరిధిలో క్షీణించిన 440.50 హెక్టార్ల అటవీ ప్రాంతాలను గుర్తించి, పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టారు. లక్కవరం రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని వర్షాకాల అనుకూల పరిస్థితుల ఆధారంగా కంసులూరు, మర్రిగూడ, దేవరపల్లి, రేపాక, వాలి సుగ్రీవ, భద్రాచలం అటవీ బ్లాకులకు విస్తరించనున్నారు. అవకాశం ఉన్న చోట మానవ వనరుల సాయంతో, లేని చోట డ్రోన్ ఆధారిత సేవలు అమలు చేస్తున్నారు.జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ, వితరణ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ అనుకూల, దేశీయ జాతుల విత్తనాలతో తయారు చేసిన సీడ్ బాల్స్‌ను, వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో తక్షణం వెదజల్లే ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. వేప, చింత, నేరేడు, నోని, నల్లమద్ది, ఉసిరి, రేలా, తాని తదితర వృక్ష జాతుల విత్తనాలు సోమవారం డ్రోన్ ద్వారా వెదజల్లిన వాటిలో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపొందించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి నిర్దేశిత సూచనలకు అనుగుణంగా అటవీశాఖ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తోంది.

---

## వేగవంతం కానున్న
# రెండో దశ నియామకాలు



- రెండో దశ జాబ్ కేలండర్‌పై సచివాలయంలో ఉన్నతస్థాయి భేటీ
- 6 నెలల్లో పరిష్కారానికి క్రమశిక్షణా కేసులు: సీఎస్ ఆదేశం

అమరావతి, జూలై 13: రాష్ట్రంలో రెండవ దశ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ జాబ్ కేలండర్ తయారీ సన్నద్ధతపై సోమవారం ఏపీ సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి సాయిప్రసాద్ అధ్యక్షతన కార్యదర్శులు, శాఖాధిపతులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రధానంగా రెండవ దశ జాబ్ కేలండర్‌కు సంబంధించి భర్తీ చేయాల్సిన పోస్టుల నోటిఫికేషన్, కంప్లీషన్ ఆఫ్ ఇ-హెచ్ఆర్ఎం, లోకల్ కేడర్ ఆర్గనైజేషన్‌కు అనుగుణంగా నోటిఫికేషన్, నూతన లోకల్ కేడర్లలో పోస్టుల కేటాయింపు నోటిఫికేషన్, అన్ని కేడర్లలో ప్రాధాన్యత కేటగిరీలకు సంబంధించి సీనియారిటీ జాబితా ప్రిపరేషన్, ఎలాంట్మెంట్ ఆఫ్ పెర్సన్స్, ఓపెనింగ్ ఆఫ్ రోస్టర్స్, ఏపీపీఎస్సీ ఇతర రిక్రూటింగ్ ఏజెన్సీలకు ఇండెంట్స్ పంపడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ ప్రక్రియను నిర్దిష్ట వ్యవధి ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని కార్యదర్శులు, హెచ్ఓడిలను ఆదేశించారు. అంతేగాక బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన అన్ని అంశాల్లో ఉద్యోగులతో పూర్తి స్నేహపూర్వకంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్లో ఉన్న వివిధ క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన కేసుల పరిష్కారనికి ఇదే సరైన సమయమని, 6 నెలల వ్యవధిలోపు పరిష్కరించాల్సిన కేసులన్నిటినీ వేగవంతంగా పరిష్కరించాలని సిఎస్ సాయిప్రసాద్ ఆదేశించారు. అంతకుముందు సర్వీసెస్ మరియు హెచ్ఆర్ఎం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ మాట్లాడుతూ రెండవ దశ జాబ్ కేలండర్‌కు సంబంధించి భర్తీ చేయాల్సిన పోస్టుల నోటిఫికేషన్, కంప్లీషన్ ఆఫ్ ఇ-హెచ్ఆర్ఎం, లోకల్ కేడర్ ఆర్గనైజేషన్‌కు అనుగుణంగా నోటిఫికేషన్, నూతన లోకల్ కేడర్లలో పోస్టుల కేటాయింపు నోటిఫికేషన్ తదితర అంశాలకు సంబంధించిన టైమ్‌లైన్‌ను వివరించారు. నిర్దేశిత టైమ్‌లైన్ ప్రకారం ఉద్యోగుల కేటాయింపు తదితర చర్యలు పూర్తి చేయాలని ఇందుకు సంబంధించిన జీఓలను వెంటనే జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో స్పెషల్ సిఎస్‌లు బి రాజశేఖర్, కృష్ణబాబు, జి జయలక్ష్మి, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, వివిధ శాఖాధిపతులు, ఇతర అధికార్లు పాల్గొన్నారు.

# అందరికీ సంస్కృతం అకాడమీ లక్ష్యం

## ఆర్డీ విల్సన్ ఏ శరత్ చంద్ర



మంగళగిరి (చైతన్య రథం): పండితులు మాత్రమే సంస్కృతం అధ్యయనం చేయగలరన్న అపోహను దూరం చెయ్యాలన్న లక్ష్యంతో సంస్కృత అకాడమీ పని చేస్తుందని, అందుకు తగ్గ మార్గనిర్దేశం చేయాల్సిందిగా వడ్డేశ్వరంలోని తెలుగు మరియు సంస్కృత అకాడమీలో సోమవారం జరిగిన సంస్కృత మేధావుల సదస్సును ఉద్దేశించి.. చైర్మన్ ఆర్డీ విల్సన్ ఏ శరత్ చంద్ర అన్నారు. దేశం భిన్న కులాలు, మతాలుగా విడిపోయిన సంధికాలంలో దేశం మొత్తాన్ని కలిపి ఉంచగలిగే శక్తి సంస్కృత బాషకు ఉందని విల్సన్ అన్నారు. “అమృతం మధురమైంది. సంస్కృతం అంతకంటే మధురమైంది అంటూ సంస్కృత వాక్యాన్ని ఈ సందర్భంగా ఉదహరించారు. ఈ విశ్వం సంస్కృత భాషతో సామన్వితమై ఉందనేది వైదిక వాక్కుగా గుర్తు చేశారు. “ప్రాచీన కాలంలో భారతదేశంలో సంస్కృత భాష కేవలం స్పష్టంగా ఉండడమే కాదు అది మన జ్ఞానానికి తల్లిగా ఉంది. కానీ ఈ ఆధునిక కాలంలో ఈ భాష కేవలం ధార్మిక విషయాలకే పరిమితమైందనే అభిప్రాయం జనాల్లో వుంది” అని శరత్‌చంద్ర గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న సంస్కృత పండితులు పలు సూచనలు చేశారు. అకాడమీ నేతృత్వంలో రాష్ట్రంలో సంస్కృత సప్తాహ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. సంస్కృత భాష వ్యాప్తికోసం చిన్న చిన్న పుస్తకాలు వేసి విద్యార్థుల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. అందులో నీతి కథలూ.. జాతీయ భావనలతో కూడినవి ఉండాలని సూచించారు.

సంస్కృతం.. తెలుగు భాషలు తల్లీబిడ్డల్లాంటివని ఆచార్య దీక్షితులు అన్నారు. సంస్కృత అకాడమీ యూ ట్యూబ్ ఛానల్‌ద్వారా భాషాభివృద్ధికి దోహదం చెయ్యా లన్నారు. ఆచార్య దొర్బల ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ ప్రపంచంలో మెదటపుట్టిన భాష సంస్కృతమేనన్నారు. హెబ్రూ భాషకంటే ప్రాచీనమైందని గుర్తు చేశారు. ఆచార్య రమణశాస్త్రి మాటాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కలిపిస్తే సంస్కృతంలో ఒరియాంటేషన్ క్లాసులు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఆచార్యులు రంగాచార్యులు, పాలపర్తి శ్యామలానందరావు, దివి నరసింహ దీక్షితులు, వందన రావు, రమణమూర్తి, ఆచార్య మారుదూరి నరసింహాచార్యులు, పిన్నమనేని భవాని, తిరుపతి సంస్కృత యూనివర్సిటీ ఆచార్యులు నందన్‌రావు, కనపాల కుమార్, విజి చంద్రన్‌లతోపాటు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరి, ఎస్వీటీ రాజ్యలక్ష్మి, గ్లోరీ సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఏఐ కళ్లతో నేరాలకు చెక్

- 4 నెలల్లో 80 వాహనాల స్వాధీనం
- సీసీటీవీ360తో పోలీసులకు కొత్త బలం
- 24 గంటల్లోనే చిన్నారి క్షేమం
- 'ఆర్టీజీఎస్' నిఘాతో నేరస్థులకు చెమటలు




అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో నేరాల నియంత్రణకు, అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీ కనిపెట్టేందుకు రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) రూపొందించిన సీసీటీవీ360 వ్యవస్థ పోలీసులకు కీలక సాంకేతిక ఆయుధంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన 14,750సీసీ కెమెరాలను కృత్రిమ మేధ (ఏఐ) ఆధారితంగా పనిచేసేలా తీర్చిదిద్దిన ఈ వ్యవస్థ.. వాహన చోరీలు, మిస్సింగ్ కేసులు, నేరస్థుల ఆచూకీ వంటి అంశాల్లో పోలీసులకు రియల్ టైమ్ అలర్టులు పంపుతూ దర్యాప్తును సులభతరం చేస్తోంది.గత నాలుగునెలల్లోనే 80కిపైగా చోరీ వాహనాలను స్వాధీ నం చేసుకోవడంతోపాటు, 73మంది అదృశ్యమైన వ్యక్తుల ఆచూకీని, 52 మంది నిందితుల జాడను ఈ వ్యవస్థ కనుగొంది.

ఈ నెల ఒకటో తేదీన బాపట్ల జిల్లా చీరాలలో చోటుచేసుకున్న ఘటన ఈ వ్యవస్థ సామర్థ్యానికి నిదర్శనం. చిత్తుకాగితాలు ఏరుకుని జీవనం సాగించే ఓ తల్లి తన ఆరు నెలల చిన్నారితో కలిసి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తుండగా, తెల్లవారుజామున ఓ ఆగంతకుడు చిన్నా రిని ఎత్తుకెళ్లాడు. బాధిత తల్లి రోదనలతో పోలీసులను ఆశ్రయించగా, బాపట్ల పోలీసులు దీన్ని సవాలుగా తీసుకుని ఆర్టీజీఎస్ సీసీటీవీ360 సహకారం కోరారు. నిందితుడి కదలికలను ఏఐ కెమెరాల ద్వారా గుర్తించి 24 గంటల్లోపే పోలీసులకు రియల్ టైమ్ అలర్టులు అందించడంతో చిన్నారిని కాపాడి తల్లికి అప్పగిం చారు. కృతజ్ఞతతో కంటతడి పెట్టిన ఆతల్లి పోలీసులకు చేతులు జోడించి నమస్కరించింది.

గుంటూరు నగరం పట్టాభిపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల దొంగలెత్తుకెళ్లిన హోండా యాక్టివా స్కూటర్ ఆచూకీ కూడా ఇదే వ్యవస్థ సాయంతో లభించింది. వాహన వివరాల ఆధారంగా మ్యాట్రిక్స్ సీసీ కెమెరాల ద్వారా గాలించగా, జూన్ 17న గుంటూరులోని ఓ ప్రధాన కూడలివద్ద ఆ స్కూటర్ కనిపించడంతో పోలీసులకు రియల్ టైమ్ అలర్టు వెళ్లింది. వెంటనే నిందితుడ్ని పట్టుకుని విచారించగా, మొత్తం ఏడు వాహనాలు చోరీ చేసినట్లు వెల్లడైంది. వీటన్నింటినీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వాహన చోరీ కేసుల్లో ఈ వ్యవస్థ ఇచ్చిన సహకారానికి మరిన్ని ఉదాహరణలు కూడా ఉన్నాయి. విజయవాడ టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో వాహనం చోరీ అయిందంటూ ఫిర్యాదు చేసిన మహిళ కేసులో, కుటుంబ తగాదాల నేపథ్యంలో ఆమె భర్తే వాహనాన్ని అపహరించినట్లు ఆర్టీజీఎస్ సహకారంతో తేలింది. నందిగామ పరిధిలో మోటారు సైకిల్‌ను చిల్లకల్లు వద్ద, ఏఎస్ నగర్ పరిధిలో మరో వాహనాన్ని, విస్సన్నపేట పరిధిలో సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న ఒక కేసుతో పాటు మరో వాహన చోరీ కేసును, మదనపల్లె టూ టౌన్ పరిధిలో గత ఏప్రిల్ 27న నమోదైన ద్విచక్ర వాహన చోరీ కేసును కూడా ఇదే సాంకేతిక సహకారంతో పోలీసులు చేధించారు.

మనుషుల అదృశ్యం కేసుల్లోనూ ఈ వ్యవస్థ సమర్థత చాటుకుంది. మైలవరం పరిధిలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఓ మహిళ అదృశ్యం కేసును ఫేషియల్ రికగ్నిషన్ విశ్లేషణ ద్వారా పరిష్కరించి, ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. అదే రోజు ఎస్.ఆర్.పేటలో అదృశ్యమైన ఓ బాలికను కొన్ని గంటల్లోనే గుర్తించి కుటుంబానికి అప్పగించడంలోనూ, రెడ్డిగూడెంలో అదృశ్యమైన ఓ వ్యక్తి వాహన కదలికలను కెమెరాల ద్వారా పసిగట్టి ఆచూకీ కనుగొనడంలోనూ ఈ వ్యవస్థ కీలక పాత్ర పోషించింది.

రాష్ట్రంలో శాంతిభద్రతల పర్యవేక్షణ, ప్రజా భద్రత లక్ష్యంగా సచివాలయంలోని ఆర్టీజీఎస్ ద్వారా పర్యవేక్షిస్తున్న ఈ సీసీటీవీ360 వ్యవస్థ, సురక్షిత ఏపీ సాధన దిశగా ప్రభుత్వం చేపట్టిన కీలక చర్యల్లో ఒకటిగా నిలుస్తోంది.

## హజ్-2027లో 'షార్ట్' సౌకర్యం

**మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

అమరావతి (చైతన్య రథం): పవిత్ర మక్కా హజ్ యాత్రలో కుదించబడిన రోజులతో "షార్ట్" హజ్ యాత్ర సౌకర్యాన్ని కేంద్ర హజ్ కమిటీ కల్పించినట్టు మైనారిటీ, న్యాయ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. తక్కువ రోజుల వ్యవధితో హజ్ యాత్ర పూర్తి చేయాలనుకునేవారు ఆప్షన్ ఎంచుకోవడం ద్వారా అవకాశాన్ని పొందవచ్చని అమరావతిలో సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2027లో దాదాపు 20 రోజులకు కుదించబడిన ప్రణాళికతో షార్ట్ హజ్ సౌకర్యం కల్పిస్తున్నద న్నారు. ఈ ప్యాకేజీలో మదీనాలో 2 లేదా 3 రోజుల బస కూడా



చేర్చబడిందన్నారు. ప్రస్తుతం 35-45 రోజుల వ్యవధితో హాజ యాత్ర నిర్వహించినట్టే.. 20 రోజులకు కుదించిన షార్ట్ హజ్ యాత్ర ప్యాకేజీ ధరల్లో ఎలాంటి వ్యత్యాసం ఉండదని మంత్రి ఫరూక్ స్పష్టత ఇచ్చారు. 2027 -హజ్ యాత్రలో దేశవ్యాప్తంగా హజ్‌కు వెళ్లే వారిలో గరిష్టంగా 10000 మందికి ఈ సౌకర్యం కల్పించేందుకు హజ్ కమిటీ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుందన్నారు. 20 రోజుల వ్యవధితో షార్ట్ హజ్ కోరుకునే వారు తమ హజ్ దరఖాస్తును ఆన్ లైన్‌లో సమర్పించేటప్పుడు, అందులో ఇచ్చిన షార్ట్ హజ్ ప్యాకేజీ ఆప్షన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఆప్షన్ ఎంచుకోవడం ద్వారా షార్ట్ హజ్‌ను పొందుపరిచిన అనంతరం, ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన అనంతరం ప్యాకేజీ మార్చుకోవడానికి అవకాశం ఉండదని మంత్రి తెలిపారు. షార్ట్ హజ్‌కు దరఖాస్తు చేసుకున్న యాత్రికులను లాటరీ విధానంలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. హజ్‌కు ఎంపికై షార్ట్‌హజ్‌కు ఎంపికకాని వారికి ఆటోమేటిక్‌గా సాధారణ హజ్ పాకేజ్ (35-45 రోజులు) వర్తిస్తుందని తెలిపారు. ఒక కవర్‌లోని యాత్రికులందరూ ఈ షార్ట్ హజ్ ఆప్షన్ ఎన్నుకోవలసి ఉంటుందన్నారు. ఒకే కవర్‌లో రెండు ప్యాకేజీలు అనుమతించరన్నారు. కాగా షార్ట్ హాజ్ యాత్ర ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చిన్, కోల్‌కతా, అహ్మదాబాద్ నుండి మాత్రమే నిర్వహిస్తారన్నారు. హజ్ - 2027 కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఈనెల 20న ముగుస్తున్నందున, గడువుకు ముందుగానే ఆన్‌లైన్ ద్వారా హాజీలు తమ పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని ఫరూక్ సూచించారు. 20 రోజులకు కుదించిన షార్ట్ హజ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మంత్రి హాజీలను కోరారు. విజయవాడ ఎంబార్కేకేషన్ కేంద్రాన్ని ఎంచుకొని గన్నవరం విమానాశ్రయం ద్వారా హజ్ యాత్రకు వెళ్లే రాష్ట్రంలోని ప్రయాణికులందరికీ కూటమి ప్రభుత్వం అందించే రూ. లక్ష ఆర్థిక సాయం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విజ్ఞప్తి చేశారు.

## కాశీబుగ్గ ప్రమాదంలో సాక్ష్యాల తారుమారు

- నిందితుడిని కాపాడేందుకు వైసీపీ కొత్త కథ?
- 500 మీటర్ల పరిధిలోని సీసీటీవీలే కీలక ఆధారాలు
- సీదిరి అప్పలరాజుపై కేసు నమోదు చేయాలి
- నేరం చేసిన వారెవరైనా చట్టం తన పని తాను చేస్తుంది
- బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ డిమాండ్



మంగళగిరి (చైతన్య రథం): శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలో నిజాలను కప్పిపుచ్చేందుకు, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నం జరిగిందని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ నాయకులు సాక్ష్యాలను తారుమారు చేసి నిజాలను కప్పిపుచ్చడంలో సిద్ధహస్తులని విమర్శించారు. 2019లో జరిగిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ, గొడ్డలి పోటుతో జరిగిన హత్యను గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని, ఇప్పుడు కూడా అదే తరహాలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడు అరవ్ బీసీ కులానికి చెందిన వ్యక్తిని ఢీకొట్టి చంపేశాడని ఆరోపించారు.

ప్రమాదం ఎవరికైనా జరగవచ్చని, ప్రమాదం జరగడాన్ని తాను తప్పుబట్టడం లేదని స్పష్టం చేసిన ఆయన, ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించడం ప్రతి వ్యక్తి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. అయితే కాశీబుగ్గ ఘటనలో ఆ బాధ్యతను నిర్వర్తించకుండా, బాధితుడిని వెంటనే ఆసుపత్రికి తరలించకుండా మరో యువకుడిని రంగంలోకి దించి కథనాన్ని మార్చే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. మోటార్‌సైకిల్ నడుపుతూ ప్రమాదానికి కారణమైనది అరవ్ అని సీసీటీవీ ఫుటేజీల్లో స్పష్టంగా కనిపిస్తుందని, నిందితుడిని తప్పించే క్రమంలో సిద్ధార్థ్ అనే బ్రాహ్మణ యువకుడిని తీసుకొచ్చి అతడే వాహనం నడిపాడని చెప్పే విధంగా కథ తయారు చేశారని బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు.

ప్రమాదంలో మరణించిన వ్యక్తి బీసీ వర్గానికి చెందిన యాదవ సామాజికవర్గానికి చెందినవారని, ఇద్దరు చిన్నపిల్లలు, మతి స్థిమితం లేని భార్యను వదిలి కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి బాధ్యుడైన వ్యక్తిపైనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని ఉంటే అభ్యంతరం ఉండేది కాదని, అయితే అమాయక యువకుడిని కేసులో ఇరికించడం దురదృష్టకరమని, బీసీ వ్యక్తి ప్రాణాలు కోల్పోగా బ్రాహ్మణ యువకుడిని బలిపశువుగా మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుంటూరు జిల్లాలో జగన్ రెడ్డి పర్యటన సందర్భంగా దళిత యువకుడు సింగయ్య వాహనం కింద పడి మరణించిన ఘటనను కూడా ఆయన ప్రస్తావిస్తూ,ఆ సమయంలోనూ బాధితుడిని పట్టించుకోకుండా వెళ్లిపోయారని, ప్రజల ప్రాణాల కంటే సొంత వారిని కాపాడుకోవడమే వైసీపీకి ముఖ్యమని విమర్శించారు.

ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం చట్టపరంగా పని చేస్తోందని, చట్టం ముందు హోదాలు, వ్యక్తులు, రాజకీయాలు కాదని నేరమే ప్రధానమని, నేరం చేసిన వ్యక్తి ఎవరైనా చట్టం తన పని తాను చేస్తుందని బుచ్చి రాంప్రసాద్ స్పష్టం చేశారు. పెట్రోల్ బంక్ వద్ద, ప్రమాద స్థలానికి సమీపంలో, సుమారు 500 మీటర్ల దూరంలో ఉన్న సీసీటీవీ కెమెరాల దృశ్యాల్లో అరవ్ వాహనం నడుపుతున్నట్లు నమోదైందని, ఇవి దర్యాప్తుకు కీలక ఆధారాలుగా ఉన్నాయని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని తరలించకుండా అరవ్‌ను తప్పించే ప్రయత్నం జరిగిందని, అనంతరం సిద్ధార్థ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అతడే ప్రమాదానికి కారణమని కేసు నమోదు చేసే ప్రయత్నం చేశారని, సీసీటీవీ దృశ్యాల్లో సిద్ధార్థ్ ఎక్కడా కనిపించకపోయినా అతడిపై కేసు నమోదు చేయడం వెనుక ఉద్దేశం ప్రజలకు అర్థమవుతోందని అన్నారు.

ప్రమాదం జరిగిన తర్వాత తొలి 20 నిమిషాలు అత్యంత కీలకమైన "గోల్డెన్ పీరియడ్" అని, ఆ సమయంలో సరైన వైద్యం అందితే ప్రాణాలు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం 108 అంబులెన్స్ వ్యవస్థను బలోపేతం చేసి, సమాచారం అందిన 15 నిమిషాల్లోపు అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకోవాలని నిబంధనలు అమలు చేస్తున్నా, అలాంటి సౌకర్యాలున్న శ్రీకాకుళం పట్టణంలోనే బాధితుడికి తక్షణ వైద్యం అందకుండా నిందితుడిని కాపాడేందుకు విలువైన సమయాన్ని వినియోగించారని ఆరోపించారు.

వైసీపీ అవసరానికి అనుగుణంగా వివిధ వర్గాలను ఉపయోగించుకుంటుందని, బీసీలను పట్టించుకోరని, బ్రాహ్మణ యువకులను బలిపశువులుగా మారుస్తారని, అవసరమైతే ఎస్సీ, ఎస్టీ వర్గాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటారని బుచ్చి రాంప్రసాద్ విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి రాజకీయాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిన ఆయన, అమాయక యువకుల జీవితాలను రాజకీయ ప్రయోజనాల కోసం నాశనం చేసే కుట్రలకు బలికావద్దని కోరారు. శ్రీకాకుళం ప్రమాద ఘటనలో ప్రమాదానికి బాధ్యులైన వారితో పాటు, నిందితులను తప్పించే ప్రయత్నం చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపైనా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, దర్యాప్తును పారదర్శకంగా నిర్వహించి బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని బుచ్చి రాంప్రసాద్ డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# రికార్డుల గోల్‌మాల్‌లో వైసీపీ నేత!

- పట్టా భూమి కబ్జా చేశారంటూ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- వైసీపీ మాజీ సర్పంచ్ భూదందా.. నకిలీ పత్రాలతో లీజు డ్రామా
- మాజీ ఎంపీ ఆంథోనిరెడ్డి వారసుల భూకుంభకోణం..
- స్కూల్ పేరిట ఉచితంగా కొట్టేసి రూ.15 కోట్లకు అమ్మకం
- వృద్ధురాలి ఇంటి స్థలాన్ని నొక్కేసిన వైసీపీ నేతలు..
- మాజీ ఎమ్మెల్యే కనుసన్నల్లో భూదందా..
- 10సెంట్ల ప్రభుత్వ భూమి ప్రైవేట్ ఆస్తిగా అక్రమ రిజిస్ట్రేషన్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్‌లో భూ ఫిర్యాదులు
- అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామన్న మంత్రి కొల్లు





మంగళగిరి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి హాజరైన బాధితుల నుంచి గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్వయంగా వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. భూ ఆక్రమణలు, రెవెన్యూ రికార్డుల తారుమారు, పెన్షన్లు, రేషన్, ఇళ్ల నిర్మాణాలు వంటి పలు అంశాలపై బాధితులు అర్జీలు సమర్పించారు.

పల్నాడు జిల్లా మాచర్ల మండలం జమ్మలమడక గ్రామానికిచెందిన పిన్నెబోయిన రాంబాబు అర్జీ ఇస్తూ, తమ కుటుంబానికి చెందిన 2.30 ఎకరాల పట్టా భూమిపై వైసీపీ నాయకుడు పిన్నెబోయిన రామకృష్ణ కన్నువేసి,గత ప్రభుత్వంలో అధికార బలంతో రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి, ఆన్‌లైన్‌లో తన పేరు నమోదు చేయించుకుని ఆ భూమిని వేరొకరికి అక్రమంగా విక్రయించాడని ఫిర్యాదు చేశారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ తహశీల్దార్ ఆన్‌లైన్ రికార్డుల నుంచి అక్రమ పేరును తొలగించడం లేదని, తమకు న్యాయం చేయాలని కోరారు.

విజయనగరం జిల్లా భోగాపురం మండలం కంచెరు గ్రామానికి చెందిన శీరపు రమేష్ తమ నాయనమ్మ పేరిట ఉన్న 94 సెంట్ల భూమిని స్థానిక వైసీపీ మాజీ ప్రెసిడెంట్ శీరపు గురునాథ్ రెడ్డి రాజకీయ బలంతో ఆక్రమించుకున్నారని, తమ తల్లి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ లీజు డాక్యుమెంట్లు సృష్టించి భూమిని కైవసం చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. తమను న్యాయం అడిగినందుకు తనతో పాటు కుటుంబాన్ని వేధిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని కోరారు.

అనంతపురం జిల్లా శింగనమలకు చెందిన బిళ్ళగండ్ల రామకృష్ణ, 'నిర్మలా సొసైటీ' అనే క్రైస్తవ మత సంస్థ పేరిట మాజీ ఎంపీ పి. ఆంథోనీ రెడ్డి, వారసులు ఉచితంగా పొందిన సుమారు 60 ఎకరాల ప్రభుత్వ భూమిలో కేవలం 5 ఎకరాల్లో మాత్రమే స్కూలు నిర్మించి, మిగిలిన 55 ఎకరాల్లో గత 50 ఏళ్లుగా వ్యవసాయం చేస్తూ రూ.30 కోట్ల మేర లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. ఈ భూమిని నిబంధనలకు విరుద్ధంగా బెంగళూరుకు చెందిన హైదర్‌వలి అనే వ్యక్తి 'బి.యస్. ఇంటర్నేషనల్ స్కూల్' సంస్థకు రూ.15 కోట్లకు అక్రమంగా బదిలీ చేశారని, పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని, భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. చిత్తూరు జిల్లా గంగవరం మండలం నాలుగు రోడ్ల గ్రామానికి చెందిన టి. సుబ్బమ్మ, గత ఏడేళ్లుగా సరమట్లపల్లికి చెందిన వైసీపీ నాయకులు మల్లికార్జున రెడ్డి, జ్ఞాన్ రెడ్డి, రమణ రెడ్డి, జబర్ సాబ్, సురేష్ రెడ్డిలు కలిసి తన 5 సెంట్ల ఇంటి స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి, దుకాణం కూడా నిర్మించారని ఫిర్యాదు చేశారు.

కృష్ణా జిల్లా ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామానికి చెందిన ఎం. బుజ్జి, 2008లో ప్రభుత్వం పేదల నివాస స్థలాల కోసం సేకరించి 42 మంది లబ్ధిదారులకు కేటాయించిన భూమిలో, 2020లో నాటి వైసీపీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కుంపటి నాగేంద్రబాబు తన సహచరులతో కలిసి తప్పుడు దస్తావేజు సృష్టించి 10 సెంట్ల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్నారని వివరించారు. ఫిర్యాదుపై సర్వే చేయాలని తహశీల్దార్ ప్రయత్నించగా, నాటి వైసీపీ ఎమ్మెల్యే, నాగేంద్రబాబు రాజకీయ బలంతో రెవెన్యూ సిబ్బందిని బెదిరించి సర్వేను అడ్డుకున్నారని, స్థానిక రెవెన్యూ సిబ్బంది కూడా అక్రమాలకు సహకరించారని ఆరోపించారు.

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం సిద్ధరామపురం గ్రామానికి చెందిన కె. శ్రీనివాస్, తనకు చెందిన 6.60 ఎకరాల భూమిని గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు అధికారులతో కుమ్మక్కై వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో కేవలం 0.68 సెంట్లుగా చూపించి, మిగిలిన భూమిని రికార్డుల నుంచి తొలగించారని ఫిర్యాదు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం యరవపల్లి గ్రామానికి చెందిన బి. హనుమంతు, 1970లో తన తాత పేరిట రిజిస్టర్ అయిన 1.25 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు రికార్డులను కంప్యూటరైజ్ చేసే సమయంలో పొరపాటున ప్రభుత్వ భూమిగా మార్చేశారని, అసలు పత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. వైఎస్ఆర్ కడప జిల్లా పెండ్లిమర్రి మండలం పోగులపల్లె గ్రామానికి చెందిన గురవయ్య, తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా, కొనుగోలు ద్వారా సంక్రమించిన సుమారు 2 ఎకరాల చుక్కల భూమిని, పాత పట్టా-పాస్‌బుక్ పత్రాలు ఉన్నప్పటికీ డి. శ్రీనివాసులుతో సహ మరికొందరు అక్రమంగా ఆక్రమించుకుని నిమ్మచెట్లు నాటారని ఫిర్యాదు చేశారు.

పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం నిమ్మలపాడు గ్రామానికి చెందిన పోలినాయుడు, తనకు చెందిన 1.75 ఎకరాల భూమిని రీ-సర్వే చేసి తనకు అప్పగించాలని, ప్రస్తుతం అది కొందరి పేరిట తప్పుగా నమోదైందని కోరారు. చిత్తూరు జిల్లా యాదమరి మండలం మొటాండ్లపల్లి గ్రామానికి చెందిన మల్లేశ్వరి, తమ వంశపారంపర్య 2.64 ఎకరాల భూమిపై సక్రమ పత్రాలు ఉన్నప్పటికీ, పక్క గ్రామం చిన్నారెడ్డిపల్లికి చెందిన భరత్‌రెడ్డి పోలీసుల సహకారంతో బలవంతంగా భవనం నిర్మించి ఆక్రమించారని, అడ్డుకున్నందుకు తమపైనే తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయించారని, ఆ కేసులు ఇప్పటికీ కోర్టులో నడుస్తున్నాయని వివరించారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోట మండలం గూడలి గ్రామానికి చెందిన సుబ్బమ్మ, 2024 ఏప్రిల్‌లో తన అన్న వద్ద కొనుగోలు చేసిన భూమి దేవాలయ భూమిగా తేలడంతో, చెల్లించిన సొమ్ము వాపసు కోరగా ఎదుటి పక్షం వారు తనపై దౌర్జన్యానికి, భౌతిక దాడికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. వీటితోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇవ్వగా, మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని కొందరు ఆర్థిక తోడ్పాటు కోరుతూ విజ్ఞప్తులు చేశారు.



## బోరెడ్డిగారిపల్లిలో మండిపల్లి ప్రజా దర్బార్

రాయచోటి (చైతన్య రథం): చిన్నమండెం మండలం పడమటికోన గ్రామ పంచాయతీ పరిధిలోని బోరెడ్డిగారిపల్లిలోని సొంత నివాసంలో రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. రాయచోటి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను మంత్రికి అందచేశారు. ప్రతి సమస్యను శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### శ్రీకాకుళం ఘటనపై ఎమ్మెల్యే రవికుమార్ డిమాండ్



అమరావతి (చైతన్య రథం): అఘాయిత్యాలకు పాల్పడటం, హత్యలు చేయించడం, వాటి ఆధారాలను తారుమారు చేయడంలో వైసీపీ నేతలు సిద్ధహస్తులని.. ఇందుకు శ్రీ కాకుళం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదమే నిదర్శనమని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిజాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోమవారం విడుదల చేసిన వీడియోలో ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ "గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి దగ్గరనుంచి కిందిస్థాయిలో ఉన్న నేతల వరకు అందరూ దుర్మార్గ విధానాన్నే అనుసరిస్తున్నారని దుయ్యబట్టారు. "2019లో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి గొడ్డలి పోటును గుండెపోటుగా మార్చి ప్రచారం చేయించిన వ్యక్తి జగన్ రెడ్డి. ఇప్పుడు శ్రీకాకుళం ఘటనలో.. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కూమారుడే స్వయంగా బైకును ర్యాష్‌గా నడిపి దానయ్య (గౌరెల కాపరి) మృతికి కారకుడయ్యాడు. దానయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. అతని భార్యకు మతిస్థిమితం లేదు. ఇద్దరు చిన్న పిల్లలు. ప్రమాదం ఒక ఎత్తయితే.. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తన కుమారుడిని రక్షించుకునేందుకు మరో కుటుంబానికి శోకం మిగిల్చేలా సంబంధం లేని వ్యక్తిని ఇరికించడం దారుణం" అని రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

జగన్ మాదిరిగానే వైసీపీ శ్రేణుల ఆలోచనలు ఎలా ఉంటాయి...? ఏరకంగా చట్ట దుర్వినియోగానికి పాల్పడతారు? కేసులనుంచి తప్పించుకునేందుకు ఏరకమైన విధానాలు అనుసరిస్తారు..? ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందని అంటూ.. నిజంగా ఇదొక కేస్ స్టడీ అన్నారు. మాజీ మంత్రి అప్పలరాజు కొడుకే ప్రమాదం చేసి.. నిందితుడి స్థానంలో ఇంకొక కార్యకర్తను ఇరికించడం మరో తల్లికి గర్భశోకం మిగల్చడమేనన్నారు. ప్రమాదం జరిగిన పరిసరాల ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజీల్లో స్పష్టంగా అప్పలరాజు కొడుకే బైకును నడపడం కనిపిస్తోందని, అతనే ప్రమాదానికి కారణమన్నారు. ఆవు గట్టున మేస్తే.. దూడ చేలో మేస్తుందా? అన్న సామెతలా.. వివేకానంద హత్యోదంతంలో జగన్‌రెడ్డి సాక్ష్యాల తారుమారుకు ఎలా కుట్రలు చేశాడో.. అదేవిధంగా ఇక్కడా సాక్ష్యాల తారుమారుకు పాల్పడుతున్నారని రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా జగన్‌రెడ్డి డైరెక్షన్‌లోనే జరుగుతోందన్నారు. పోలీసు యంత్రాంగం వాస్తవాలను ప్రజల తెలియజేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "దోషులకు శిక్ష పడాలి. కానీ నిర్దోషులను దోషులుగా చిత్రీకరించే విధంగా గొడ్డలి పార్టీలో ఉన్న అప్పలరాజు ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిని ఖండిస్తున్నాం. ఎవరైతే సాక్ష్యాలను తారుమారు చేయటానికి ప్రయత్నం చేశారో.. వారిపైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి" అని కూన రవికుమార్ డిమాండ్ చేశారు.

# మరో 325 ఎంబీబీఎస్ సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం

- పిడుగురాళ్లలో 100, విజయవాడ సిద్ధార్థలో 75 సీట్లకు అనుమతి
- ఈ ఏడాది ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 325 అదనపు సీట్లు
- పేద, గ్రామీణ విద్యార్థులకు మరింత చేరువగా వైద్య విద్య
- రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల లభ్యత 7090కి పెరుగుదల
- హర్షం వ్యక్తం చేసిన వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య విద్యవిస్తరణలో మరోకీలక ముందడుగు పడింది. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) రాష్ట్రంలోని రెండు ప్రభుత్వ వైద్య కళాశాలల(పిడుగురాళ్ల, విజయవాడ)ల్లో 175ఎంబీబీఎస్ సీట్లభర్తీకి ఆమోదం తెలిపింది. వీటితో కలిపి ఈవిద్యా సంవత్సరంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా లభించిన సీట్ల సంఖ్య 325కు చేరింది. పిడుగురాళ్ల వైద్య కళాశాలలో 2026-27విద్యా సంవత్సరంలో 100సీట్లతో ప్రవేశాలుజరిపేందుకు ఎన్ఎంసీ అనుమతినిచ్చింది. అదే విధంగా విజయవాడ ప్రభుత్వ సిద్ధార్థ వైద్యకళాశాలకు అదనంగా75సీట్లను ఎన్ఎంసీ మంజూరు చేసింది. ఈ మేరకు జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) లెటర్ ఆఫ్ పర్మిషన్‌ను సోమవారం జారీ చేసింది. ఇప్పటికే కడప ప్రభుత్వ వైద్య కళాశాలకు 75, నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలకు 25సీట్ల పెంపునకు ఎన్ఎంసీ ఆమోదంతెలిపింది. పాడేరు ప్రభుత్వ వైద్యకళాశాలలో 50అదనపు ప్రవేశాలు జరుగనున్నాయి. దీంతో ఈఒక్క విద్యాసంవత్సరంలోనే రాష్ట్రానికి ప్రభుత్వ వైద్యకళాశాలల ద్వారా 325అదనపు ఎంబీబీఎస్ సీట్లు లభించినట్లైంది. 2024-25 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 505సీట్లు అదనంగా లభించాయి. ఎంబీబీఎస్ సీట్లు భారీగా పెర గడంతో ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ప్రవేశాలకోసం ఎదురు చూస్తున్న నీట్ మెరిట్ విద్యార్థులకు ఊరటనిస్తోంది.

### మంత్రి సత్యకుమార్ నిరంతర కృషి

ఈ ఫలితాల వెనుక రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన నిరంతర కృషి కీలకంగా నిలిచింది. ఎన్ఎంసీ అనుమతులు పెండింగ్‌లో ఉన్న ప్రతికళాశాల పురోగతిని స్వయంగా సమీక్షిస్తూ, ఢిల్లీలో కేంద్ర ఆరోగ్యశాఖ, ఎన్ఎంసీ ఉన్నతాధికారులతో పలుమార్లు సంప్రదించి రాష్ట్రప్రతిపాదనలకు ఆమోదం వచ్చేలా మంత్రి సమన్వయం చేశారు. అధికారులు గుర్తించిన లోపాలను వెంటనే సరిచేసేలా ప్రత్యేకదృష్టి సారించడంతో వరుసగా ఫలితాలు వస్తున్నాయి. అత్యంత కీలకమైన పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్యకళాశాల విషయంలో సాంకేతికఅంశాలు అడ్డంకిగా మారిన సమయంలో మంత్రి స్వయంగా వ్యవహారాన్ని పర్యవేక్షించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు, పరికరాల కల్పనను వేగవంతం చేయడంతో ఎన్ఎంసీ 100 ఎంబీబీఎస్ సీట్లతో అనుమతి మంజూరుచేసింది. దీంతో ఈ విద్యా సంవత్సరంలోనే అక్కడ తొలి బ్యాచ్ విద్యార్థులు అడుగుపెట్టనున్నారు.

కూటమి ప్రభుత్వహయాంలో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా భారీ స్థాయిలో 505 ఎంబీబీఎస్ ప్రవేశాలకుఅవకాశం లభించడంపై మంత్రి సంతోషాన్ని వ్యక్తంచేశారు. దీనివలన పేద విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందన్నారు.



### విద్యార్థులకు ఎలా ఉపయోగం?

రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు పెరగడం వల్ల నీట్‌లో అర్హత సాధించిన మెరిట్ విద్యార్థులకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశ అవకాశాలు మరింత పెరగనున్నాయి. గతంలో కొద్దిపాటి ర్యాంకు తేడాతో ప్రభుత్వ సీటుకోల్పోయిన అనేకమంది పేదవిద్యార్థులకు ఇప్పుడు అవకాశం దక్కే పరిస్థితి ఏర్పడుతోంది. ఖరీదైన ప్రైవేట్ వైద్య కళాశాలలను ఆశ్రయించాల్సిన అవసరం ఈ మేరకు తగ్గనుంది. పేదవిద్యార్థుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా వైద్య విద్య అందుబాటులోకి రానుంది. అదనపు ప్రవేశాలతో రాష్ట్రానికి అవసరమైన వైద్యులు అందుబాటులోకొస్తారు.

### ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2026-27లో సీట్ల పెంపు ఇలా...

నెల్లూరు --- 25
పాడేరు --- 50
కడప --- 75
విజయవాడ --- 75
పిడుగురాళ్ల --- 100
మొత్తం --- 325

### కూటమి ప్రభుత్వ హయాంలో 1055 అదనపు ఎంబీబీఎస్ సీట్లు

2024-25విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 505, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో 550 అదనపు ఎంబీబీఎస్ ప్రవేశాలకు అనుమతులు లభించాయి. ఎన్ఎంసీ నియమాల మేరకు ప్రైవేట్ వైద్య కళాశాలల్లో అదనంగా 50శాతం సీట్లు గవర్నమెంట్ కోటాలో (కన్వీనర్ కోటా)275సీట్లు విద్యార్థులకు దక్కుతాయి. మొత్తమ్మీద 2024-25నుండి కూటమి ప్రభుత్వ హయాంలో 1055అదనపు ఎంబీబీఎస్ సీట్లకు అనుమతులొచ్చాయి. ఈ అదనపు సీట్లతో రాష్ట్రంలో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల లభ్యత 7090కి పెరిగింది. ఇందులో 15 శాతం సీట్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో లభించడం విశేషం.

# కొరియా గడ్డపై లోకేష్ ఆర్థిక దౌత్యం విజయవంతం

- 'స్వర్ణాంధ్ర-2047' దిశగా అడుగులు
- గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ మ్యాప్‌లో ఏపీకి సరికొత్త గుర్తింపు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడుల కోసం దేశాలు, రాష్ట్రాలు తీవ్ర పోటీపడుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ దక్షిణ కొరియా పర్యటన రాష్ట్ర ఆర్థికాభివృద్ధి దిశలో ఒక కీలక ఘట్టంగా నిలిచిందని చెప్పాలి. ప్రపంచంలో అత్యంత పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాల్లో దక్షిణకొరియా ఒకటి. సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, షిప్ బిల్డింగ్, బ్యాటరీలు, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో కొరియా ప్రపంచానికిఆదర్శంగా నిలుస్తోంది. అలాంటి దేశంలోని ప్రముఖ సంస్థలతో ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులకు అవకాశాలపై చర్చించడం, రాష్ట్ర పారిశ్రామిక సామర్థ్యాన్ని వివరించడం,ప్రభుత్వం అమలు చేస్తున్న పరిశ్రమల అనుకూల విధానాలను పరిచయం చేయడం లోకేష్ పర్యటనలో ప్రధాన అంశాలుగా నిలిచాయి. ఆయన దక్షిణ కొరియా పర్యటన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక దౌత్యానికి ఒక సానుకూల ప్రారంభమనే చెప్పాలి. ఇది రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడుల పటంలో మరింత బలంగా నిలబెట్టే అవకాశాన్ని కల్పించింది. సాంకేతికత,పారిశ్రామిక పురోగతిలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన దక్షిణ కొరియా గడ్డపై ప్రముఖ కంపెనీలతో జరిగినచర్చలు,పెట్టుబడి ఒప్పందాలు, పరిశ్రమల స్థాపనపై ఏర్పడినసానుకూలవాతావరణం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టే దిశగా కీలక అడుగని చెప్పాలి. గతంలో సీఎంగా వున్న చంద్రబాబు ఐటీ రంగంలో హైదరాబాద్‌కు ప్రపంచ గుర్తింపు తీసుకొచ్చిన అనుభవాన్ని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వినియోగిస్తున్నారు నారా లోకేష్. అదే బాటలో విదేశీ పర్యటనల ద్వారా రాష్ట్రాన్ని సాంకేతిక, పారిశ్రామిక పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. అయితే విదేశీ పర్యటనల అసలు విజయాన్ని కొలమే నిర్ధారిస్తుంది. పెట్టుబడి ప్రతిపాదనలు పరిశ్రమలుగా, ప్రతిపాదనలు ఒప్పందాలుగా, ఒప్పందాలు నిర్మాణాలుగా, నిర్మాణాలు ఉత్పత్తిగా మారడానికి సమయం పడుతుంది. కావున లోకేష్ పర్యటన ఫలితాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పెట్టుబడిదారులకు ఇచ్చినహామీలను సమయానికి అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత.

### రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు...

ఆంధ్రప్రదేశ్‌కు భౌగోళికంగా విస్తారమైన తీర ప్రాంతం, ప్రధాన ఓడరేవులు, జాతీయ రహదారులు,




పారిశ్రామిక కారిడార్లు, నైపుణ్యం కలిగిన యువశక్తి వంటి అనేక సహజ ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని ప్రపంచ పెట్టుబడులతో అనుసంధానం చేయగలిగితే రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు కొత్త ఊపు వస్తుంది. కొరియా వంటి సాంకేతిక శక్తితో ఏర్పడే భాగస్వామ్యం కేవలం మూలధనాన్నే కాదు,ఆధునిక సాంకేతికతను, నిర్వహణ నైపుణ్యాన్ని,ప్రపంచమార్కెట్లతో అనుసంధానాన్ని కూడా తీసుకురాగలదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే దూరదృష్టి,పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించే నాయకత్వంవుంది రాష్ట్రంలో. అంతేకాదు నేటిపోటీ ప్రపంచంలో పెట్టుబడిదారులు ప్రభుత్వ హామీలకంటే స్థిర ప్రభుత్వం వుండాలని చూస్తున్నారు. వేగవంతమైన నిర్ణయాలు,పారదర్శక పాలనను ఎక్కువగా విశ్వసిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పారిశ్రామిక అభివృద్ధి సాధించిన దేశాల్లో కొరియా ఒకటి. శాంసంగ్,ఎల్‌జీ, హ్యుందాయ్, కియా వంటి దిగ్గజసంస్థలు ప్రపంచ మార్కెట్లను శాసిస్తున్నాయి. అలాంటి దేశంలో వారంపాటు 50కి పైగా సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలను వివరించడం, రాష్ట్రానికి కొత్త అవకాశాలకు ద్వారాలు తెరిచిన పర్యటనగా చూడాలి. దక్షిణ కొరియాలో ఆంధ్రప్రదేశ్ తొలి విదేశీ పెట్టుబడి సదుపాయ కేంద్రం ఎపెక్స్ కొరియా ప్రారంభించడం. విదేశీ పెట్టుబడిదారులకు సమాచారం, ప్రభుత్వ సమన్వయం, పెట్టుబడి మార్గదర్శకత్వం ఒకే వేదికపై అందించడం ద్వారా పెట్టుబడులను మరింత వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఈ కేంద్రం ఏర్పాటైంది. ఇది భవిష్యత్తులో కొరియా-ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంబంధాలకు శాశ్వత వేదికగా మారే అవకాశం ఉంది. లోకేష్ పర్యటనలో షిన్‌హ్యాప్ ఎలక్ట్రానిక్స్ వంటి సంస్థల నుంచి పెట్టుబడి హామీలు లభించడం, మరికొన్ని సంస్థలు ముందుకు రావడం సానుకూల పరిణామం. పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరగడం, భవిష్యత్ పెట్టుబడులకు మార్గం సుగమం కావడం, రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడం ముఖ్యమైన అంశాలని చెప్పాలి.

### స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం కోసం ప్రపంచ స్థాయి పెట్టుబడులు!

దక్షిణ కొరియా పర్యటనలో లోకేష్ పెట్టుబడిదారుల ముందు మూడు సూత్రాలను ఉంచారు. స్పీడ్ ఆఫ్ బిజినెస్‌తో వేగవంతమైన అనుమతులు, విధాన స్థిరత్వం, పెట్టుబడిదారులకు పూర్తి సహకారం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానానికి మూలస్తంభాలని వివరించారు. అంతేకాదు ఆంధ్రప్రదేశ్-కొరియా ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్, వార్షిక ఆర్థిక భాగస్వామ్య చర్చలు, కొరియన్ ఇండస్ట్రియల్ పార్క్, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, కొరియన్ భాషా శిక్షణ వంటి ప్రతిపాదనలను కూడా వారి ముందుంచారు. ఆయన పర్యటనలో సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, షిప్ బిల్డింగ్, మెరైన్ పరికరాలు, కృత్రిమ మేధస్సు వంటి భవిష్యత్ రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం విశేషం. ఇవే రాబోయే రోజుల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపించే రంగాలని, ఆంధ్రప్రదేశ్‌ను ఈ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పం లోకేష్ కొరియా పర్యటనలో స్పష్టంగాకనిపించింది. అంతేకాదు అత్యంతముఖ్యమైన ఫలితంగా దాదాపు రూ.1,595 కోట్ల పెట్టుబడికి హామీ లభించినట్లు సమాచారం. పెట్టుబడులు అంటే కేవలం కోట్ల రూపాయలే కాదు. అవి వేలాది ఉద్యోగాలు, స్థానిక పరిశ్రమలకు అవకాశాలు, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఎగుమతుల పెరుగుదల, రాష్ట్ర ఆదాయ వృద్ధికి పునాది. ఒక పెద్ద పరిశ్రమ వస్తే దాని చుట్టూ వందలాది అనుబంధ పరిశ్రమలు ఏర్పడతాయి. రవాణా, గిడ్డంగులు, సేవా రంగం, చిన్న వ్యాపారాల వరకు దాని ప్రభావం విస్తరిస్తుంది. ఇప్పటికే శ్రీ సిటీలో ఎల్‌జీ భారీ తయారీ కేంద్రం ఏర్పాటుతో కొరియా సంస్థలు ఆంధ్రప్రదేశ్‌పై విశ్వాసం చూపాయి. సీఎం చంద్రబాబు పదేపదే చెప్తున్న స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రపంచ స్థాయి పెట్టుబడులు, ఆధునిక సాంకేతికత, నైపుణ్యం కలిగిన మానవవనరులు, సమర్థవంతమైన పరిపాలన... ఈ నాలుగు స్తంభాలు బలంగా ఉండాలి. దక్షిణ కొరియాలో లోకేష్ పర్యటన ద్వారా ఆ దిశగా మరో అడుగు పడిందని చెప్పాలి. పెట్టుబడులను ఆకర్షించడం ఒక ఎత్తయితే వాటిని రాష్ట్రంలో స్థిరంగా నిలబెట్టడం పరిపాలనా సామర్థ్యం ప్రధానం. ఈ రెండు అంశాల్లోనూ ఆంధ్రప్రదేశ్ విజయం సాధిస్తే రాబోయే దశాబ్దంలో దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది. కొరియా గడ్డపై లోకేష్ ఈ ఆర్థిక దౌత్యం, పెట్టుబడుల ప్రవాహంగా మారి, యువతకు ఉపాధి, రాష్ట్రానికి సంపద, ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పారిశ్రామిక గుర్తింపు తీసుకురావాలని ఐదు కోట్ల ఆంధ్రులు కోరుకుంటున్నారు.

### కియా వెలిగించిన అభివృద్ధి దీపం... ఏపీలో మరిన్ని పెట్టుబడులు

దక్షిణ కొరియాకు చెందిన కియా సంస్థ 2017లో రాయలసీమలోని అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో అత్యాధునిక సాంకేతికతతో ప్లాంట్ నిర్మించింది. దాదాపు 1.1 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటైన ఈ పరిశ్రమ 2019లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించింది. కియా తయారు చేస్తున్న సెల్టోస్, సోనెట్, కేరెన్స్, సైరోస్ వంటి వాహనాలు భారత మార్కెట్లోనే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనే గుర్తింపుతో ప్రపంచ రహదారులపై ఈ కార్లు పరుగులు తీయడం రాష్ట్ర పారిశ్రామిక సామర్థ్యానికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చరిత్రలో కియా ఒక మైలురాయి. ఇది కేవలం ఒక ఫ్యాక్టరీ కాదు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పురోగతికి శక్తివంతమైన చిహ్నం. ఇలాంటి మరిన్ని పరిశ్రమలను ఆకర్షించడం ద్వారా మాత్రమే ఆంధ్రప్రదేశ్ స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించగలదు. దక్షిణ కొరియాకు చెందిన కియా వెలిగించిన అభివృద్ధి దీపం ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పెట్టుబడులకు మార్గదర్శకంగా నిలవాలని కోరుకుందాం.

- నీరుకొండ ప్రసాద్




# కోస్తాంధ్రకు కొత్త దిశ

## విధ్వంసం నుంచి వికాసం వైపు...

## దేశ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతున్న కూటమి ప్రభుత్వం

**ఒక రాష్ట్ర అభివృద్ధిని కొలవాలంటే కేవలం సంక్షేమ పథకాలతో కాదు... భవిష్యత్తును నిర్మించే మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఉద్యోగాలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా, పెట్టుబడులు ఎలా పెరిగాయో చూడాలి. గత రెండేళ్లలో కోస్తాంధ్రలో జరిగిన పరిణామాలను పరిశీలిస్తే ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. కూటమి ప్రభుత్వం కోస్తాంధ్రను మళ్లీ అభివృద్ధి ట్రాక్‌పైకి తీసుకొచ్చింది.**

**ఐదేళ్ల పాటు రాజధాని లేకుండా, పెట్టుబడులు లేకుండా, పరిశ్రమలు పారిపోయే పరిస్థితులు చూసిన కోస్తాంధ్ర... నేడు దేశంలోనే అతి పెద్ద పెట్టుబడులకు కేంద్రంగా మారుతోంది. "స్వర్ణాంధ్ర @2047" లక్ష్యానికి కోస్తాంధ్రనే ప్రధాన గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.**








### అమరావతి... మళ్లీ ఆశల రాజధాని

గత ప్రభుత్వంలో రాజకీయ ప్రయోజనాల కోసం అమరావతిని నిర్వీర్యం చేశారు. మూడు రాజధానుల పేరుతో అయోమయం సృష్టించి వేలాది మంది రైతుల త్యాగాన్ని అవమానించారు. ఫలితంగా రాష్ట్రం రాజధాని లేని పరిస్థితికి చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతికి చట్టబద్ధమైన రక్షణ కల్పించింది. నిర్మాణ పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయి. సీఆర్డీఏ కార్యాలయం ప్రారంభమైంది. ప్రభుత్వ భవనాలు, రహదారులు, భూగర్భ యుటిలిటీలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నాలెడ్జ్ సిటీ, క్వాంటం టెక్నాలజీ హబ్, హెల్త్ సిటీ... ఇలా ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి పునాది పడింది.




VIT-AP, SRM, అమృత, XLRI, BITS, NID వంటి విద్యా సంస్థలు అమరావతిని నాలెడ్జ్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దుతున్నాయి. AIIMS స్థాయి వైద్య సదుపాయాలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు ఆరోగ్య రంగంలో కొత్త అవకాశాలను తెరుస్తున్నాయి.




### అమరావతి ఎకనామిక్ రీజియన్... రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్

ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం, బాపట్ల, పశ్చిమ గోదావరి, పల్నాడు, మార్కాపురం జిల్లాలను కలుపుతూ ఏర్పడిన Amaravati Economic Region (AER) నేడు రాష్ట్ర జీడీపీలో 35 శాతానికి పైగా వాటా అందిస్తోంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం సమన్వయంతో పాటు AI, క్వాంటం కంప్యూటింగ్, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికల్స్, సెమీ కండక్టర్లు, బయోటెక్నాలజీ వంటి భవిష్యత్ పరిశ్రమలకు ఇది ప్రధాన కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది.




### పోర్టులే కాదు... ప్రపంచానికి ద్వారాలు

987 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని సద్వినియోగం చేసుకోవడం కోస్తాంధ్ర భవిష్యత్తుకు అత్యంత కీలకం. ఈ రెండేళ్లలో ప్రభుత్వం అదే దిశగా వేగంగా ముందుకెళ్లింది. కాకినాడ ఎస్ఈజెడ్ పోర్టు పనులకు క్లియరెన్సులు పూర్తిచేసి వేగం పెంచింది. రామాయపట్నం పోర్టును వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధం చేస్తోంది. మచిలీపట్నం పోర్టు పనులను మళ్లీ ప్రారంభించింది. సూర్యలంకతో పాటు పలు బీచ్‌లను అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పోర్టులు అంటే కేవలం నౌకలు కాదు... లక్షలాది ఉద్యోగాలు, పరిశ్రమలు, ఎగుమతులు, లాజిస్టిక్స్, వ్యాపార అవకాశాలు.



### గ్రీన్ ఎనర్జీలో కోస్తాంధ్రకు కొత్త శకం

కోనసీమలో రూ.84వేల కోట్లతో ఏర్పాటు కానున్న AM Green Ammonia ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఇండస్ట్రియల్ పెట్టుబడుల్లో ఒకటి. గ్రీన్ హైడ్రోజన్ ఆధారంగా గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసే ఈ ప్రాజెక్టు ప్రపంచ స్థాయి స్వచ్ఛ ఇంధన రంగంలో కోస్తాంధ్రను ముందంజలో నిలబెడుతుంది. ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్స్, ఇథనాల్ పరిశ్రమలకు ప్రభుత్వం ప్రత్యేక విధానం తీసుకొచ్చింది. భవిష్యత్ శక్తి అవసరాలకు కోస్తాంధ్రను సిద్ధం చేస్తోంది.

### పెట్టుబడులు వస్తేనే ఉద్యోగాలు వస్తాయి

గత ప్రభుత్వం జే-ట్యాక్స్, బెదిరింపులు, విధానాల గందరగోళంతో పరిశ్రమలను తరిమేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి పూర్తిగా మారింది. కృష్ణపట్నం పారిశ్రామిక స్మార్ట్ సిటీ, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్, MSME పార్కులు, టెక్స్‌టైల్ పార్కులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాల్లో భారీ పెట్టుబడులు కోస్తాంధ్ర వైపు వస్తున్నాయి. యువతకు 20లక్షల ఉద్యోగాల లక్ష్యంతో రూ.23లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.




### వ్యవసాయం... రైతు భవిష్యత్తుకు భరోసా

కోస్తాంధ్ర అంటే వ్యవసాయం. వ్యవసాయం అంటే నీరు. నీరు అంటే పోలవరం. గత ప్రభుత్వం పోలవరాన్ని నిర్లక్ష్యం చేయగా... కూటమి ప్రభుత్వం 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులను వేగవంతం చేసింది. 89శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. రూ.23,658 కోట్ల వ్యయం జరిగింది. నిర్వాసితులకు గత రెండేళ్లలో రూ.2,250 కోట్ల పరిహారం చెల్లించడం ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం. వెలిగొండ ప్రాజెక్టుకు రెండేళ్లలో భారీ నిధులు విడుదల చేసి పనులను వేగవంతం చేశారు. రైతుల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. పంటలకు మార్కెట్లో ధరలు పడిపోతే ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకుని రైతులను ఆదుకోవడం కూటమి ప్రభుత్వం ప్రత్యేకత.

### రోడ్లు... రవాణా... అభివృద్ధి

హైదరాబాద్-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే, విజయవాడ-అమరావతి మెట్రో, ఔటర్ రింగ్ రోడ్, కాలువ గట్ల వెంట రహదారులు, బెంగళూరు-కడప-విజయవాడ కారిడార్... ఇవి కేవలం రోడ్లు కావు. ఇవి కోస్తాంధ్ర ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేసే అభివృద్ధి ధమనులు.

### విద్య... ఆరోగ్యం... భవిష్యత్తు

నాణ్యమైన విద్య, ఆధునిక వైద్యం లేకుండా అభివృద్ధి అసాధ్యం. మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి. పోలీస్ కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తయ్యాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, AI, క్వాంటం, స్టార్టప్ ఎకోసిస్టమ్ ద్వారా యువతకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నారు.

### సంక్షేమంతో పాటు అభివృద్ధి

ఈ ప్రభుత్వం ఒకవైపు భారీ పెట్టుబడులు తీసుకొస్తూనే మరోవైపు ప్రజల సంక్షేమాన్ని కూడా సమానంగా ముందుకు తీసుకెళ్తోంది. రూ.4వేలు పెన్షన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పారదర్శక ఉద్యోగ నియామకాలు... ఇవన్నీ ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింత బలపరిచాయి.

### రెండేళ్లలో కనిపించిన మార్పు... భవిష్యత్తుపై పెరిగిన నమ్మకం

ఒకప్పుడు అభివృద్ధి ఆగిపోయిన ప్రాంతంగా కనిపించిన కోస్తాంధ్ర... నేడు పెట్టుబడులు, పోర్టులు, పరిశ్రమలు, రాజధాని, విద్య, ఆరోగ్యం, గ్రీన్ ఎనర్జీ, వ్యవసాయం, పర్యాటకం, మౌలిక సదుపాయాల సమన్వయంతో దేశంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక ప్రాంతంగా మారుతోంది.

రెండేళ్ల క్రితం ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఇచ్చింది కేవలం ఓటు కాదు... ఒక అవకాశం. ఆ అవకాశాన్ని ప్రభుత్వం అభివృద్ధిగా మార్చింది.

విధ్వంసం నుంచి వికాసం వైపు...

అనిశ్చితి నుంచి విశ్వాసం వైపు...

రాజకీయ నినాదాల నుంచి అభివృద్ధి కార్యాచరణ వైపు...

కోస్తాంధ్ర నేడు కొత్త ప్రయాణం ప్రారంభించింది.

"రెండేళ్ల నమ్మకం" ఇప్పుడు ఒక భావోద్వేగం మాత్రమే కాదు...

కోస్తాంధ్ర ప్రజలు కళ్లారా చూస్తున్న అభివృద్ధి వాస్తవం.

**శశికుమార్**
**తెలుగుదేశం సైనికుడు**



# వాహనచోరుల పాలిట సింహస్వప్నం

# ఆర్టీజీఎస్ సీసీటీవీ 360




- చోరీకి గురైన వాహనాల ఆచూకీ పట్టేస్తున్న కెమెరాలు
- గుంటూరులో ఒకే ఒక అలెర్టుతో ఏడు వాహనాలు స్వాధీనం
- ఎన్టీఆర్ జిల్లాలో మరికొన్ని వాహనాల గుట్టువిప్పిన సీసీ టీవీలు
- నాలుగు నెలల్లో 81 వాహనాల రికవరీకి సహకారం
- మిస్సింగ్ కేసుల దర్యాప్తుల్లోనూ దోహదపడుతున్న ఏఐ ఆధారిత వ్యవస్థ



**ఈ నెల ఒకటో తేదీ.. బాపట్ల జిల్లా చీరాల. చిత్తు కాగితాలు ఏరుకుని జీవనం సాగించే తల్లి. తన ఆరు నెలల చంటి బిడ్డను పొత్తిళ్లలో పెట్టుకుని ఫుట్‌పాత్‌పై ఓ దుకాణం ముందు నిద్రిస్తోంది. తెల్లవారుజామున ఆదమరిచి నిద్రిస్తున్న సమయంలో ఓ ఆగంతుకుడు ఆమె బిడ్డను ఎత్తుకెళ్లాడు. ఆమె కన్నీరు మున్నీరైంది. బాపట్ల పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకున్నారు. బిడ్డను ఎత్తుకెళ్లిన నిందితుడిని పట్టుకోవడానికి ఆర్టీజీఎస్ సీసీ టీవీ 360 వ్యవస్థ సహకారం కోరారు. బిడ్డను ఎత్తుకెళ్లిన వ్యక్తి కదలికలను ఏఐ ఆధారిత కెమెరాల ద్వారా జల్లెడపట్టి 24 గంటల్లోపే నిందితుడిని పట్టుకునేలా ఆర్టీజీఎస్ రియల్ టైమ్ అలెర్టులను పోలీసులకు పంపింది. అపహరణకు గురైన బాబును పోలీసులు తీసుకొచ్చి ఆ తల్లి ఒడికి చేర్చారు. బిడ్డకోసం తల్లడిల్లిన ఆ తల్లి మళ్లీ పొత్తిళ్లలో తన బిడ్డను చూసి మురిసిపోయింది. ఆనందాశ్రువులు కార్చుతూ పోలీసులకు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపింది.**

(అమరావతి-చైతన్యరథం)

గుంటూరు నగరం పట్టాభిపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవలే ఒక హోండా యాక్టివా స్కూటర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఎంత అన్వేషించినా దొరకలేదు. చివరకు పోలీసులు ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ సహకారం కోరారు. పోలీసులు అందించిన ఆ వాహనం వివరాల ఆధారంగా మ్యాట్రిక్ సీసీ కెమెరాల ద్వారా వాహన కదలికలను అన్వేషించారు. జూన్ 17వ తేదీన ఆ స్కూటర్ గుంటూరులోని ఓ ప్రధాన కూడలి వద్ద తిరుగుతుండగా పోలీసులకు రిలయ్ టైమ్ అలర్టులు పంపారు. వెంటనే పోలీసులు నిందితుడిని పట్టుకుని విచారించగా... ఆ స్కూటర్‌తో పాటు మొత్తం ఏడు వాహనాలను చోరీ చేసినట్టు చెప్పడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు.

సురక్షిత ఏపీ సాధన దిశగా ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ పనితీరుకు పైరెండు సంఘటనలు ఒక చిన్న ఉదాహరణలు మాత్రమే. రాష్ట్రంలో శాంతిభద్రతల పర్యవేక్షణలకు, బహుళ ప్రయోజనాలను ఆశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. వీటిని సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)కు అనుసంధానం చేసి పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రం వ్యాప్తంగా ప్రస్తుతం 14,750 సీసీ కెమెరాలున్నాయి. వీటిని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు ఆధారితంగా పనిచేసేలా ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 అనే వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ ఇప్పుడు పోలీసులకు కేసుల దర్యాప్తులో అత్యంత సహాయకారిగా, కీలక సాధనంగా మారుతోంది. పలు కేసులు చేధించడంతో పోలీసులకు కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తోంది.

## వాహనాల దొంగల ఆటకట్టు

వాహనాలను చోరీచేసే దొంగల పాలిట ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ సింహస్వప్నంలా మారుతోంది. రాష్ట్రంలో దొంగలు ఎక్కడ వాహనాల చోరీలకు పాల్పడినా... ఆ వాహన వివరాల ఆధారంగా చోరీకి గురైన వాహనాలను సీసీ కెమెరాల ద్వారా ఆర్టీజీఎస్ గాలించి, ఆ వాహనాల ఆచూకీ గురించి పోలీసులకు రియల్ టైమ్‌లో సమాచారం చేరవేస్తోంది. దీంతో ఈ కేసులను పరిష్కరించడం పోలీసులకు చాలా సులభమవుతోంది.

## నాలుగు నెలల్లో 80 వాహనాలు స్వాధీనం

ఆర్టీజీఎస్ సీసీటీవీ360 అందించిన ఏఐ ఆధారిత సాంకేతిక సహకాం ద్వారా గత నాలుగు నెలల కాలంలో పోలీసులు 80కిపైగా చోరీకి గురైన వాహనాలను కనుగొని స్వాధీనం చేసుకోగలిగారు. అదృశ్యమైన 73 మంది ఆచూకీని ఈ వ్యవస్థ కనిపెట్టగలిగింది. వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్న 52 మంది నేరస్తుల ఆచూకీ కూడా కనుగొని పోలీసులు వారిని పట్టుకోవడానికి దోహదపడింది.

## ఎన్నో ఉదాహరణలు

విజయవాడ టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో తన వాహనం చోరీకి గురైందని ఓ మహిళ ఫిర్యాదు చేసింది. ఆ వాహన ఆచూకీ కోసం ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 సహకారాన్ని పోలీసులు కోరారు. దీంతో సీసీ కెమెరాల ద్వారా ఆ వాహన కదలికలపై పోలీసులకు ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు అలర్టులు పంపడంతో ఆ వాహనాన్ని పట్టుకోగలిగారు.





కుటుంబ తగాదాల కారణంగా ఆమె భర్తే ఆ వాహనాన్ని అపహరించినట్టు విచారణలో తేలింది.

– నందిగామ పోలీసు స్టేషన్ పరిధిలో చోరీకి గురైన మోటారు సైకిలును చిల్లకల్లు వద్ద పట్టుకోగలిగారు.

– ఏఎస్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోనూ ఇలాగే చోరీకి గురైన వాహనాన్ని సాంకేతిక సహకారంతో పోలీసులు ఇట్టే పట్టుకోగలిగారు.

– విస్సన్నపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఒక వాహన చోరీ కేసు సుదీర్ఘకాలం పెండింగులో ఉంది. ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ ద్వారా పోలీసులు ఈ కేసును ఇటీవలే ఇట్టే పరిష్కరిం చగలిగారు. ఈ పరిధిలోనే చోరీకి గురైన మరో వాహనాన్ని కూడా పోలీసులు ఇట్టే పట్టుకోగలిగారు.

– మదనపల్లె టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో గత ఏప్రిల్ 27న నమోదైన ద్విచక్ర వాహన చోరీ కేసును కూడా అక్కడి పోలీసులు ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 సాంకేతిక సహకారంతో చేధించగలిగారు.

## మిస్సింగ్ కేసుల్లోనూ...

మనుషుల అదృశ్యం కేసుల్లోనూ ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోంది. మైలవరం పోలీసు స్టేషన్ పరిధిలో ఒక మహిళ అదృశ్యం కేసు నమోదైంది. ఎంత గాలించినా ఆమె ఆచూకీ తెలీక చాలా కాలంగా ఆ కేసు పెండింగులో ఉంది. దీంతో పోలీసులు ఈ కేసు పరిష్కారం కోసం ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 వ్యవస్థ సహకారం అడిగారు. ఫేషియల్ రికగ్నిషన్ విశ్లేషణ ద్వారా ఆ మహిళ ఆచూకీ కనుగొని పోలీసులకు అలర్టులు పంపారు. దీంతో పోలీసులు ఆమెను పట్టుకుని ఆమె కుటుంబ సభ్యుల చెంతకు చేర్చి ఈ కేసును పరిష్కరించగలిగారు.

– అదే రోజు ఎస్ఆర్ పేటలో ఒక బాలిక అదృశ్యంపై కేసు నమోదైంది. ఆమె ఆచూకీని కొన్ని గంటల్లో కనుగొనడానికి ఈ వ్యవస్థ సహకారమందించింది.

– రెడ్డిగూడెంలో కూడా ఇటీవలే అదృశ్యమైన ఓ వ్యక్తి ఆచూకీని ఇలాగే కనుగొనగలిగారు. అదృశ్యమైన వ్యక్తి వాహన కదలికలను కెమెరాల ద్వారా పసిగట్టి ఆయన్ను కనుగొనేందుకు ఈ వ్యవస్థ దోహదపడింది.



# నాడు జగన్ వంచన

# నేడు బాబు భరోసా

జగన్ రెడ్డి సొంత 'విష పుత్రిక' (సాక్షి) పత్రికలో ప్రచురితమైన వార్తలు వైసీపీ దిగజారుడు రాజకీయాలకు, నైతిక పతనానికి సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. "బాబు సర్కార్ ఘోర వైఫల్యం.. మత్స్యకారుల ఆచూకీ కనుగొనడంలో తీవ్ర అలసత్వం" అంటూ మత్స్యకారులపై సడన్‌గా ఒలకబోస్తున్న ఈ దొంగ ప్రేమ, శవాల మీద పేలాలు ఏరుకునే వారి కుత్సిత బుద్ధికి నిదర్శనం. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారుల రక్షణ కోసం, వారి ప్రాణాలను కాపాడటం కోసం కూటమి ప్రభుత్వం యంత్రాంగాన్ని కదలించి అహర్నిశలూ శ్రమిస్తుంటే... ఆపదలో ఉన్న కుటుంబాల భయాన్ని కూడా తమ రాజకీయ స్వార్థానికి వాడుకుంటూ విషం చిమ్మడం జగన్ రెడ్డి వికృత చేష్టలకు, రాక్షస ఆనందానికి పరాకాష్ట. నాడు ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి మత్స్యకారుల రక్తాన్ని పీల్చి, వారి ప్రాణాలను గాలికొదిలేసిన ఈ 'గొడ్డలి పార్టీ'.. నేడు కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం జగన్ రెడ్డి రాక్షస ఆనందానికి సాక్ష్యం.

**జీవో నెం.217 ఉరితాడు నుంచి విముక్తి... సముద్ర వేటగాళ్లకు భరోసా**

**కూలీల నుంచి మళ్లీ యజమానులుగా... మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు**

**రూ.505 కోట్ల బకాయిలు చెల్లించిన కూటమి సర్కార్... ఫిషింగ్ హార్బర్లతో భద్రతకు పెద్దపీట**




గత ఐదేళ్ల జగన్ రెడ్డి హయాంలో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కనీసం బాధితులను ఓదార్చిన పాపాన పోలేదు సదా సత్యవ్రతుడనని చెప్పుకునే జగన్ రెడ్డి. నాటి ప్రమాదాల్లో సర్వం కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు నాడు పైసా పరిహారం చెల్లించకుండా, వారి ఆవేదనను గాలికొదిలేసిన వైఎస్సార్సీపీ నేతలు, నేడు ఏ ముఖం పెట్టుకుని కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని తీర ప్రాంతం నిలదీస్తోంది. జగన్ హయాంలో మత్స్యకారులను కూలీలుగా మార్చి వారి ప్రాణాలకు విలువే లేకుండా చేసిన చరిత్రను రాష్ట్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదు.

### రూ.10లక్షల పరిహారం కాగితాలకే పరిమితం

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచామని రంగురంగుల ప్రచారాలతో ఆర్భాటం చేశారు. అయితే క్షేత్రస్థాయిలో ఆ సాయం సకాలంలో అందక బాధిత కుటుంబాలు నరకయాతన అనుభవించాయి. ఐదేళ్ల పాలనలో సముద్ర వేటకు వెళ్లిన మత్స్యకారుల్లో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారనే నిఖార్సయిన నిజాలపై ఇప్పటివరకు ఒక అధికారిక శ్వేతపత్రాన్ని కూడా విడుదల చేయకుండా మరణాల సంఖ్యను తొక్కిపెట్టారు. ప్రమాదాల్లో చనిపోయిన వారికి రూ.10 లక్షలు పరిహారం ఇస్తామన్న వైసీపీ ప్రభుత్వం... తీరా దరఖాస్తులు వస్తే "బడ్జెట్ లేదు... నిధులు లేవు" అనే కుంటిసాకులతో ఆ క్లెయిమ్‌లను సంవత్సరాల తరబడి కోల్డ్ స్టోరేజీలో పడేసింది. దీనికి నిదర్శనమే మొదటి రెండేళ్లలో వచ్చిన 116 క్లెయిమ్‌లలో ఏకంగా 52 క్లెయిమ్‌లను పరిష్కరించకుండా గాలికొదిలేయడం. రిప్ కరెంట్లు, పాత బోట్ల ముసుగులో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లోని సముద్ర తీర ప్రాంతాల్లో కనీస భద్రతా చర్యలు కల్పించడంలో ఘోరంగా విఫలమైన జగన్ రెడ్డి... ఆయా ప్రమాదాల పూర్తి వివరాలు బయటకు వస్తే తమ ప్రభుత్వ చేతకానితనం, వైఫల్యాలు బహిర్గతమవుతాయనే భయంతో అధికారిక డేటాను నొక్కిపెట్టి మత్స్యకారుల శవాలపై కూడా రాజకీయం చేశారు.

### గల్లంతైన మత్స్యకారుల కోసం కూటమి సర్కార్ సత్వర స్పందన

సముద్రంలో వేటకు వెళ్లి మత్స్యకారులు గల్లంతైన సమాచారం అందిన వెంటనే కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా స్పందించి మానవత్వం చాటుకుంది. కాలయాపన చేయకుండా తక్షణం అధికారులు, నేవీ, కోస్ట్‌గార్డ్ బలగాలను అప్రమత్తం చేసి యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టింది. ప్రమాదం జరిగి 72 గంటలు దాటినా ఆచూకీ లభించని దురదృష్టకర పరిస్థితుల్లో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మంత్రి కొల్లు రవీంద్ర బాధిత ఆరు కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున (మత్స్య శాఖ నుంచి రూ.5లక్షలు, సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.5లక్షలు) ఆర్థిక సహాయాన్ని వెనువెంటనే అందజేశారు. ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డ కారి చిన్న కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి మాటలకే పరిమితం కాకుండా చేతల్లో మత్స్యకార పక్షపాతిగా కూటమి ప్రభుత్వం నిలిచింది. గతంలో కూడా ఎన్నడూ లేని విధంగా మత్స్యకారులకు పరిహారం ఇచ్చి ఆదుకున్న చరిత్ర చంద్రబాబుది. గతంలో 'హుద్ హుద్' తుఫాను సమయంలో బోటు మునిగిపోతే భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా రూ. 6 లక్షల చొప్పున భారీ నష్టపరిహారం అందజేసిన ఘనత ఆయనకే దక్కుతుంది.

### గత పాపాల ప్రక్షాళన.. మత్స్యకారులకు బకాయిలు చెల్లించిన కూటమి ప్రభుత్వం

గత జగన్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారులను వంచించి ఇవ్వకుండా తొక్కిపెట్టిన కోట్లాది రూపాయల బకాయిలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పాపాలను ప్రక్షాళన చేసింది. వైఎస్సార్సీపీ హయాంలో దీర్ఘకాలంగా ఫైళ్లలోనే మగ్గిపోయిన రూ.9.90 కోట్ల భారీ డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే 2024 జూన్‌లోనే క్లియర్ చేసి ఏకంగా 20,812 మత్స్యకార పడవలకు ఊరటనిచ్చింది. దీనికి తోడు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రూ.3.15 కోట్లు విలువైన 63 ఎక్స్-గ్రేషియా క్లెయిమ్‌లను కూడా వేగంగా పరిష్కరించి ఆపత్కాలంలో ఉన్న బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలిచింది. అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఈ స్థాయి నిబద్ధతను చాటడం ద్వారా.. మత్స్యకారుల సంక్షేమం కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని స్పష్టమైన రాజకీయ సందేశాన్ని పంపింది.

### జగన్ హయాంలో మత్స్యకారులపై 'జీవోల ఉరి'

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం మత్స్యకారుల నోటికాడ కూడు లాగేసేలా దుర్మార్గపు నిర్ణయాలు తీసుకుంది. జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.217 మత్స్యకారుల జీవితాలను నిలువునా దెబ్బతీసిన ఉరితాడుగా మారింది. అంతకు ముందు టీడీపీ హయాంలో స్థానిక మత్స్యకార సహకార సంఘాలకు కేటాయించిన చెరువులు, రిజర్వాయర్లను జగన్ ప్రభుత్వం 'ఆన్‌లైన్ వేలాల' పేరుతో దక్కించుకుని, తన సొంత పార్టీ అనుచరులకు, దళారులకు కట్టబెట్టింది. దీనివల్ల ఏళ్ల తరబడి చేపల వేటే జీవనాధారంగా పెట్టుకున్న మత్స్యకారులు తమ సొంత ఊళ్లలోనే కూలీలుగా మారాల్సిన దైన్య పరిస్థితి ఏర్పడింది. దీనికి తోడు చేప పిల్లల ఉచిత పంపిణీని పూర్తిగా నిలిపివేయడంతో కులవృత్తి దెబ్బతిని వేలాది మత్స్యకార కుటుంబాలు బతుకుదెరువు కోసం వలసబాట పట్టాల్సి వచ్చింది.

### 'మత్స్యకార భరోసా' పేరిట వైసీపీ భారీ మోసం

వైసీపీ హయాంలో సంక్షేమం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారని మత్స్యకారులు ఇప్పటికీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెం.30 తీసుకువచ్చి ఒక ఇంట్లో ఎవరైనా 'రైతు భరోసా' లేదా 'వాహన మిత్ర' పొందుతుంటే వారికి వేట నిషేధ భృతి ఇవ్వకూడదనే కఠినమైన నిబంధన పెట్టి వేలాది కుటుంబాలను పథకాలకు దూరం చేసింది. మరోవైపు టీడీపీ హయాంలో ఉన్న రూ.5లక్షల 'చంద్రన్న బీమా'ను తాము అధికారంలోకి వస్తే రూ.10 లక్షలు చేస్తామని నమ్మబలికిన జగన్... చివరకు మరణించిన కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఆ బీమా పథకాన్నే పూర్తిగా అటకెక్కించారు.

### 'మత్స్యకారుల సేవలో' చంద్రన్న సంక్షేమ భేరి

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారుల సమస్యలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంది. ప్రతిఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు (60 రోజులు) సాగే సముద్రంలో వేట నిషేధ సమయంలో మత్స్యకారులు ఉపాధి కోల్పోతారు. ఈ కష్టకాలాన్ని గుర్తించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేట నిషేధ సాయాన్ని భారీగా పెంచి ఏడాదికి రూ.20 వేలకు చేర్చింది కూటమి ప్రభుత్వం.

కూటమి అధికారంలోకి రాగానే 2025 ఏప్రిల్ 26న మొదటి విడతగా రూ.258.36 కోట్లతో 1,29,178 మంది మత్స్యకారులకు రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఇప్పుడు 2026 సంవత్సరానికి రూ.286 కోట్లను మే 19న నేరుగా మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసింది. గతేడాది కంటే సుమారు రూ.28కోట్లు అదనంగా కేటాయించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. ఈ ఏడాది రెండో విడతలో 1,30,796 కుటుంబాలకు రూ.262 కోట్ల సాయం అందుతోంది (గతేడాది ఇది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్లు మాత్రమే). ఈ విధంగా కేవలం రెండేళ్లలోనే మత్స్యకార కుటుంబాల ఖాతాల్లో కూటమి ప్రభుత్వం ఏకంగా రూ.505 కోట్ల సాయాన్ని నేరుగా జమ చేసి నిజమైన భరోసా ఇచ్చింది.

### ఆధునిక సాంకేతికతతో భద్రత- మౌలిక వసతుల కల్పన

కూటమి ప్రభుత్వం మత్స్యకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడంతో పాటు సముద్రంలో వేటకు వెళ్లే వారికి పటిష్టమైన రక్షణ కల్పించడమే ధ్యేయంగా బడ్జెట్‌లో చారిత్రాత్మక రీతిలో భారీగా నిధులు కేటాయించింది. ఇందులో భాగంగా మత్స్యకారుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు మెకనైజ్డ్ పడవలకు నెలకు 3వేల లీటర్లు, మోటరైజ్డ్ పడవలకు 300 లీటర్ల వరకు లీటరుకు రూ.9 చొప్పున నిరంతర డీజిల్ సబ్సిడీ అందిస్తూ... 2026-27 బడ్జెట్‌లో 21,935 పడవల కోసం ఏకంగా రూ.50 కోట్లను ప్రత్యేకంగా కేటాయించింది. అంతే కాకుండా ద తీర ప్రాంతాల్లో మౌలిక వసతులను సమూలంగా మార్చేస్తూ రూ.3,256 కోట్లతో తొమ్మిది అత్యాధునిక ఫిషింగ్ హార్బర్లు, రూ.157 కోట్లతో ఎనిమిది ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన వేగవంతం చేసింది. సముద్రంలో వేటకు వెళ్లే ప్రతి మత్స్యకారుడి ప్రాణం విలువైనదనే సంకల్పంతో, PMMSY పథకం కింద 4,560 అధునాతన ట్రాన్స్‌పాండర్లను అందించి అద్భుతమైన కమ్యూనికేషన్, భద్రతా వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. 2025-26లో 816 పడవలు, వలలు పంపిణీ చేసింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి భిన్నంగా ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో ఎక్స్‌గ్రేషియా అందిస్తూ ఇప్పటివరకు దాదాపు రూ.9 కోట్లను వెచ్చించి కూటమి ప్రభుత్వం మత్స్యకార సమాజానికి నిలువెత్తు భరోసాగా నిలిచింది.

### కూలీల నుంచి మళ్లీ యజమానుల దిశగా...

సాక్షి పత్రిక ఎన్ని అబద్ధాలు రాసినా, జగన్ రెడ్డి ఎన్ని దొంగ నాటకాలు ఆడినా తీర ప్రాంత మత్స్యకారులు నమ్మే పరిస్థితిలో లేరు. నిన్నటి వైసీపీ పాలనలో దళారుల చేతుల్లో చిక్కుకుని సొంత చెరువుల్లోనే కూలీలుగా మారిన మత్స్యకారులను నేడు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా నిలబెట్టి వారిని మళ్లీ యజమానులుగా మారుస్తోంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి వదిలిపెట్టిన పాత బకాయిలు, ఎక్స్‌గ్రేషియా ఫైళ్లను యుద్ధప్రాతిపదికన క్లియర్ చేయడమే కాకుండా 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా తీర ప్రాంత కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన ఘనత నిస్సందేహంగా కూటమి ప్రభుత్వానిదే!

**కరెంట్ అనాలిసిస్**

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

బి.నిర్మలాజ్యోతి, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# అర్హులైన ప్రతి ఒక్కరూ SIR ఓటు వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలి

**●రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం రాప పంచాయతీలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొంజుబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమైన కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న SIR (Special Intensive Revision) ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని తెలిపారు. రేపటితో ఈ ప్రత్యేక సవరణ ప్రక్రియ ముగియనున్నందున, ఎమ్యులేషన్ ఫారం తీసుకుని ఇంకా సమర్పించని వారు వెంటనే సంబంధిత బీఎల్ఓ (BLO) లేదా బీఎల్ఏ (BLA)లకు సమర్పించాలని, ఇప్పటివరకు ఫారం తీసుకోని అర్హులైన వారు కూడా ఆలస్యం చేయకుండా వెంటనే తీసుకుని అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాల్సిన వారు, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో సవరణలు చేయించుకోవాల్సిన వారు కూడా చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యత కూడా అని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అర్హులైన ఒక్క ఓటరు కూడా వెరిఫికేషన్‌కు దూరం కాకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా యువ ఓటర్లు, మహిళలు, గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను సరిచేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామస్థులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్‌కు సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ తమ అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న కిడారి శ్రావణ్ కుమార్, సంబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : ఎమ్మెల్యే తోయక



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని కురుపాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు పలు గ్రామాలకు చెందిన ప్రజలు తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఉన్న సమస్యలను వివరించిన గ్రామస్తుల విజ్ఞప్తిని ఎమ్మెల్యే శ్రద్ధగా విన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, బిజెపి నాయకులు నిమ్మక సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ప్రజాదర్బార్‌కి విశేష స్పందన : ఎం.వి ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం (చైతన్యరథం): వి.ఎం.ఆర్.డి.ఎ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కి విశేష స్పందన లభించింది. వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ ప్రజాదర్బార్‌లో పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే ప్రజా దర్బార్‌కి వచ్చే అర్జీల పరిష్కారానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కువ సార్లు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూడాలని సూచించారు. సోమవారం జరిగిన ప్రజా దర్బార్‌కి మొత్తం 14 వినతులు రాగా వాటిలో ప్లానింగ్ -10, ఎస్టేట్ -2, ఇతర విభాగాల సంబంధించి 2 చొప్పున వినతులు వచ్చాయి. కార్యక్రమంలో కార్యదర్శి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నరసన్నపేటలో రూ.4.33 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**●గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**●నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొస్తాం : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**



నరసన్నపేట (చైతన్యరథం): నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. పోలాకి మండలంలోని పలు గ్రామాల్లో రూ. 4. 33 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి బగ్గు అర్చన వారితో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గొల్లలవలస-డీపీఎన్ రహదారి బీటీ రోడ్డు, దీర్ఘాశి-గొల్లలవలస బీటీ రోడ్డు, కొల్లివలస-మబగాం సీసీ రోడ్లు, మబగాం - కాంచీపేట సీసీ రోడ్డు, హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్, జల్ జీవన్ మిషన్ కింద రక్షిత మంచినీటి పథకాలు ప్రారంభించగా, మబగాం కాలనీలో కొత్త నీటి పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం హెల్త్ క్లినిక్‌ను పరిశీలించిన మంత్రి, ఆభా కార్డుల జారీ, వైద్య సేవలు, ఫర్నిచర్ తదితర అంశాలపై జిల్లా వైద్యాధికారులను అడిగి తెలుసుకుని అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ...** గొల్లలవలస, దీర్ఘాశి, మబగాం గ్రామాల ప్రజలు తమకు, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ఎప్పటినుంచో చూపుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అవసరాలను గుర్తించి దశలవారీగా రోడ్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందన్నారు. పెన్షన్‌ను రూ. 4 వేలకు పెంచడం, తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఆర్థిక సాయం వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి నిరుపేదకు ఇల్లు, కొత్త పెన్షన్లు మంజూరు చేసే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని, పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే విధానాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు.

**ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ...** నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ప్రజలు కోరిన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీటి పథకాలు, ఆరోగ్య కేంద్రాలు, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి నిధులు తీసుకొస్తామని చెప్పారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మనుషుల ప్రాణాలంటే వైసీపీ నేతలకు లెక్కలేదు

**●కాశీబుగ్గ రోడ్డు ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి**

**● నిందితుడు ఎవరైనా చట్టం ముందు అందరూ సమానమే : ఎమ్మెల్యే ఎంజీఆర్**



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన అత్యంత విషాదకరమని, ఒక అమాయకుడు ప్రాణాలు కోల్పోయిన తర్వాత కూడా నిజాలను దాచిపెట్టే ప్రయత్నాలు జరిగాయనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఈ ఘటనలో బడుగు, బలహీన వర్గానికి చెందిన దానయ్య ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, బాధిత కుటుంబానికి న్యాయం జరగడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి ఎవరైనా సరే చట్టం ముందు అందరూ సమానమేనని, మాజీ మంత్రి కుటుంబ సభ్యుడైనా, సాధారణ పౌరుడైనా ఒకే న్యాయ ప్రమాణాలు అమలుకావాలని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత నిజాలను దాచిపెట్టడం, దర్యాప్తును తప్పుదోవ పట్టించడం, సాక్ష్యాలను ప్రభావితం చేయడం వంటి ఆరోపణలు నిజమైతే అవి క్షమించరాని నేరాలని ఎమ్మెల్యే అన్నారు. కేసును సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలు, శాస్త్రీయ సాక్ష్యాల ఆధారంగా పారదర్శకంగా విచారించి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులు కూడా చట్టానికి అతీతులు కారనే సందేశం ఈ కేసు ద్వారా సమాజానికి వెళ్లాలని అన్నారు. ఈ ప్రభుత్వం వ్యక్తులను కాదు, ఆధారాలను చూస్తుందని, హోదాలను కాదు, చట్టాన్ని అమలు చేస్తుందని పేర్కొంటూ, దర్యాప్తును ప్రభావితం చేసిన వారు ఎవరైనా వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మీడియా ముఖంగా తెలియజేశారు. త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో వెయ్యి కిలోలకుపైగా గంజాయి స్వాధీనం



ముంచింగిపుట్టు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లాలో అక్రమ గంజాయి రవాణా, సాగుపై జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ ఆదేశాల మేరకు పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ముంచింగిపుట్టు పోలీసులు కుజభంగి జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా.. భారీగా గంజాయి రవాణా చేస్తున్న ఒక బొలెరో పికప్ వాహనం పట్టుబడింది. ఒడిశాలోని మల్కన్గరి జిల్లా, చిత్రకొండ బ్లాక్ నుంచి వస్తున్న ఈ వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో 1,373.72 కిలోల గంజాయిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన దయానిధి ఖోరా అనే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొంతమంది నిందితులు పరారయ్యారు, వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# కూటమి ప్రభుత్వం ఇళ్ళు కట్టేదే కానీ కూల్చేది కాదు

- రైల్వే అధికారుల నోటీసులపై నిరసన దీక్ష చేస్తున్న స్థానిక నివసితులకు ఎంపీ కేశినేని భరోసా



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం, పాత రాజరాజేశ్వరి పేట 56వ డివిజన్) విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 56వ డివిజన్లోని పాత రాజరాజేశ్వరి పేటలో రైల్వే స్థలంలో నివాసం ఉంటున్నస్థానిక నివాసితులు నిరసన చేస్తున్న దీక్షా శిబిరం వద్దకు ఎంపీ కేశినేని శివనాథ్ నేరుగా వెళ్లి వారి సమస్యను తెలుసుకొని భరోసాని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.... పాత రాజరాజేశ్వరి పేట ప్రాంతం 56 వ డివిజన్లో గత 50 ఏళ్ల నుండి రైల్వే స్థలంలో నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు ఇది నిజంగా రైల్వే స్థలమైనప్పటికీ సొంత నిధులతో నిర్మించుకోవడం వల్ల దిగు మధ్యతరగతి కుటుంబాలన్నీ ఈ ప్రాంతంలో ఎక్కువగా నివాసం ఉంటారు అని ఎంపీ అన్నారు ఎప్పటికప్పుడు రైల్వే అధికారులు నోటీసులు ఇవ్వడం స్థానికంగా ఉండే నివాసితులు ఇబ్బందులు ఎదుర్కోవడం గడచిన సంవత్సరంలో కూడా ఇలా నోటీసులు ఇస్తే రైల్వే అధికారుల దృష్టికి వారి సమస్యను తీసుకువెళ్లి తాత్కాలికంగా నివారించామని అన్నారు మరోసారి రైల్వే అధికారులు నోటీసులు ఇవ్వడంతో నిరసన చేస్తున్న దీక్ష శిబిరం దగ్గరకు నేరుగా వచ్చి వారితో ప్రత్యక్షంగా మాట్లాడడం జరిగిందని తెలియజేశారు ప్రతి సంవత్సరం రైల్వే అధికారులు నోటీసులు ఇవ్వడం రాజకీయ నాయకులు వచ్చి తాత్కాలిక ఉపశమనం కలిగించడమే జరుగుతుందని ఈసారి శాశ్వత పరిష్కారం చూపించమని స్థానిక నివాసితులు ఎంపీ చిన్నిని కోరారు.

**శాశ్వత పరిష్కారానికి కృషి**

దీంతో స్పందించిన ఎంపీ చిన్ని తక్షణం ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి రైల్వే డిఆర్ఎం మరియు అధికారులు వియంసి అధికారులతో మాట్లాడి మొట్టమొదటిగా ఈ అంశంపై ఎలాంటి ఒత్తిడి చేయకుండా ఉండాలని అధికారులను కలిసి తెలియజేస్తారని వారికి భరోసానిచ్చారు అధికారులతో మాట్లాడిన అనంతరం అధికారులు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం కచ్చితంగా తీసుకువస్తారని స్థానిక నివాసితులకు ఎంపీ చిన్ని హామీ ఇచ్చారు గతంలో వరదల సమయంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ ప్రాంత పరిస్థితులు అవగాహన ఉంది కాబట్టి ఈ సమస్యను కూడా తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఎంపీ తెలియజేశారు కూటమి ప్రభుత్వం ఇళ్లు నిర్మాణం చేసే ప్రభుత్వమే కానీ కూల్చివేసే ప్రభుత్వం కాదని ఇది ప్రతి ఒకరు గుర్తుపెట్టుకోవాల్సిన విషయమని ఎంపీ అన్నారు.

# మాట ఇస్తే చేసి చూపిస్తా : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

- రూ.20 లక్షలు సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన నూతన తరగతి గదులు ప్రారంభం



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : తాను మాటలతో కాలక్షేపం చేసే మనిషిని కాదని, మాట ఇస్తే ఖచ్చితంగా చేసి చూపిస్తానని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. రూ. 20,00,000లు సిఎస్ఆర్ నిధులతో చేపట్టి మోరంపూడి స్పెషల్ మున్సిపల్ పాఠశాలలో ప్రారంభించిన 9,10వ తరగతి గదులు, రెస్ట్ రూమ్ అందుకు నిదర్శనమన్నారు. స్థానిక మోరంపూడి సిటీ స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక – ఉన్నత పాఠశాలలో ఏపీ పేపర్ మిల్లు సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన 9వ, 10వ తరగతి గదులు, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, బెంచీలు, బాలికల కోసం విశ్రాంతి గది (రెస్ట్ రూమ్) తదితర అభివృద్ధి పనులను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో మోరంపూడి ప్రాంతంలో పర్యటించినప్పుడు ప్రజలు, స్థానిక నాయకులు తనను కోరిన ప్రధాన డిమాండ్ 9వ, 10వ తరగతులను ఈ పాఠశాలలో ప్రారంభించాలని కోరారని గుర్తు చేశారు. 8వ తరగతి వరకు చదివిన పిల్లలు 9వ, 10వ తరగతుల కోసం మోరంపూడి దాటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడం వల్ల మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పిల్లలను ప్రతిరోజూ దూర ప్రాంతాలకు పంపడం తల్లిదండ్రులకు భారంగా మారిందని వివరించారు. ఈ సమస్యను పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో మాట ఇచ్చానని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈ పాఠశాలలో 9వ, 10వ తరగతులకు అనుమతులు తీసుకొచ్చామని గర్వంగా తెలిపారు. దీంతో స్థానిక విద్యార్థులు తమ ప్రాంతంలోనే ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం లభించిందన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే ప్రధానోపాధ్యాయులు కొత్త సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని, 9వ, 10వ తరగతులు ప్రారంభమైనా సరిపడా తరగతి గదులు లేవని చెప్పారని వివరించారు. ప్రభుత్వ నిధులు మంజూరు కావడానికి సమయం పడుతుందని భావించి, వెంటనే సామాజిక బాధ్యతతో ముందుకొచ్చే పరిశ్రమలను సంప్రదించామని చెప్పారు. తమ విజ్ఞప్తికి ఏపీ పేపర్ మిల్స్ యాజమాన్యం సానుకూలంగా స్పందించి తమ సిఎస్ఆర్ ద్వారా రూ. 20 లక్షలతో తరగతి గదులు, బెంచీలు, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నందుకు సంస్థ ప్రతినిధులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా బాలికల కోసం విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని కోరగా, కేవలం షెడ్ కాకుండా శాశ్వత కాంక్రీట్ స్లాబ్ నిర్మించి మరింత మెరుగైన వసతి కల్పించడం ఏపీ పేపర్ మిల్స్ సేవా దృక్పథానికి నిదర్శనమని ప్రశంసించారు. గతంలో ఐదేళ్ళ అధికారంలో ఉన్న వైకాపా ఈ పాఠశాల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించిన ఎమ్మెల్యే వాసు "నేను మాటలు చెప్పే నాయకుడిని కాదు... మాట ఇస్తే చేసి చూపించే నాయకుడిని" అని స్పష్టం చేశారు.

# గోదావరి డెల్టా రైతాంగానికి జీవనాడి కాటన్ బ్యారేజీ : ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): దవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నూతన గేట్ల ఏర్పాటు పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న పర్యటనకు హాజరయ్యేందుకు కొవ్వూరు నియోజకవర్గం నుంచి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ర్యాలీని, బయలుదేరిన బస్సులకు కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గోదావరి డెల్టా రైతాంగానికి జీవనాడిగా నిలిచిన సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి నూతన గేట్ల ఏర్పాటు చారిత్రాత్మకమైన కార్యక్రమమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది ఒక కీలక ఘట్టమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సాగునీటి వనరుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, AMC ఛైర్మన్ నదేళ్ల శ్రీరామ, జనసేన ఇన్‌ఛార్జ్ రామారావ్, పార్లమెంటు కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి అభిమానులు పాల్గొన్నారు.

# దెందులూరు నియోజకవర్గ సమగ్ర ప్రణాళికా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



దుగ్గిరాల (చైతన్యరథం): దెందులూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు పక్కా ప్రణాళికలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో నిత్య ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. పలువురు కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ముఖ్య ప్రణాళిక విభాగం అధికారిగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.శ్రీనివాస్ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నూతన సీపీఓకి అభినందనలు తెలుపుతూ.. దెందులూరు నియోజకవర్గ పరిధిలో జిల్లా ప్రణాళికా విభాగం తరఫున చేపట్టవలసిన పలు ముఖ్యమైన అభివృద్ధి పనులు, నిధుల మంజూరు ప్రక్రియ మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పలు కీలక సూచనలు చేశారు. నియోజకవర్గ ప్రగతికి ప్రణాళికా విభాగం నుండి పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి : టీడీపీ ఎస్టీ సెల్ కన్వీనర్ భూషణరావు

గుమ్మలక్ష్మీపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూడలేక వైసీపీ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని టీడీపీ నియోజకవర్గ ఎస్టీ సెల్ కన్వీనర్ మండంగి భూషణరావు అన్నారు. సోమవారం గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి గతంలో సొంత ఊర్లోనే అభివృద్ధి పనులు చేయలేకపోయారని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వ విప్ జగదీశ్వరి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇప్పటికే మారుమూల ప్రాంతాల్లోనే కొండలపై గ్రామాలకు రహదారులు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించడంతో అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకపోతున్నారని తెలిపారు. కొంతమంది వైకాపా నాయకులు మహిళా ఎమ్మెల్యేను చులకనగా మాట్లాడడం సరికాదన్నారు.

# సూర్య ఘర్‌ను సద్వినియోగం చేసుకోండి

- సూచించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): భారతదేశంలో మధ్యతరగతి, పేద కుటుంబాల కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక తూర్పు కార్యాలయంలో కూటమి నేతలతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం గురించి అర్హులైనక్కు అవగాహన కల్పించాలని సూచించారు ఈ పథకం ద్వారా దేశంలో ఇప్పటికే 44 లక్షలకు పైగా గృహాల్లో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ విజయవంతంగా ఏర్పాటైందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ లభిస్తుందన్నారు. సోలార్ ప్యానెల్స్ తయారు చేసిన విద్యుత్వినియోగం కంటే ఎక్కువగా ఉంటే, ఆ మిగిలిన కరెంట్‌ను గ్రిడ్‌కు అమ్మి నెట్ మీటరింగ్ ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చని తెలిపారు. 3 కిలోవాట్ల వరకు సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు గరిష్ఠంగా ?78 వేల వరకు ప్రత్యక్ష సబ్సిడీ అందిస్తోందని చెప్పారు. పూచీకత్తు (Collateral) లేని తక్కువ వడ్డీ రుణ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు.

**చివరి తేదీ.. మిస్ కాకండి**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమం నేటితో ముగియనుందని, అర్హులైన ఓటర్లు మిస్ కావద్దని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని చెప్పారు. కూటమి నాయకులు అందుబాటులో ఉండి సహకారం అందిస్తారని అన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుల కార్యాలయంలో 28వ డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొర్రెల మణికంఠకు రూ.43,599, ఎండ ఈశ్వరరావుకు రూ.1,40,610, కొల్ల మల్లికార్జునరావుకు రూ.30,786, రెడ్డి సాయి సాత్విక్‌కు రూ.71,332 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమ మాట్లాడుతూ... పేదరికం కారణంగా వైద్య చికిత్సలకు ఎవరూ దూరం కాకూడదన్న సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహాయనిధిని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రాణాపాయ స్థితుల్లో, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ నిజమైన ఆపద్బాంధవుడిగా నిలుస్తోందన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, దరఖాస్తు నుంచి చెక్కు అందే వరకు ఎమ్మెల్యే కార్యాలయం నిరంతరం సహకారం అందిస్తోందన్నారు. ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ, ప్రతి సమస్యకు పరిష్కారం చూపించడమే తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల గడపకు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలకు అవసరమైన ప్రతి విషయంలో అండగా నిలుస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# శివశక్తి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు

**●ప్రభుత్వ చీఫ్ విప్ జీవి జన్మదినం సందర్భంగా నేత్ర పరీక్షలు**

వినుకొండ (చైతన్యరథం): ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు జన్మదినం సందర్భంగా పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, శివశక్తి ఫౌండేషన్ సౌజన్యంతో వినుకొండ నియోజకవర్గంలోని వినుకొండ పట్టణంలోని బొల్లాపల్లి, నూజెండ్ల, ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ మేనేజర్ ఫణికుమార్ సోమవారం ప్రకటన ద్వారా తెలిపారు. చీఫ్ విప్ జీవి పుట్టినరోజు సందర్భంగా, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి ఆదేశాల మేరకు నూజెండ్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద, బొల్లాపల్లి ఓల్డ్ హర్షిని స్కూల్, వెలుగు ఆఫీస్ సమీపంలో, వినుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరాలను ఏర్పాటు చేయటం జరిగింది. శిబిరాల్లో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మరియు శస్త్ర చికిత్సలు, శంకర కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించడం చేయించడం జరుగుతుంది. అనుభవ యజ్ఞులైన వైద్యులచే కంటిచూపు పరీక్షించడం, శుక్లాలు ఉన్నవారిని గుర్తించి ఉచిత ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆయా మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ ఫణి కుమార్ కోరారు.

# అర్జీల పరిష్కారంలో 6వ స్థానంలో గన్నవరం

గన్నవరం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రభుత్వానికి వచ్చిన అర్జీల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా ఆరో స్థానంలో నిలిచింది. పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి ఐ.వి. ఆర్.ఎస్ కాల్స్ ద్వారా ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం సేకరించింది. ఈ ఫీడ్బ్యాక్ ద్వారా వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి నియోజకవర్గాల వారీగా ర్యాంకింగ్ ఇచ్చారు. ఈ మేరకు వచ్చిన ఫలితాలను చూస్తే ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నేతృత్వంలో గన్నవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు అర్జీల పరిష్కారంలో ముందంజలో ఉన్నారు. అర్జీల పరిష్కారంలో ఐదు అంశాలలో ప్రజల నుండి ఫీడ్బ్యాక్ ను ప్రభుత్వం సేకరించగా 3.52 శాతం గన్నవరం నియోజకవర్గ ప్రజల నుండి సంతృప్తి వ్యక్తం అయింది. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆరవస్థానం సాధించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాడీ షేమింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

గుంటూరు (చైతన్యరథం): సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, డిప్యూటీ స్పీకర్ రఘురామ రామకృష్ణమ రాజు, ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీద అసభ్య పదజాలతో దూషించిన అద్దంకి శివాజీ అనే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ నేతలు, నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు పి.సాంబశివరావు (పి.శివ), షేక్ శంషున్నిసా మాట్లాడుతూ.... గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి పై సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు హద్దులు దాటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, ముఖ్యంగా మహిళా ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని బాడీ షేమింగ్ చేయడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం, బూతులు తిట్టడం వంటి చర్యలు అత్యంత ఖండనీయమన్నారు.

# ఎయిర్‌పోర్టు టెండర్‌లో నా ప్రమేయం నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

**●ప్రభుత్వానికి, టీడీపీకి వ్యతిరేకంగా మాట్లాడలేదు: యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వం లేదా తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా కాదని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల ఆవేదనను మాత్రమే వ్యక్తం చేశానని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. తన వ్యాఖ్యలను వక్రీకరించి కొందరు యూట్యూబ్ ఛానళ్లు, సాక్షి మీడియా తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. సోమవారం విజయవాడ తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు టెండర్ వ్యవహారంలో తన మనిషికి కాంట్రాక్ట్ ఇప్పించాలని ప్రయత్నించానంటూ సాక్షి పత్రిక, అనుబంధ మాధ్యమాలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని ఖండించారు. తాను ఏ కంపెనీకి టెండర్ ఇప్పించాలని ఒత్తిడి తెచ్చానని లేదా సిఫార్సు చేశానని నిరూపిస్తే ఐదు నిమిషాల్లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బహిరంగ సవాల్ విసిరారు. ఎయిర్‌పోర్టు అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్‌గా రెండు సంవత్సరాల తర్వాత జరిగిన సమావేశానికి హాజరయ్యానని, ఆ సమావేశంలోనే మిగిలిన పనులకు టెండర్ ఇవ్వడం, వ్యయం పెరగడం వంటి అంశాలు చర్చకు వచ్చాయని చెప్పారు. విజయవాడ, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు కూడా దీనిపై ప్రశ్నలు అడిగారని, ప్రజాధనం ఖర్చు అవుతున్నప్పుడు ప్రజాప్రతినిధిగా వివరాలు అడగడం తన బాధ్యతేనని అన్నారు. దీనిని ప్రభుత్వం వ్యతిరేక వ్యాఖ్యలుగా చిత్రీకరించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే చెబుతానని, డొంకతిరుగుడు రాజకీయాలు తనకు తెలియవని స్పష్టం చేశారు.

# టిడ్కో గృహాలను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట (చైతన్యరథం): టిడ్కో గృహాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్, కౌన్సిలర్లు, టిడ్కో అధికారులు, మున్సిపల్ అధికారులు మరియు లబ్ధిదారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిడ్కో గృహాలను సందర్శించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గృహాల వద్ద ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్న సీసీ రోడ్లు, పెయింటింగ్, ప్లంబింగ్, విద్యుత్ పనులు, ఎర్త్ వర్క్స్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి, పనులను నాణ్యతతో మరియు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... 2026 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రతి అర్హ కుటుంబానికి త్వరలోనే వారి సొంత ఇంటి కల నెరవేరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లపై ఎన్నో హామీలు ఇచ్చినా, పనులు మాత్రం ముందుకు సాగలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తమలో కొత్త ఆశలు చిగురించాయని, ఇళ్ల పంపిణీపై పూర్తి విశ్వాసం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, గత ప్రభుత్వ కాలంలో తమ రిజిస్ట్రేషన్ పత్రాలపై మాజీ ముఖ్యమంత్రి చిత్రాలను ముద్రించడం సరికాదని పేర్కొంటూ, ఆ చిత్రాలను తొలగించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొత్త రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేయాలని ఎమ్మెల్యేని కోరారు. తమ విజ్ఞప్తిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

# గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు అనువైన స్థలం గుర్తించండి

**●ఆటోనగర్‌లో పేరుకుపోయిన చెత్తని 10 రోజుల్లో తొలగించండి**

**●అధికారులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ఆదేశాలు**



విజయవాడ (చైతన్యరథం): ఆటో నగర్ ప్రాంతంలో 'చెత్త సేకరణ, బదిలీ కేంద్రం' (గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్) ఏర్పాటుకు అనువైన ఖాళీ స్థలాన్ని గుర్తించాలని ఏపీఐఐసీ, ఐఏఎల్ఏ అధికారులను స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆదేశించారు. ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన సమగ్ర లేఅవుట్ ప్లాన్, ఇంజనీరింగ్ డిజైన్, అంచనా వ్యయం, ఇతర ప్రాజెక్ట్ పత్రాల తయారీకి సాంకేతిక సహాయం కోరుతూ ఏపీఐఐసీ సంస్థ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌కు ప్రతిపాదన పంపాలని చెప్పారు. విజయవాడ ఆటోనగర్ లోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంలో మున్సిపల్ ఘన వ్యర్థాల నిర్వహణపై సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోనగర్‌లో పేరుకుపోయిన చెత్త తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని చైర్మన్ పట్టాభిరామ్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిపాదిత గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ తాత్కాలిక సేకరణ, చెత్త వేర్వేరుగా విభజించే కేంద్రంగా పనిచేస్తుంది. ఇక్కడ సేకరించిన చెత్తను కాంపాక్టర్ల ద్వారా జిందాల్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలిస్తారు. ఈ అత్యాధునిక బదిలీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన లేఅవుట్, ప్రణాళిక, డిజైన్, సాంకేతిక అంశాల రూపకల్పనలో సహాయపడేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ఇంజనీరింగ్ బృందాన్ని పంపిస్తుందని చైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. ప్రధానంగా ఈ సమావేశంలో మున్సిపల్ ఘన వ్యర్థాల సమర్థవంత నిర్వహణ, చెత్త పారవేత, చుట్టుపక్కల పట్టణ స్థానిక సంస్థలు, ఐఏఎల్ఏ ప్రాంతాలలో ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాల రవాణా సౌకర్యం తదితర అంశాలను సమీక్షించారు. పరిసర ప్రాంతాలలోని స్థానిక సంస్థల ద్వారా ఉత్పత్తి అయ్యే మున్సిపల్ ఘన వ్యర్థాల (solid waste) రోజువారీ పరిమాణం, ఆటో నగర్ వద్ద పేరుకుపోయిన చెత్తకు సంబంధించిన వివరాలను చైర్మన్ పట్టాభిరామ్ ఐఏఎల్ఏ కమిషనర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఆటో నగర్ పరిధిలో ప్రస్తుతం అమలులో ఉన్న అంతర్గత చెత్త సేకరణ విధానం గురించి ఐఏఎల్ఏ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు.

తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్, తమ మున్సిపల్ పరిధిలో రోజుకు సుమారు 110 మెట్రిక్ టన్నుల (ఎంటీ) చెత్త ఉత్పత్తి అవుతోందని తెలిపారు. గుంటూరులోని జిందాల్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ మెయింట్ నెన్స్ నిమిత్తం తాత్కాలికంగా మూసివేసినందున మున్సిపల్ ఘన వ్యర్థాల తరలింపు నిలిచిపోయి, దాదాపు 2,000 మెట్రిక్ టన్నుల చెత్త ఆటోనగర్‌లో పేరుకుపోయిందని తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ తెలిపారు. కాంపాక్టర్ నిర్వహణ బృందం ఇన్‌ఛార్జ్ రామ్మోహన్, తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్‌లు పేరుకుపోయిన చెత్త తొలగింపునకు సంబంధించి ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని చైర్మన్ పట్టాభిరామ్ ఆదేశించారు. అలాగే, అవసరమైన సిబ్బంది, యంత్రాలు, రవాణా ఏర్పాట్లను సమకూర్చుకుని, పేరుకుపోయిన చెత్తను పది రోజులలోపు, అంటే ఈ నెల 23 లోపు పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆటోనగర్ ఐఏఎల్ఏ కమిషనర్ బాబ్జీ, తమ పరిధిలో రోజుకు సుమారు 15 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని చైర్మన్ పట్టాభిరామ్‌కు తెలిపారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (ఏఎంఓహెచ్), సంబంధిత నిర్వహణ ప్రాంతంలో రోజుకు సుమారు 130 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందన్నారు.

# శాస్త్రీయదృక్పథం పెంపొందించడమే లక్ష్యం

## విద్యార్థుల సైన్స్ యాత్రకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శ్రీకారం



వింజమూరు (చైతన్యరథం): డాక్టర్ జి. విజయ్ కుమార్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా విద్యార్థుల సైన్స్ యాత్ర వింజమూరు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. విద్యార్థుల సైన్స్ యాత్ర బస్సుకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా తత్వం మరియు సైన్స్ విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి సైన్స్ యాత్రలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పాఠ్యపుస్తకాలలో చదివే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించేలా విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సైన్స్ యాత్రలో భాగంగా విద్యార్థులు ముందుగా జిల్లా సైన్స్ సెంటర్ ను సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు మరియు విజ్ఞాన ప్రదర్శనలను పరిశీలించి శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకోనున్నారు. అనంతరం జిల్లా మ్యూజియంను సందర్శించి చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన విశేషాలను తెలుసుకుంటారు. తర్వాత సర్ సి.వి. రామన్ సైన్స్ సెంటర్ కు వెళ్లి ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆవిష్కరణలు వివిధ సైన్స్ అంశాలపై అవగాహన పెంపొందించుకొని సాయంత్రం తిరిగి వింజమూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు డాక్టర్ జి. విజయ్ కుమార్ మెమోరియల్ ట్రస్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తాం : ఎమ్మెల్యే జయసూర్య



పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల వెన్నంటి వుంటుందని.. వారికి అన్నిరకాలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. అనంతరం మల్యాల గ్రామంలో నక్కల మద్దిలేటికి రూ.9,45,393, నాగిరెడ్డికి రూ.81,964 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, బాల మద్దయ్య, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు టీడీపీ కొండంత అండ

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి వెల్లడి



గిద్దలూరు రోడ్డు ప్రమాదంలో మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అందజేశారు. బేస్తవారిపేట మండలం, అక్కపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొమ్మ రంగమ్మ ఇటీవల జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె పార్టీ సభ్యత్వం తీసుకున్నందున, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయల) ప్రమాద భీమా నగదు మంజూరైంది. ఈ భీమా నగదు చెక్కును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మృతురాలి భర్త అయినటువంటి కొమ్మ పెద్ద సైదయ్యకి స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ ఈ సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారని, ప్రమాదవశాత్తు ఏ కార్యకర్త అయినా మరణిస్తే, వారి కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడకుండా కొండంత అండగా నిలవడమే ఈ సంక్షేమ నిధి ముఖ్య ఉద్దేశమన్నారు. కొమ్మ రంగమ్మ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని, భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్‌కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సొరెడ్డి మోహన్ రెడ్డీ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్కపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఎట్టకేలకు కొత్త జిల్లా సమీక్షా మండలి సమావేశం

మార్కాపురం (చైతన్యరథం): జిల్లా సమీక్షా మండలి (డీఆర్సీ) సమావేశానికి ముహూర్తం కుదిరింది. తాజాగా నిర్వహించనున్న డీఆర్సీ సమావేశం ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక నాల్గోసారి. వాస్తవానికి ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఈ సమావేశాన్ని నిర్వహించాలి. జిల్లా స్థాయిలో కీలక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కారం చూపే ప్రయత్నం చేయాలి. అయితే ఈ విడత కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలో డీఆర్సీ సమావేశాలు సక్రమంగా జరగడం లేదు. తొలి సమావేశం 2024 నవంబరు మొదటి వారంలో, రెండో సమావేశాన్ని 2025 మేలో, మూడోసారి 2025 నవంబరు 5న నిర్వహించారు.

ఆ తర్వాత డీఆర్సీ ఊసే లేకుండాపోయింది. మరోవైపు గత డిసెంబరు 31న జిల్లాల పునర్విభజన జరిగి కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటుతోపాటు ప్రకాశంలో ఇతర ప్రాంతాలు కలిశాయి. అలాంటి సమ యంలో కీలకమైన డీఆర్సీ నిర్వహణ అత్యంత అవసరం కాగా అందుకు బాధ్యులైన కీలక ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పరిస్థితి లేదు.

### రెండేళ్ల పాలన వేడుకలతో ఆలస్యం

ఆ పరిస్థితిపై ప్రచురించిన కథనం ఇటు ప్రజాప్రతినిధుల్లోనే, అటు అధికారవర్గాల్లోనూ విస్తృత చర్చకు దారితీసింది. దీంతో మరుసటి వారంలో డీఆర్సీ ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేశారు. ఆ సమయంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ, జిల్లా స్థాయిలో వేడుకలు జరుగుతున్నాయి. మంత్రులు తమ ప్రాంతాలతోపాటు ఇతర జిల్లాల్లో బాధ్యతలు ఉన్నచోట హాజరుకావడంతో డీఆర్సీకి ముహూర్తం కుదరలేదు. ఆతర్వాత నిర్వహించే ప్రయత్నం చేసినా గత నెలాఖరులో సీఎం చంద్రబాబునాయుడు ఉమ్మడి జిల్లాలోని గిద్దలూరు నియోజకవర్గ పర్యటనకు వచ్చారు. మరోవైపు ఓటర్ల జాబితా సవరణ(సర్) జరుగుతూ కీలక అధికారులు అందులో నిమగ్నమై ఉన్నారు. అలా డీఆర్సీ సమావేశం నిర్వహించాలని భావించిన అనంతరం దాదాపు నెలరోజులు పరిస్థితి అనుకూలించక ఆలస్యమైంది. కాగా ఈనెల 14తో సర్ ముగుస్తుంది. దీంతో 15న డీఆర్సీ నిర్వహించాలని వారం క్రితం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డిలు చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

### నివేదికలు సిద్ధం

ఈసారి డీఆర్సీ సమావే శానికి ఎనిమిది కీలక శాఖలకు సంబంధించిన మొత్తం 17 అంశాలను అజెండాగా నిర్ణయించారు. అందులో తాగునీరు. వ్యవసాయ అనుబంధ శాఖలు, పంచాయతీరాజ్, విద్యుత్, డ్వామా, జలవనరుల శాఖ, హైవే, రెవెన్యూ శాఖలకు చెందిన అంశాలు ఉన్నాయి. ఆ మేరకు రెండు జిల్లాలకు విడివిడిగా అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

### విడివిడిగా అయితేనే చర్చకు అవకాశం

డీఆర్సీ సమావేశం ఏర్పాటుకు జిల్లా అధికారులకు ఇన్‌చార్జి మంత్రి అనం ఆదేశాలు జారీ చేశారు. అయితే రెండు జిల్లాలకు విడివిడిగా జరపాల్సిన ఈ సమావేశాన్ని అందుకు విరుద్ధంగా కలిపి ఒంగోలులోనే ఏర్పాటు చేశారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా సమావేశాన్ని అక్కడ నిర్వహించడం ద్వారా ఆ జిల్లాలో తొలి కీలక సమావేశం అవుతుంది. అదేసమయంలో కొత్త జిల్లా ఏర్పాటు తర్వాత అక్కడ సౌకర్యాలు, ఇతర కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి తగు చర్యలకు అవకాశం ఉండేది. అందుకుభిన్నంగా ఒంగోలులోనే నిర్వహించనుండటంతో ఇటు ప్రకాశం, అటు మార్కాపురం ఏ ఒక్క జిల్లాకు సంబంధించిన అంశాలపైనా వివరంగా చర్చించే అవకాశం పెద్దగా ఉండకపోవడమే కాక ఒక జిల్లా అంశాలపై చర్చ సమయంలో ఇంకొక జిల్లావారు మౌనంగా ఉండాల్సి వస్తుంది. అంతేకాక మార్కాపురం జిల్లాకు చెందిన కీలక అధికారులు అనేకమంది ఈ సమావేశం కోసం ఒంగోలుకు రావాల్సి వస్తుంది. దానికి బదులు ఇన్‌చార్జి మంత్రి ఒక్కరు మార్కాపురం వెళ్లి ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తే బాగుంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### నేతివారిపాలెంలో విగ్రహావిష్కరణలు

డీఆర్సీ సమావేశం అనంతరం అదేరోజు సాయంత్రం కొండపి మండలం నేతివారిపాలెంలో జరిగే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రులు హాజరుకానున్నారు. ఆ గ్రామంలో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలను స్థానిక టీడీపీ నాయకులు ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఉమ్మడి జిల్లా కీల ప్రజాప్రతినిధులు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతోపాటు పలువురు ఇతర చైర్మన్లు 15వ తేదీ సాయంత్రం ఆ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# అంకితభావంతో పనిచేయాలి

## తిరుపతిలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ సమన్వయ సమావేశం



రాజంపేట (చైతన్యరథం): తిరుపతిలోని ఫార్చ్యూన్ హోటల్ వేదికగా రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల టీడీపీ కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, ఇంచార్జీలు ముక్కా రూపానందరెడ్డి, జగన్ మోహన్ రాజు, చల్లా బాబు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, స్థానిక పరిస్థితులు, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యకర్తలు వినిపించిన ప్రతి అంశాన్ని ఓర్పుగా ఆలకించిన నాయకులు, వాటిని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేర్చడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్లడం, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయడం, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై కీలక సూచనలు చేశారు. "కార్యకర్తే పార్టీకి వెన్నెముక... కార్యకర్తల సంక్షేమం, గౌరవం, పార్టీ బలోపేతమే మా లక్ష్యం" అనే సందేశంతో సమావేశం విజయవంతంగా ముగిసింది. తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



# ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహకారం అందిస్తాం

### మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధుల హామీ

బనగానపల్లె (చైతన్యరథం): ఆర్యవైశ్యుల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. బనగానపల్లెలోని జీఎస్ఎప్ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు టంగుటూరు శ్రీనయ్య, కార్యదర్శి శ్రీరామ వెంకట సుబ్రమ ణ్యం, ట్రెజరర్‌గా వంకదారివేణుగోపాల్, ఇతర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారో త్సవానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, బీసీ ఇందిరమ్మ దంపతులకు, టీజీ వెంకటేశ్ గుప్తాకు టంగుటూరు శ్రీనయ్య ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఇల్లూ రు లక్ష్మయ్య టంగుటూరు శ్రీనయ్య, ఇతర కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి బీసీ మా ట్లాడుతూ బనగానపల్లె పట్టణం, గ్రామాల్లోని ఆర్యవైశ్యులు తనను ఆశీర్వ దించారన్నారు. ఆర్యవైశ్యులకు చేయూతనం దించా మన్నారు. టీడీపీలో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలి పారు. టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు బ్యాంకులు లేనప్పుడు పూర్వం బ్యాంకర్లుగా పనిచేసి వేలామందికి ప్రజలకు అప్పులు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడినట్లు తెలిపారు. ఆర్యవైశ్యులు తమ ఉనికిని కాపాడుకోవాలన్నారు. సమస్య వచ్చినప్పుడు కలసికట్టుగా ఉండాలన్నారు. 33శాతం మహిళా రిజర్వేషన్లు వస్తే ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి బీసీని కోరారు. సీఎంచంద్రబాబు కూడా ఆర్యవైశ్యులకు అండగా ఉన్నారన్నారు. దివంగత పెండేకంటి వెంకట సుబ్బయ్య అందించిన సేవలను ,ఆయనకున్న లౌక్యాన్ని టీజీ వెంకటేశ్ స్మరించుకున్నారు. టంగుటూరు శ్రీనయ్య మాట్లాడుతూ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, టీజీ వెంకటేశ్ కృషి వల్లనే జిల్లా పదవి వచ్చిందన్నారు. ఈపదవికి న్యాయంచేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు బీసీ ఇందిరమ్మ, జిల్లా కార్యదర్శి శ్రీరామవెంకటసుబ్రమణ్యం, జిల్లా ట్రెజరర్ వంకదారి వేణుగోపాల్, పెండేకంటి కిరణ్‌కుమార్, గుండా సుప్రజ, బండారు లలితతో పాటు పట్టణంలోని ఆర్యవైశ్యులు, జిల్లాలోని నలుమూలలనుంచి ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.





కడపలో నూతనంగా నిర్మించబోతున్న కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం పనులను పరిశీలించిన కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ అమలులో విశ్వసనీయత పెరగాలి

అవుకు (చైతన్యరథం): ప్రత్యేక సమగ్ర సవరణను వందశాతం పూర్తి చేయాలని బనగానపల్లె ఆర్‌డీవో నరేంద్రనాథ్‌రెడ్డి ఆదేశించారు. రామాపురం గ్రామం సచివాలయలో బీఎల్‌వోల పనితీరును తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో విశ్వసీయతను పెంచాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం సర్‌ను నిర్వహిస్తోందని, 14వ తేదీతో గడువు ముగియనుందన్నారు. బీఎల్‌వోలు నిర్లక్ష్యం వీడి ఫారాల సేకరణ వేగవంతం చేయాలన్నారు. ఓటర్ల నుంచి వచ్చిన ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని ఓటర్లకు సూచించారు. పీడీవో శ్రీనివాసులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

### 87 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి

**కొలిమిగుండ్ల:** ఈ నెల 14లోపు ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆర్‌డీవో నరేంద్రనాథ్ రెడ్డి సూచించారు. ఆదివారం అంకిరెడ్డిపల్లె, కనకాద్రిపల్లె, ఇటిక్యాల, కొలిమిగుండ్ల గ్రామాల్లో పరిశీలించారు. బీఎల్‌వోలతో మాట్లాడుతూ నిర్ణీత సమయంలోపు తప్పనిసరిగా పూర్తి చేయాల్సిందేనని, రెవెన్యూ డివిజన్ పరిధిలో 94శాతం ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ పూర్తి చేశామని, 87శాతం డిజిటలైజేషన్ కూడా పూర్తయిందన్నారు. తహసీల్దార్ షఫీ, విఆర్‌ఓలు ప్రసాద్ రెడ్డి, భార్గవి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: సర్ సర్వేలో నిర్లక్ష్యం వీడి పనిచేయాలని తహసీల్దారు ప్రసాద్‌బాబు సూచించారు. ఆదివారం మాయలూరు, తుడుమలదిన్నె, పెద్దయమ్మనూరు, సర్వాయిపల్లె గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. మండలంలో 92.10 శాతం పూర్తయిందని, 23,184 మంది ఓటర్లు ఉండగా ఇప్పటి వరకూ 20,309 ఓటర్లను డిజిటలైజేషన్ చేశామన్నారు. 14 నాటికి వంద శాతం పూర్తి చేస్తామన్నారు. అలాగే 1,044 ఓటర్ల డబుల్ ఎంట్రీలు, శాశ్వతంగా ఊరి విడిచి వెళ్లిన వారు, మరణించిన వారు ఉన్నారన్నారు. వీఆర్వోలు వెంకటలక్ష్మీ, దాదా సాహేబ్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు (చైతన్యరథం): పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి'ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారని "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనీ అర్జీలు అందించారు



ప్రవాసాంధ్ర
NRI TDP
చైతన్యరథం

# గల్ఫ్ పేదల క్యాన్సర్ చికిత్సకు సహకరించాలి

## ఎమ్మెల్యే బాలకృష్ణకు ఎన్నారై జగదీశ్వరి చేతన విజ్ఞప్తి



**హిందూపురం (చైతన్యరథం):** గల్ఫ్ దేశాల్లో పనిచేస్తూ క్యాన్సర్ బారిన పడి స్వదేశానికి తిరిగి వచ్చే పేద ప్రవాసాంధ్ర కార్మికులకు వైద్య చికిత్స అందించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని బసవతారకం మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు, శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణను ప్రవాసాంధ్ర ప్రముఖురాలు జగదీశ్వరి చేతన కోరారు. తెలుగు సంఘం (సాటా) సెంట్రల్ నాయకురాలు అయిన ఆమె హిందుపూరంలో బాలకృష్ణను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్ బారిన పడి పని చేయలేని నిస్సహాయ స్థితిలో ఉద్యోగాలు వదులుకుని స్వదేశానికి తిరిగి వచ్చి చికిత్సకు అవసరమైన డబ్బును సమకూర్చుకోలేక పేద కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. క్యాన్సర్ చికిత్స ప్రయత్నంలో కుటుంబాలు ఆర్థికంగా దివాలా తీస్తున్న విషయాన్ని వివరించారు. పేద గల్ఫ్ కార్మికులకు ఈ విషయంలో ప్రత్యేక రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సౌదీ అరేబియాలోని రియాద్ నగరంలో నివాసముంటున్న చేతన 'సాటా' సెంట్రల్ ప్రవాసాంధ్ర సంఘం ద్వారా వివిధ సేవా, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు జనసేనలో కూడా క్రియాశీలక పాత్ర వహిస్తున్నారు.

## అంతర్జాతీయ జాగ్రఫీ బీ పోటీల్లో

# 'జై' కేతనం



### ప్రపంచ వేదికపై తెలుగు ఖ్యాతి చాటిన ఘంటసాల బాలుడు జై వేమూరి

### థాయ్‌లాండ్ పోటీల్లో ఏకంగా 12 పతకాలు కైవసం

**ఘంటసాల (చైతన్యరథం):** కృష్ణా జిల్లా ఘంటసాల గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాల మేధావి జై వేమూరి అంతర్జాతీయ వేదికపై సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇటీవల థాయ్‌లాండ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ భూగోళశాస్త్ర (Geography Bee) పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి, తెలుగువారి కీర్తిపతాకాన్ని ఎగురవేశాడు. అమెరికాలో జన్మించి, పెరిగిన జై... చిన్నతనం నుంచే చదువుతో పాటు పలు పోటీల్లో తనదైన ముద్ర వేస్తూ వస్తున్నాడు.

**పతకాల పంట.. ప్రపంచ స్థాయిలో ద్వితీయ స్థానం**

థాయ్‌లాండ్‌లో జరిగిన ప్రతిష్టాత్మక పోటీల్లో జై వేమూరి



ఏకంగా 12 పతకాలను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇందులో 2 బంగారు, 3 వెండి, 7 కాంస్య పతకాలు ఉండటం విశేషం. వీటితో పాటు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ జియోగ్రఫీ బీ (International Geography Bee) పోటీలో ప్రపంచ స్థాయిలో ద్వితీయ స్థానాన్ని (సెకండ్ ర్యాంక్) కైవసం చేసుకుని అరుదైన మైలురాయిని అధిగమించాడు.

**ఆదర్శప్రాయమైన కుటుంబం**

జై తల్లిదండ్రులు డాక్టర్ ప్రవీణ్ వేమూరి, డాక్టర్ దీప్తి వేమూరి ప్రస్తుతం అమెరికాలో వైద్యులుగా స్థిరపడి సేవలందిస్తున్నారు. విద్యా, వృత్తి రంగాల్లో ఉన్నత స్థానాల్లో రాణిస్తూ తమ కుమారు డిని అంతర్జాతీయ స్థాయి విజేతగా తీర్చిదిద్దిన ఈ దంపతులు ప్రవాస తెలుగు కుటుంబాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

**సొంత ఊరిలో హర్షాతిరేకాలు**

జై సాధించిన ఈ అద్భుత విజయంపై ఘంటసాల గ్రామస్తులు, బంధువులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంత చిన్న వయసులోనే ప్రపంచ వేదికపై సొంత ఊరి పేరు నిలబెట్టిన జై వేమూరిని గ్రామ పెద్దలు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పురస్కారాలు అందుకుని భారతదేశానికి, తెలుగు సమాజానికి మరింత గర్వకారణంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.



## గ్లోబల్ వేదికపై మెరిసిన

# తెలుగు అమ్మాయి

### 9 ఏళ్లకే కోడింగ్.. 12 ఏళ్లకే ఏఐ స్టార్టప్

### తండ్రి కోసం 'వోగ్జా'ను ఆవిష్కరించిన మానా జంపాల

**సాధారణంగా ఏదైనా సమస్య వస్తే చాలా మంది దాని నుంచి తప్పించుకోవాలని చూస్తారు. కానీ కొందరు మాత్రం ఆ సమస్యకు మూలాన్ని వెతికి పరిష్కారం కనుగొనే వరకు విశ్రమించరు. ఈ రెండో కోవకు చెందినదే మానా జంపాల. కెనడాలోని బ్రిటీష్ కొలంబియా కెలోనా నగరంలో నివసిస్తున్న ఈ 12 ఏళ్ల బాలిక చిన్న వయసులోనే ఒక కృత్రిమ మేధస్సు (ఏఐ) స్టార్టప్ స్థాపించి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. భారతీయ (తెలుగు) కుటుంబ నేపథ్యం ఉన్న మానా కెనడాలోనే పుట్టి పెరిగింది. చిన్న వయసులోనే ఈమె సాధించిన విజయం నేటి ఆధునిక యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.**

**కెలోనా (కెనడా):** మానా జంపాల తండ్రి ఒక చిన్న వ్యాపారం నిర్వహిస్తున్నారు. అందులో తక్కువ మంది సిబ్బంది ఉండటం వల్ల కస్టమర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ అన్నింటినీ స్వీకరించడం వారికి కష్టంగా మారేది. చాలా వరకు కస్టమర్ కాల్స్ మిస్ అయిపోతుండటాన్ని మానా గమనించింది. వ్యాపారంలో ఒక కాల్ మిస్ అవ్వడం అంటే కస్టమర్‌ను, తద్వారా ఆదాయాన్ని కోల్పోవడమేనని గ్రహించిన ఆమె దీనికి ఎలాగైనా సాంకేతిక పరిష్కారం కనుగొనాలనుకుంది. ఆ ఆలోచన నుంచి పుట్టిందే 'వోగ్జా' (Voxa) అనే ఏఐ ఆధారిత వర్చువల్ రిసెప్షనిస్ట్ సాఫ్ట్‌వేర్.

మానాకు 9 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచే ఏఐ టెక్నాలజీపై విపరీతమైన ఆసక్తి ఉండేది. ఆ వయసులోనే స్క్రాచ్ (Scratch) కోడింగ్ క్యాంపుల్లో పాల్గొని, పైథాన్ (Python) వంటి క్లిష్టమైన కంప్యూటర్ లాంగ్వేజ్‌లను నేర్చుకుంది. ప్రస్తుతం చదువుకుంటూనే కోడింగ్, సైన్స్ పోటీలపై దృష్టి సారిస్తోంది.

2025 నవంబరులో ఆమె 'వోగ్జా' ఏఐ రిసెప్షనిస్ట్‌ను విజయవంతంగా అభివృద్ధి చేసింది. మొదట్లో ChatGPT వంటి ఏఐ సాధనాల సాయంతో చిన్న చిన్న కోడింగ్ భాగాలను పరీక్షించుకుంటూ... ప్రస్తుతం తన సొంత కస్టమ్ బ్యాకెండ్‌తో ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది.

**'వోగ్జా' (Voxa) చేసే పనులు ఇవే**

ఈ ఏఐ రిసెప్షనిస్ట్ చిన్న వ్యాపారాలకు 24/7 అందుబాటులో ఉంటుంది. వినియోగదారుల కాల్స్‌కు స్వయంగా సమాధానాలు ఇస్తుంది. కస్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా అపాయింట్‌మెంట్లను బుక్ చేస్తుంది. రెస్టారెంట్లు, ఫార్మసీల వంటి వ్యాపారాల కోసం ఆర్డర్లను నమోదు చేసుకుంటుంది. మాట్లాడిన ప్రతి కాల్ ముగిసిన తర్వాత ఆ సంభాషణకు సంబంధించిన సారాంశాన్ని యజమానికి అందిస్తుంది.

**స్టార్టప్ ప్రయాణం.. ముందుందు లక్ష్యాలు**

ప్రస్తుతం ఈ సాఫ్ట్‌వేర్ కెనడాతో పాటు భారత్, కంబోడియా వంటి దేశాల్లోని కొన్ని వ్యాపారాల్లో విజయవంతంగా రన్ అవుతోంది. మానా జంపాల Voxa Agents పేరుతో ఒక ఏఐ స్టార్టప్‌ను కూడా ప్రారంభించి నడుపుతోంది.



"చిన్న వయసులో వ్యాపారవేత్తగా మారడం వల్ల నేరుగా క్లయింట్‌లను కలిసినప్పుడు 'నీ వయసెంత? మీ నాన్నగారు సహాయం చేస్తున్నారా?' వంటి ప్రశ్నలు ఎదురయ్యేవి. కానీ ఆన్‌లైన్ ద్వారా సంప్రదించినప్పుడు మాత్రం వారు కేవలం నా ప్రొడక్ట్ నాణ్యతను మాత్రమే చూశారు." అని మానా తన అనుభవాన్ని పంచుకుంది.

ప్రస్తుతం ఈ స్టార్టప్ 'బూట్‌స్ట్రాప్' (ప్రాథమిక) దశలోనే ఉంది. మొదటి పెయిడ్ కస్టమర్లను సాధించడమే లక్ష్యంగా మానా ముందడుగు వేస్తోంది. వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని పట్టుదల ఉంటే టెక్నాలజీ సాయంతో అద్భుతాలు సృష్టించవచ్చని ఈ తెలుగు అమ్మాయి నిరూపించింది.

## 'తానా' ఆధ్వర్యంలో మెంటల్ మ్యాథ్స్

# వర్క్‌షాప్

**యూఎస్ఏ:** తానా, బ్రిలియంట్ స్ప్రింగ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పిల్లల కోసం 'మెంటల్ మ్యాథ్స్ సమ్మర్ వర్క్‌షాప్' నిర్వహించనున్నారు. పిల్లల్లో గణిత నైపుణ్యాలను, తార్కిక ఆలోచనను, ఏకాగ్రతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇది ఒక చక్కని అవకాశం.

**కార్యక్రమ వివరాలు...**

తేదీ: జూలై 13 నుంచి 17వ తేదీ వరకు

సమయం: మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు

అర్హత: 3 నుంచి 8వ తరగతి విద్యార్థులు.

సెషన్స్: మొత్తం 5 ఇంటరాక్టివ్ సెషన్లు ఉంటాయి.

రిజిస్ట్రేషన్ ఫీజు: $30.

ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు గణితాన్ని వేగంగా లెక్కించడం, స్మార్ట్ మెంటల్ మ్యాథ్స్ టెక్నిక్స్, మెరుగైన జ్ఞాపకశక్తి, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను నేర్చుకోవచ్చు. సీట్లు పరిమితంగా ఉన్నాయని, ఆసక్తి గల వారు https://tana.brilliantsprings.com/ వెబ్‌సైట్ ద్వారా వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.



# అవన్నీ అసత్యాలు

## యూఎస్‌తో మధ్యంతర డీల్‌పై మీడియా కథనాలకు కేంద్రమంత్రి ఖండన



యూఎస్‌తో మధ్యంతర డీల్‌ను భారత్ తిరస్కరించిందంటూ అంతర్జాతీయ మీడియాలో వచ్చిన వార్తలను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తాజాగా ఖండించారు. అవన్నీ పూర్తి నిరాధార, అసత్య వార్తలని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారు. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి భారత్, యూఎస్ మధ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని కామర్స్ శాఖ సెక్రటరీ ప్రకటించిన నేపథ్యంలో మంత్రి పీయూష్ గోయల్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూఎస్‌తో భారత్ తనకు మరింత అనుకూలమైన డీల్ కోసం ప్రయత్నిస్తోందని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే మధ్యంతర డీల్‌కు భారత్ నో చెప్పిందనేది ఈ వార్తల సారాంశం. ఈ వార్తలపై ఎక్స్ వేదికగా మంత్రి గోయల్ స్పందించారు. జూన్ నెలలో యూఎస్ వాణిజ్య ప్రతినిధితో సమావేశం జరిగిందని, అద్భుత పురోగతి కనిపించిందని చెప్పారు. పరస్పర ప్రయోజనం కలిగించే డీల్‌కు ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయని అన్నారు. ఈ దిశగా ఇరు దేశాల బృందాలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. అమెరికాలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు మినహా వాణిజ్య ఒప్పందానికి ఎలాంటి అడ్డంకులు లేవని అన్నారు. అంతకుముందు మంత్రి ఇదే అంశంపై మాట్లాడుతూ చర్చలు సరైన దిశలో సాగుతున్నాయని చెప్పారు. చర్చల్లో ఎలాంటి సవాళ్లు ఎదురుకాలేదని అన్నారు. ఇరు దేశాలు సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతున్నాయని చెప్పారు.



# ఒమర్ అబ్దుల్లాపై రూ. వంద కోట్ల పరువునష్టం దావా

## బీజేపీ లీగల్ నోటీసులు

రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు భారతీయ జనతా పార్టీ లీగల్ నోటీసు పంపింది. తమ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఒమర్ అబ్దుల్లా కొద్ది రోజుల క్రితం చేసిన ఆరోపణలే ఈ వివాదానికి కారణం. కొద్ది రోజుల క్రితం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ, 'మా పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలను బీజేపీ ప్రతినిధులు ప్రలోభపెట్టారు. రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నగదు, మంత్రి పదవులు ఇస్తామని ఆశ చూపారు. అలాగే తమ పార్టీలో చేరితే జమ్మూ కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు' అని ఆరోపించారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు 'ఆపరేషన్ లోటస్' తరహా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఒమర్ అబ్దుల్లా ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు. తమపై చేసిన ఆరోపణలకు వెంటనే ఆధారాలు చూపాలని, లేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత బీజేపీ తరఫున ఒమర్ అబ్దుల్లాకు అధికారిక లీగల్ నోటీసు పంపారు. ఆరోపణలను నిరూపించలేకపోతే లేదా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.100 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేస్తామని నోటీసులో పేర్కొన్నారు.

# ప్రయాణికుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యం కావాలి

## విమాన చార్జీల దోపిడీ నియంత్రణపై కేంద్రానికి సుప్రీం ఆదేశం



విమాన టికెట్ ధరల్లో అనూహ్య పెరుగుదల, పండుగలు, అత్యవసర పరిస్థితుల్లో ఎయిర్‌లైన్స్ వసూలు చేస్తున్న అధిక ఛార్జీలపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో న్యాయస్థానం ముందు కేంద్ర ప్రభుత్వం కీలక సమాచారం వెల్లడించింది. విమాన ఛార్జీల నియంత్రణ, ప్రయాణికుల హక్కుల పరిరక్షణకు సంబంధించి కొత్త విమానయాన నిబంధనలను సిద్ధం చేసినట్లు కేంద్రం తెలిపింది. కేంద్రం తరఫున సమర్పించిన వివరాల ప్రకారం, ఈ కొత్త విమానయాన నిబంధనలను 30 రోజుల్లోగా పార్లమెంట్ ముందుకు తీసుకురానున్నట్లు న్యాయస్థానానికి కేంద్రం తెలిపింది. అయితే, పార్లమెంట్ ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంది. రెండు వారాల్లోగా కొత్త నిబంధనల ప్రతిని సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పించాలని కేంద్రాన్ని ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసు విచారణ సందర్భంగా పండుగలు, సెలవులు, అత్యవసర పరిస్థితుల్లో విమాన సంస్థలు భారీగా టికెట్ ధరలు పెంచడంపై గతంలోనే సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ప్రయాణికుల ప్రయోజనాల పరిరక్షణకు స్పష్టమైన నిబంధనలు అవసరమని మరోసారి న్యాయస్థానం స్పష్టం చేసింది. విమాన ఛార్జీల నియంత్రణకు సంబంధించిన ఈ ప్రజాహిత వ్యాజ్యంపై తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసింది.

# కఠిన చర్యలు తప్పవు

## చిన్నారులపై అసభ్య ప్రకటనల వివాదంపై కేంద్ర ఐటీశాఖ కార్యదర్శి

ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారులకు సంబంధించిన అసభ్యకర వీడియోలు, చైల్డ్ అబ్యూస్ కంటెంట్‌కు సంబంధించిన ప్రకటనల వివాదంపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందిస్తోంది. ఈ వ్యవహారంపై మెటా సంస్థ పంపిన వివరణ కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖకు చేరగా, దానిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ వెల్లడించారు. మెటా సమర్పించిన నివేదికను అన్ని కోణాల్లో పరిశీలించిన అనంతరం అవసరమైతే తదుపరి తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో చైల్డ్ అబ్యూస్ కంటెంట్ ప్రకటనలపై గతంలో కేంద్ర ప్రభుత్వం మెటాకు కఠిన నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై వివరణ ఇవ్వాలని, ఇటువంటి కంటెంట్‌ను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యల వివరాలను సమర్పించాలని ఆదేశించింది. దీనికి స్పందించిన మెటా సంస్థ.. బాలల రక్షణకు సాంకేతికతను వినియోగిస్తున్నామని వెల్లడించింది.



# అయోధ్య రామమందిర ట్రస్టుకు నోటీసులు

## విరాళాల చోరీపై రంగంలోకి దిగిన సుప్రీంకోర్టు

అయోధ్యలోని ప్రతిష్ఠాత్మక శ్రీరామ మందిరానికి భక్తులు సమర్పించిన నగదు, విలువైన వస్తువుల విరాళాల దుర్వినియోగం, చోరీ కేసు దేశ అత్యున్నత న్యాయస్థానానికి చేరింది. ఈ వ్యవహారంపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు పురోగతిపై స్టేటస్ రిపోర్టును సమర్పించాలని సుప్రీంకోర్టు ఇవాళ సోమవారం ఆదేశించింది. కోర్టు పర్యవేక్షణలో కేంద్ర దర్యాప్తు సంస్థ చేత ఈ కేసుపై విచారణ జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను వచ్చే వారం విచారిస్తామని కోర్టు పేర్కొంది.

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసులో కేంద్ర ప్రభుత్వానికి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు నోటీసులు జారీ చేయడాన్ని సొలిసిటర్ జనరల్ వ్యతిరేకించినప్పటికీ, ధర్మాసనం మాత్రం ట్రస్ట్‌కు కూడా నోటీసులు పంపడానికే మొగ్గు చూపింది. విచారణ బృందంలో ఎవరున్నారు? ఇప్పటివరకు దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చింది? అనే పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని యూపీ ప్రభుత్వ 'సిట్' ను ఆదేశించింది.

కోర్టులో ఆసక్తికర వ్యాఖ్యలు:

విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ స్పందిస్తూ.. 'సిట్' దర్యాప్తు నివేదికను సీల్డ్ కవర్‌లో కోర్టుకు సమర్పిస్తామని చెప్పారు. దీనిపై పిటిషనర్లు తమకు కూడా ఆ కాపీ కావాలని కోరగా, సొలిసిటర్ జనరల్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అప్పుడు సీజేఐ స్పందిస్తూ.. 'మీకు చట్టం తెలుసు కదా.. ఎలాగైనా చివరికి వారు ఆ నివేదికను చూస్తారు' అని వ్యాఖ్యానించారు. అలాగే కోర్టులో గట్టిగా మాట్లాడుతున్న ఒక న్యాయవాదితో.. 'మీరు ఇక్కడ కేకలు వేయాల్సిన అవసరం లేదు, మీ గొంతును బయట వాడుకోవడానికి దాచుకోండి' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

అయోధ్య రామాలయంలో భక్తులు కానుకలుగా సమర్పించిన భారీ మొత్తంలో నగదు, ఇతర విలువైన వస్తువులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు రావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ ఆరోపణలపై విచారణకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జూన్ 13న లక్నో డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ పంత్ అధ్యక్షతన ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. 'సిట్' తన ప్రాథమిక నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. జులై 1న దర్యాప్తును పూర్తిగా ముగించడం కోసం యూపీ ప్రభుత్వం 'సిట్' గడువును మరో 15 రోజులు పొడిగించింది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. విరాళాల నిర్వహణ వ్యవస్థను, దానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడానికి 'సిట్' బృందం మరోసారి అయోధ్యను సందర్శించనుంది. ఇందులో భాగంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌కు చెందిన నిర్వాహకులను, ఆలయ నిధుల నిర్వహణతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తులను కూడా దర్యాప్తు బృందం ప్రశ్నించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు దశలో ఉన్నందున, ఇప్పటివరకు జరిగిన పురోగతిని పరిశీలించిన తర్వాతే తాము తదుపరి ఉపశమనాలు లేదా సీబీఐ విచారణపై నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# దాడులు, ప్రతిదాడులు..
# దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

- **ఇరాన్‌లోని లక్ష్యాలపై అమెరికా బాంబుల వర్షం**
- **ప్రతిగా యూఎస్ స్థావరాలపై విరుచుకుపడ్డ ఇరాన్**



పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి. దాడులు, ప్రతిదాడులతో ఆ ప్రాంతం దద్దరిల్లుతోంది. మధ్యవర్తి ఖతార్ చొరవతో కాల్పుల విరమణపై ఆశలు చిగురిస్తున్నాయనుకున్న సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి దూకుడు ప్రదర్శించారు. హర్మూజ్ జలసంధి పరిసరాల్లోని ఇరాన్ సైనిక లక్ష్యాలపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం సాయంత్రం నుంచి తాజా వైమానిక దాడులు ప్రారంభించింది. వాణిజ్య నౌకలు, పౌర నౌకాయానాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ చర్యలు కొనసాగిస్తోందని ఆరోపిస్తూ ఈ దాడులకు ట్రంప్ ఆదేశాలు జారీ చేసినట్లు అమెరికా ప్రకటించింది. వాణిజ్య నౌకలపై దాడి చేసే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యమని అమెరికా ప్రకటించింది. కాల్పుల విరమణ ప్రకటించి మూడు వారాలు కూడా గడవకముందే అమెరికా ఐదో విడత వైమానిక దాడులు చేపట్టింది. శనివారం ఒక్కరోజే ఇరాన్‌లో 140కి పైగా లక్ష్యాలపై దాడులు చేసిన అమెరికా.. తాజా దాడులతో మరింత ఒత్తిడి పెంచుతోంది.

అమెరికా తాజా దాడులు హర్మోజ్ జలసంధికి సమీపంలోని హోర్మోజ్ గాన్, ఖుజెస్తాన్, సిస్తాన్–బలూచిస్తాన్ ప్రావిన్సులపై కేంద్రీకృతమయ్యాయి. బందర్ అబ్బాస్, జాస్క్, సిరిక్, ఖెస్క్ దీవి, చాబహార్ ప్రాంతాల్లో భారీ పేలుళ్లు చోటుచేసుకున్నట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఖొండాబ్ లోని హెవీ వాటర్ కేంద్రం సమీపంలోనూ దాడులు జరిగినట్లు సమాచారం.

దీనికి ప్రతిగా హర్మూజ్ గుండా వెళ్తున్న వాణిజ్య నౌకలపై ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కాల్పులు జరిపిందని అమెరికా ఆరోపించింది. ఇరాన్ ప్రయోగించిన ఒక క్రూయిజ్ క్షిపణిని, ఒక ఆత్మాహుతి డ్రోన్‌ను కూల్చివేసినట్లు అమెరికా సైన్యం ప్రకటించింది.

### యూఎస్ బేస్లపై ఇరాన్ దాడులు..

మరోవైపు బహ్రెయిన్, ఖతార్, కువైట్, ఒమన్, జోర్డాన్లోని అమెరికా ప్రయోజనాలపై ఇరాన్ ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ వ్యాప్తంగా పదుల సంఖ్యలో లక్ష్యాలపై తాము దాడి చేశామని, వాటిలో క్షిపణి, డ్రోన్ ప్రయోగ కేంద్రాలు, మందుగుండు సామగ్రి డంప్లు, కమ్యూనికేషన్ సాధనాలు, చిన్న బోట్ల వంటివి ఉన్నాయని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది.

అనంతరం గల్ఫ్‌లోని పలు దేశాల్లో సైరన్లు వినిపించాయి. బహ్రెయిన్, కువైట్, ఖతార్, జోర్డాన్, ఒమన్లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తాజాగా ఇరాన్ ప్రకటించింది. బహ్రెయిన్లోని అమెరికా డ్రోన్ ఫ్లీట్, రెండు క్షిపణి లాంచర్లు, క్షిపణులను నిల్వ చేసిన గిడ్డంగులను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది.



## ఇరాన్ హిట్‌లిస్ట్‌లో ట్రంప్, నెతన్యాహూ, మెలోనీ!

ఇరాన్ హిట్‌లిస్ట్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇటలీ ప్రధాని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సహా పలువురు పేర్లు ఉన్నట్లు ప్రచురితమైన ఒక కథనం అంతర్జాతీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. పశ్చిమాసియాలో యుద్ధం ఆగినట్టే ఆగి, మళ్లీ ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్న పరిస్థితుల్లో ఇరాన్‌కు చెందిన ఒక పత్రికలో ఈ కథనం రావటం అందరినీ ఉలికిపాటుకు గురిచేసింది. ట్రంప్, నెతన్యాహూ, మెలోనీతో పాటు 13 మంది విదేశీ రాజకీయ నాయకుల చిత్రాలను ఉంచి, వారిని ప్రతీకార లక్ష్యాలుగా సదరు పేర్కొంది.

ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో నాటి సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తన తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని మొజ్తాబా ఖమేనీ ఇటీవలే ప్రతిజ్ఞ చేశారు. బాధ్యులైన వారు పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది తమ దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ అని.. దానిని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రతీకార జాబితా బయటకు రావడం చర్చనీయాంశమైంది.

ఈ పరిణామం నేపథ్యంలో ఆయా దేశాల భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయని, దౌత్యపరంగా కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాయని అంతర్జాతీయ మీడియాలో వార్తా కథనాలు వచ్చాయి. మరోవైపు తనను హత్య చేసేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని ట్రంప్ ఇప్పటికే పలుసార్లు ఆరోపించిన సంగతి తెలిసిందే.

## బ్యాంకాక్ పబ్‌లో ఘోర అగ్నిప్రమాదం.. 27 మంది మృతి

బ్యాంకాక్‌లోని ఓ పబ్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 27 మంది మృతి చెందగా.. 63 మందికి గాయాలయ్యాయి. గాయపడ్డవారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో స్థానికులు, విదేశీయులు ఉన్నారు. ఆదివారం రాత్రి ఈ దారుణం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రాథమిక దర్యాప్తు వివరాల మేరకు.. చతుచక్ ప్రాంతంలోని 'రోంగ్ బీర్ నా లాడ్‌ప్రావ్' పబ్‌లో ఆదివారం రాత్రి 11:57 గంటల సమయంలో.. లైవ్ బ్యాండ్ సంగీత ప్రదర్శన ఇస్తుండగా వేదిక సమీపంలోని సర్క్యూట్ బ్రేకర్ నుంచి పొగలు రావటం మొదలైంది. ఆ వెంటనే పబ్‌లో కరెంట్ పోయింది. క్షణాల్లోనే పెద్ద పేలుడు సంభవించింది. వేదిక ముందు భాగం నుంచి మంటలు వేగంగా వ్యాపించాయి. పబ్ లోపల ఇంటీరియర్ డెకరేషన్ కోసం ఉపయోగించిన వస్తువుల కారణంగా సీలింగ్ ద్వారా మంటలు అత్యంత వేగంగా పబ్ అంతటా వ్యాపించాయి. పబ్ అత్యవసర ద్వారాల వద్ద స్టాళ్లు, టేబుళ్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు బయటకు రాకుండా దారులు మూసుకుపోయాయి. దట్టమైన పొగ, చీకటి కారణంగా ప్రాణాలు కాపాడుకోవడానికి చాలా మంది పబ్ వెనుక భాగంలో ఉన్న రెస్ట్‌రూమ్‌ల వైపు పరిగెత్తారు.

అయితే, అక్కడ ఎలాంటి అత్యవసర ద్వారాలు లేకపోవడంతో పొగ కారణంగా ఊపిరాడక ఎక్కువ మంది బాత్‌రూములలోనే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది అతి కష్టం మీద మంటల్ని అదుపులోకి తెచ్చారు. పోలీసులు గాయపడ్డ వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. థాయ్‌లాండ్ ప్రధాన మంత్రి అనుతిన్ చర్నవిరకుల్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.



## ఒప్పందానికి అమెరికా తూట్లు
### - మండిపడ్డ ఇరాన్

ఇరుదేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందానికి అమెరికా తూట్లు పొడుస్తోందని, ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘిస్తోందని ఆక్షేపించింది. ఈ పరిస్థితి కొనసాగినంత కాలం ఎంవోయూలో పేర్కొన్న అంశాలకు తాము కట్టుబడి ఉండే ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ స్పష్టం చేశారు. ఇరాన్ భూభాగంపై దాడులు కొనసాగితే.. అమెరికా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అవతలివాళ్ళు నిబంధనలకు కట్టుబడిఉంటే.మేం కూడా ఉంటాం. వాళ్లు అతిక్రమిస్తే..మేం కూడా అతిక్రమిస్తాం" అని ఇస్మాయిల్ మీడియాతో వ్యాఖ్యానించారు. ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందన్న ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు.ఇదే పరిస్థితులు కొనసాగితే.. దాడులను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.గల్ఫ్ దేశాల్లో అమెరికాకు చెందిన వివిధ స్థావరాలపై ఇప్పటికే ఇరాన్ దాడులు చేస్తున్నతరుణంలో ఈవ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

### 'ఆ దేశాలు కూడా మా లక్ష్యాలే'

అమెరికా తమపై దాడులు చేయడానికి ఏ దేశమైనా తన భూభాగాన్ని లేదా సదుపాయాలను ఉపయోగించుకోవడానికి అనుమతిస్తే, ఆదేశాలను కూడా తాము శత్రువులుగానే పరిగణిస్తామని ఇరాన్ స్పష్టంచేసింది. 'ఇరాన్‌పై సైనిక దాడులు చేయడానికి ఏ దేశ భూభాగం లేదా సదుపాయాలు ఉపయోగించినా, దానిని దురాక్రమణకు మూలంగా పరిగణిస్తాం. ఇరాన్ సాయుధ దళాల రక్షణాత్మక చర్యల్లో భాగంగా వాటిని చట్టబద్ధమైన లక్ష్యాలుగా పరిగణిస్తామని ఇరాన్‌విదేశాంగ మంత్రిత్వశాఖ హెచ్చరించింది.

### ఐరాస స్పందనపై అసంతృప్తి

అమెరికా జరిపిన సైనిక చర్యలపై ఐక్యరాజ్యసమితి (ఐరాస) సెక్రటేరియట్ స్పందించిన తీరు సరిగ్గా లేదని ఇరాన్ విమర్శించింది. అంతర్జాతీయ చట్టాలను, ఐరాస చార్టర్‌ను ఉల్లంఘించిన అమెరికాను జవాబుదారీగా చేయాలని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్, భద్రతా మండలిని ఇరాన్ కోరింది.

### ఐరాస ఆందోళన

మరోవైపు, ఇరాన్–అమెరికా మధ్య పెరుగుతున్న సైనిక ఘర్షణలపై ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్తతలు ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని ఆయన హెచ్చరించారు.

## నేపాల్‌లో మళ్లీ జెన్-జీ నిరసనలు

నేపాల్ రాజదాని ఖాట్మండూలో జెన్–జీ యువత మళ్లీ ఉద్యమబాట పట్టింది. బాలేన్ షా నేతృత్వంలోని నేపాల్ ప్రభుత్వ విధానాలపై స్థానిక యువత మళ్లీరోడ్లపైకి వచ్చింది. నిలువ నీడలేని నిరుపేదలను పునరావాసం కల్పించకుండానే బలవంతంగావారిని ఇళ్ల నుంచి ఖాళీ చేయిస్తున్నారని, సామాజిక కార్యకర్తలపై అణచివేత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఖాట్మండూలో వందలాది మంది యువతీ యువకులు రోడ్లపైకి వచ్చారు. నివాసాల ఖాళీ ప్రక్రియను నిరసిస్తూ,బాధిత నిరుపేదలకు న్యాయం చేయాలని, గృహ హక్కులను రక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ కార్యాలయం వెలుపల భారీఎత్తున బైఠాయించారు. ఖాట్మండూలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఈ నిరసన ప్రదర్శన జరిగింది. పేద కుటుంబాలను వేధించడం ఆపాలని, మానవ హక్కులను గౌరవించాలని, అక్రమ అరెస్టులను నిలిపివేయాలని, నిరాశ్రయులైన నిరుపేదలకు శాశ్వత గృహవసతి కల్పించాలనినిరసనకారులు డిమాండ్ చేశారు.

### వివాదానికి ప్రధాన కారణం ఇదే..

ఈ ఏడాది ప్రారంభంలో ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన నివాసాల ఖాళీ ప్రక్రియే ప్రస్తుత వివాదానికి కారణం. ఏప్రిల్ నెలలో ఖాట్మండూ లోయతో పాటు నేపాల్‌లోని ఇతర ప్రాంతాలలో ఉన్న పేదల బస్తీలను అధికారులు ఖాళీ చేయించారు. నదీతీరాల వెంబడి అక్రమంగా నివసిస్తున్న పేదలను ప్రభుత్వం సంరక్షణ కేంద్రాలకు తరలిస్తోంది. వరద ముప్పు తగ్గించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల సుమారు 2,600 కుటుంబాలకు చెందిన 15,000మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరిలో వందలాది మందిని తాత్కాలిక కేంద్రాలకు తరలించిన ప్రభుత్వం, జూలై 6లోగా వాటిని కూడా ఖాళీ చేయాలని ఆదేశించింది.శాశ్వత పునరావాస ప్రణాళిక ఏదీ లేకపోవడంతో డజన్ల కొద్దీ కుటుంబాలు ఇప్పటికీ ఆ తాత్కాలిక కేంద్రాల్లోనే మగ్గుతున్నాయి. అయితే, ప్రభుత్వం అమానవీయంగా ప్రవర్తిస్తోందంటూ జెన్ జీ మళ్లీ నిరసన బాట పడుతోంది. పునరావాస ప్రణాళిక లేకుండా పేదల్ని ఇలా తరలించడం అన్యాయమని నినదిస్తోంది. ఈ క్రమంలో పోలీసులు తన బైక్‌కు వీల్ లాక్ వేశారన్న కోపంలో ఇటీవల ఒక యువకుడు తనకుతాను నిప్పంటించుకున్నాడు. ఈ నిరసనలు బాలెన్ షా ప్రభుత్వానికి ఒక పెద్ద సవాలుగా మారే అవకాశం ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# అమ్మాయిల అద్భుతం

- లార్డ్స్‌లో ఏకైక టెస్ట్‌లో ఇంగ్లాండ్ మహిళా జట్టుపై ఘన విజయం
- 270 పరుగుల తేడాతో భారీ గెలుపు
- సమష్టిగా రాణించిన బ్యాటర్లు, బౌలర్లు
- 'లార్డ్స్ ఆనర్స్ బోర్డు'లో క్రాంతి గౌడ్, యాస్తికా




భారత మహిళలు అద్భుతం చేశారు. ప్రతిష్ఠాత్మక ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ మైదానంలో తొలిసారిగా ఆడిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఘన విజయం సాధించారు. భారత బౌలర్లు, బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో ఆతిథ్య ఇంగ్లాండ్‌పై ఏకంగా 270 పరుగుల భారీ తేడాతో చరిత్రాత్మక విజయం సాధించి చరిత్ర సృష్టించారు. క్రికెట్‌కు పుట్టిల్లుగా పిలిచే లార్డ్స్‌లో భారత మహిళా జట్టు.. ఇంగ్లాండ్‌పై పూర్తి ఆధిపత్యం చూపించింది. 457 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఇంగ్లండ్.. 186 రన్స్‌కే ఆలౌటైంది. అమీ జోన్స్ (54), సోఫీ ఎకిల్‌స్టోన్ (50) హాఫ్ సెంచరీలు చేశారు. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 4 వికెట్లు పడగొట్టింది. సయాలి, క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 2 వికెట్లు తీశారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు శుభారంభమే దక్కింది. స్మృతి మంధాన(83), హర్మన్‌ప్రీత్ కౌర్(58), దీప్తి శర్మ(57) హాఫ్ సెంచరీలు చేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 285 పరుగుల స్కోర్ చేయగలిగింది. లార్డ్స్ మైదానంలో హాఫ్ సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా స్మృతి చరిత్ర సృష్టించింది. తొలి ఇన్నింగ్స్‌లో సోఫీ ఎకిల్‌స్టన్ 3, లారెన్ ఫిలర్, ఇస్సీ వాంగ్, మ్యాడీ తలో 2 వికెట్లు, లారెన్ బెల్ ఒక వికెట్ పడగొట్టారు.

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే కుప్పకూలింది. అమీ జోన్స్(52) మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ రాణించలేదు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్ 5 వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకుంది. సయాలీ, స్నేహ్ రాణా చెరో 2 వికెట్లు, దీప్తి శర్మ ఒక వికెట్ పడగొట్టారు.

భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్.. 341 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. యాస్తికా భాటియా(113) సెంచరీతో చెలరేగింది. లార్డ్స్‌లో సెంచరీ చేసిన తొలి భారత మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఇంగ్లండ్ బౌలర్లలో సోఫీ 5, లారెన్ బెల్ 2 వికెట్లు పడగొట్టారు.

457 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఇంగ్లండ్.. 186 రన్స్‌కే కుప్పకూలింది. లార్డ్స్‌లో తొలి సెంచరీ చేసిన యాస్తికా, 5 వికెట్ల ప్రదర్శనతో ఆకట్టుకున్న క్రాంతి గౌడ్.. 'ఆనర్స్ బోర్డు'లో తమ పేర్లను లిఖించుకున్నారు. అయితే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును మాత్రం క్రాంతి గౌడ్ దక్కించుకుంది. స్మృతి మంధాన రెండు ఇన్నింగ్స్ ల్లోనూ అర్ధశతకాలు సాధించడం గమనార్హం.

### లార్డ్స్‌లో సచిన్ సందడి

లార్డ్స్‌లో భారత మహిళా జట్టు తొలిసారి టెస్టు ఆడటంతో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హాజరయ్యాడు. నాలుగో రోజు ఆట ప్రారంభానికి ముందు భారత జట్టుతో మాట్లాడాడు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే భారత మహిళలకు సర్‌ప్రైజ్ ఇచ్చాడు. జట్టు సమావేశంలో పాల్గొని హర్మన్ సేనకు విలువైన సూచనలు చేశాడు. ఇదిలా ఉండగా, ఈ మ్యాచ్‌తో ఇంగ్లండ్ క్రికెటర్ టామీ బౌమౌంట్, హీథర్ నైట్‌ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది.

# బదులు తీర్చుకుంటారా?




- నేటి నుంచి ఇంగ్లాండ్‌తో వన్‌డే సిరీస్
- తొలి వన్‌డేకు కోహ్లి, రోహిత్ సిద్ధం



ఇంగ్లాండ్ గడ్డపై మరో ప్రతిష్టాత్మక సిరీస్‌కు టీమిండియా సిద్ధపడుతోంది. టీ20 సిరీస్‌లో ఎదురైన ఘోర పరాభవానికి బదులు తీర్చుకునేందుకు తయారవుతోంది. ఇంగ్లాండ్ గడ్డపై టీ20 సిరీస్‌లో దారుణ పరాజయం తర్వాత శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా వన్డే సిరీస్ ఆడేందుకు సమాయత్తమవుతోంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా మంగళవారం ఇరుజట్లు తొలి వన్డే మ్యాచ్ ఆడనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ వన్డే జట్టుతో కలిశారు. వీరితో పాటు సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కూడా చేరడంతో టీమిండియా పటిష్టంగా కనిపిస్తోంది. 20 ఓవర్ల ఫార్మాట్ నుంచి 50 ఓవర్ల ఫార్మాట్‌కు ఆట మారడానికి తోడు, సీనియర్లు అంతా జట్టులోకి రావడంతో టీమిండియా ఇప్పుడు దుర్భేద్యంగా కనిపిస్తోంది. 2027 వన్‌డే ప్రపంచ కప్‌లో ఎలాగైనా స్థానం దక్కించుకోవాలనే కసితో ఉన్న రోహిత్, కోహ్లికి ఈ సిరీస్‌లో బాట్లు ఝుళిపించటం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.

టీ20 సిరీస్లో జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్.. తమ బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లను బెంబెలెత్తించారు. కానీ వన్డే ఫార్మాట్లో కోహ్లి, రోహిత్ వంటి అనుభవజ్ఞులు వారిని దీటుగా ఎదుర్కొంటారని భావిస్తున్నారు. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్‌తో పాటు కేఎల్ రాహుల్ కీలకంగా మారనున్నారు.

ఆల్రౌండ్ విభాగంలో అక్షర్ పటేల్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్ ఉన్నప్పటికీ వీరిలో ఇద్దరికి మాత్రమే అవకాశం రానుంది. ఇక బౌలింగ్ విభాగాన్ని జస్ప్రీత్ బుమ్రా నడిపించనుండగా.. టీ20 సిరీస్లో విఫలమైనప్పటికీ అర్షదీప్‌కు మరో అవకాశం ఇస్తారని బావిస్తున్నారు. మరో స్పిన్నర్ అవసరమనుకుంటే కుల్దీప్ యాదవ్ తుదిజట్టులో చోటు దక్కించుకుంటాడు. లేదంటే ప్రసిధ్ క్రిష్ణ, గుర్నూర్ బ్రార్లలో ఒకరికి అవకాశం కల్పించవచ్చు. టీ20 సిరీస్‌లో ఓటమి పాలైనప్పటికీ వన్డే సిరీస్‌కు మాత్రం సీనియర్ల రాకతో టీమిండియా అత్యంత బలంగా కనిపిస్తోంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది.

# సీఎస్‌కేతో ముగిసిన ఫ్లెమింగ్ బంధం



న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌కు చెన్నై సూపర్ కింగ్స్‌కు మధ్య బంధం ముగిసింది. ఈ మేరకు సీఎస్‌కే యాజమాన్యం సోమవారం ప్రకటించింది. 54 ఏళ్ల ఫ్లెమింగ్ ఐపీఎల్ 2008వ సీజన్ నుంచి చెన్నైతోనే ఉన్నాడు. తొలి ఎడిషన్లో ప్లేయర్‌గా బరిలోకి దిగిన అతడు.. రెండో సీజన్ నుంచి కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఎంఎస్ ధోని – ఫ్లెమింగ్ నేతృత్వంలో సీఎస్‌కే అద్భుతాలే సృష్టించింది. ఐదుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా అవతరించింది. అలాగే రెండుసార్లు ఛాంపియన్స్ లీగ్ విజేతగానూ నిలిచింది. ఐపీఎల్లో సీఎస్‌కే 12 సార్లు ప్లేఆఫ్స్‌కు, 10 సార్లు ఫైనల్స్‌కు వెళ్లింది.

"సూపర్ కింగ్స్, స్టీఫెన్ ఫ్లెమింగ్ పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన, సుదీర్ఘమైన భాగస్వామ్యాలలో ఒకదానికి ముగింపు పలికారు. ఫ్లెమింగ్, సూపర్ కింగ్స్ యాజమాన్యం మధ్య జరిగిన పలు చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు" అని ఓ ప్రకటనలో తెలిపింది.

### అదేనా కారణం?

గత ఆరు ఐపీఎల్ సీజన్లలో రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన సీఎస్‌కే .. మిగిలిన నాలుగు ఎడిషన్లలో లీగ్ దశకే పరిమితమైంది. మరీ ముఖ్యంగా గత మూడు సార్లూ ప్లేఆఫ్స్‌కు కూడా చేరుకోలేకపోయింది. ఎంఎస్ ధోని కెప్టెన్సీని వదిలేశాక.. కొత్త సారథి రుతురాజ్ గైక్వాడ్‌కు మార్గనిర్దేశం చేయడంలో ఫ్లెమింగ్ ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలోనే అతడిని పక్కన పెట్టారనే వాదనా ఉంది. మరోవైపు వచ్చే సీజన్లో ధోని మెంటార్‌గా వస్తాడని.. అందుకే ప్రధాన కోచ్ అవసరం లేకపోవడంతో తప్పించారనే ప్రచారం సాగుతోంది.

సీఎస్‌కే అంటే ధోనినే అనేంతగా పేరు మారుమోగిపోయింది. ఈ సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోయినా.. అతడిని చూసేందుకు ప్రేక్షకులు మైదానాలకు భారీగా వచ్చారు. సీఎస్‌కే బ్రాండ్ విలువ పెరగడం వెనుక ధోనిదే కీలక పాత్ర ఇప్పుడు స్టీఫెన్ ఫ్లెమింగ్ వెళ్లిపోవడంతో ధోనిపై బాధ్యతలు పెరుగుతాయడనంలో సందేహం లేదు. మరి వచ్చే సీజన్‌లోపే ధోని రిటైర్మెంట్ ప్రకటించి.. మెంటార్‌గా లేదా ప్రధాన కోచ్‌గా బాధ్యతలు తీసుకుంటాడా అనేది ఇప్పుడు అభిమానుల్లో నెలకొన్న ప్రశ్న.

ఇలాఉంటే సీఎస్‌కే కొత్త కోచ్ రేసులో టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రావిడ్, సీఎస్కే మాజీ ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెంటార్ దినేశ్ కార్తీక్, ఢిల్లీ క్యాపిటల్స్ మాజీ కోచ్ హేమంగ్ బదానీ పేర్లు వినిపిస్తున్నాయి.

# వింబుల్డన్‌లో వైభవ్

భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. వింబుల్డన్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఆదివారం జరిగిన వింబుల్డన్ 2026 పురుషుల సింగిల్స్ ఫైనల్‌ను ప్రత్యక్షంగా వీక్షించిన వైభవ్.. కొత్త లుక్‌లో కనిపించాడు. ఈ మ్యాచ్‌కు భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్, స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ కూడా హాజరయ్యారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

దీనిపై వైభవ్ మాట్లాడుతూ..గ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌ను స్టేడియంలో ప్రత్యక్షంగా చూడటం ఇదేతొలిసారి అన్నాడు. వింబుల్డన్ ఫైనల్ పోరును చూడాలని నాకు ఎప్పటి నుంచో కోరిక. ప్లేయర్లు ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారో దగ్గరగా చూడటంమంచి అనుభవం. నాలుగేళ్లుగా టెన్నిస్‌ను క్రమంగా చూస్తున్నా. రాఫెల్ నాదెల్, నొవాక్ జకోవిచ్ మ్యాచ్‌లు ఎక్కువగా చూసేవాడిని. ఇప్పుడు జకోవిచ్‌కు పెద్ద అభిమానిని. అల్కరాజ్ అంటే కూడా చాలా ఇష్టం. కానీ ఈసారి అతడు ఫైనల్ బరిలో కనిపించకుపోవడం నిరాశ కలిగించిందని వైభవ్ వెల్లడించాడు. తన సూట్ గురించి వ్యాఖ్యాత ప్రశ్నించగా.. ఫ్యాషన్ కోసం ప్రత్యేకంగా ఏమీ చేయలేదు. మ్యాచ్‌కు వచ్చే తొందరలో దొరికిన దుస్తులే వేసుకున్నా. సూట్ సెలక్ట్ చేయడంలో అభిషేక్ భయ్యా సహాయం చేశాడు' అని తెలిపాడు. ఒకవేళ టెన్నిస్ డబుల్స్ ఆడాల్సి వస్తే ఎవరిని భాగస్వామిగా ఎంచుకుంటావన్న ప్రశ్నకు.. 'అభిషేక్ భయ్యానే ఎంచుకుంటా. క్రికెట్‌లో మేమిద్దరం ఓపెనింగ్ భాగస్వాములం. అతడితో బ్యాటింగ్ చేయడం ఎంతగా ఆస్వాదిస్తానో, టెన్నిస్‌లోనూ అతడితోనే డబుల్స్ ఆడాలని కోరుకుంటా' అంటూ ఫన్నీగా సమాధానమిచ్చాడు.




# రాజమౌళి సమర్పణలో ఫహాద్ ఫాజిల్ సినిమా

మళయాళ స్టార్ ఫహాద్ ఫాజిల్ మొదటిసారి తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటించిన చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. శశాంక్ యేలేటి దర్శకుడిగా పరిచయం అవుతుండగా బాహుబలి నిర్మాత శోభు యార్లగడ్డ, దర్శక ధీరుడు రాజమౌళి కుమారుడు కార్తికేయ కలిసి నిర్మించారు. సారా పాలేకర్, సౌరభ్ సచ్‌దేవ్ ప్రధాన పాత్రలు పోషించారు.

ఈ సినిమాను రాజమౌళి సమర్పిస్తున్నారు. దాదాపు షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా సోమవారం ఈ చిత్రం టీజర్ విడుదల చేశారు. టీజర్‌ను చూస్తే.. మెజీషియన్ (ఫహాద్ ఫాజిల్) ఓ పాప ఎదుట కొత్త కొత్త మేజిక్స్ ట్రిక్స్ చేస్తూ అలరిస్తుంటాడు. ఈ క్రమంలో ఓ మారు పాప మాయమై తనకు ఇష్టం వచ్చింది చేసేలా చేస్తాడు. అయితే సడన్‌గా ఆ పాప వింతగా ప్రవర్తిస్తూ ఓ ఆత్మలా వ్యవహరిస్తూ అద్భుతాలు చేస్తుంది. దీంతో మెజీషియన్ భయపడి తనకు దూరంగా పారిపోతుంటే ఆ పాప అతని వెంట పడడం అంతా ఆసక్తికరంగా ఉంది. కాగా ఈ మూవీ సెప్టెంబర్11న తెలుగుతో పాటు తమిళ, మలయాళం భాషల్లోను ప్రేక్షకుల ఎదుటకు రానుంది.

# 24న విజయ్ 'జన నాయగన్'




తమిళనాడు సీఎం విజయ్ తాజా సినిమా 'జన నాయగన్' విడుదల తేదీ ఖరాయింది. ఈ ఏడాది సంక్రాంతి బరిలో నిలవాల్సిన ఈ సినిమా ఎట్టకేలకు జులై 24న సందడి చేయనుంది. విజయ్ కథానాయకుడిగా తెరకెక్కిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు పలు మార్పులు సూచించిన విషయం తెలిసిందే. బోర్డు చెప్పిన మార్పులతో చిత్రబృందం దీన్ని విడుదల చేయనుంది. అయితే ఓవర్సీస్ లో మాత్రం ఈ సినిమా అన్‌కట్ వెర్షన్ విడుదల కానుంది. భారత్‌లో పలు కట్స్ విధించినప్పటికీ, యూకే లో మాత్రం ఈ చిత్రం ఎలాంటి కట్స్ లేకుండా ప్రేక్షకుల ముందుకు రానుంది.

అక్కడ ఈ సినిమాను ఎలాంటి మార్పుల్లేకుండానే విడుదల చేసేందుకు అనుమతి లభించింది. ఇక విజయ్ ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి కావడంతో సినిమా టైటిల్ కార్డులోనూ మార్పు చేశారు. గతంలో దళపతి విజయ్ అనే టైటిల్ కార్డు.. ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ గా మారనుంది.

హెచ్.వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 12 మార్పులు సూచించి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. విజయ్ (Vijay) నేతృత్వంలోని రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను తొలగించడంతో పాటు కొన్ని పదాలను మ్యూట్ చేయాలని.. మరికొన్ని సన్నివేశాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో త్వరలోనే దీని రిలీజ్ ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# మహాభారతం చదివి మాట్లాడండి..



కల్కి' సినిమాలోని కర్ణుడి పాత్ర, క్లైమాక్స్‌పై వస్తోన్న విమర్శలపై దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు. దీనికి సంబంధించి ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఆయన ఫైర్ అవ్వడానికి కారణమేంటంటే.. అక్కినేని అఖిల్ హీరోగా వచ్చిన 'లెనిన్' చిత్రంలో వసంత్ పాత్ర పోషించిన ప్రమోద్ పంజు నటనను అభినందిస్తూ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. కర్ణుడిని ఇలాగే చూపించాలి. కల్కి సినిమాలో కర్ణుడిని అతిగా చూపించారు, అసలు మహాభారతంలో లేని ఎన్నో అంశాలను కల్కి చిత్రంలో ప్రస్తావించారు' అని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. దాంతో దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు. రచయిత వివేక్ దేబ్‌రాయ్ ఇంగ్లీష్‌లో అనువదించిన మహాభారతం పుస్తకంలోని ఒక పేజీని షేర్ చేస్తూ ఆ నెటిజన్‌కు జవాబిచ్చారు.

'ద్రోణ వధ పర్వంలో కర్ణుడి గొప్పతనం గురించి అర్జునుడితో శ్రీకృష్ణుడు స్వయంగా చెప్పాడు. దయచేసి మీరు ఒకసారి మహాభారతం చదవండి. వివేక్ దేబ్‌రాయ్ అనువాదాన్ని చదవమని నేను మీకు సలహా ఇస్తున్నాను. ఒకవేళ మీకు అది చదవడం కుదరకపోతే.. 'శ్రీకృష్ణుడు అర్జునుడితో మాట్లాడేటప్పుడు కర్ణుడిని ఎన్నిసార్లు ప్రశంసించాడు' అనే విషయం గూగుల్ చేసి తెలుసుకోండి. మన చరిత్ర, పురాణాలపై నాకు ఎంతో గౌరవం ఉంది. నేనేం చేస్తున్నానో నాకు తెలుసు. దయచేసి కల్కి పార్ట్ 2 కోసం ఎదురుచూడండి' అని ఘాటుగా స్పందించారు.

# ఆకట్టుకున్న 'కొరియన్ కనకరాజు' ట్రైలర్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'కొరియన్ కనకరాజు'. చిత్రం ట్రైలర్ విడుదలయింది. ఇప్పటికే టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ తో ఈ సినిమాపై హైప్ క్రియేట్ అయింది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ చేతుల మీదుగా సోమవారం విడుదలైన ట్రైలర్ ఆద్యంతం హుషారుగా సాగి అంచనాలు మరింతగా పెంచేసింది. టీజర్‌లో వరుణ్ తేజ్ స్టైలిష్, రఫ్ లుక్‌లో ఆకట్టుకున్నారు. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను సమపాళ్లలో మేళవిస్తూ దర్శకుడు మేర్లపాక గాంధీ సినిమాను వినోదాత్మకంగా తెర కెక్కించినట్లు టీజర్ ద్వారా స్పష్టమవు తోంది. కొరియన్ కల్చర్, గ్యాంగ్‌స్టర్ బ్యాక్ డ్రాప్, థ్రిల్లింగ్ విజువల్స్, కామెడీ సన్ని వేశాలు ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. టీజర్‌లోని బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్ ట్రీట్, వరుణ్ తేజ్ స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్న ఈ చిత్రాన్ని ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

## వచ్చే ఏడాదిలోనే సల్మాన్ 'మాతృభూమి'!

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో, అపూర్వ లఖియా తెరకెక్కిస్తున్న భారీ చిత్రం 'మాతృభూమి'. ఈ మూవీ విడుదలపై అనిశ్చితి నెలకొంది. ఈ ఏడాది ఏప్రిల్లోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా 2027కి వాయిదా పడే అవకాశం ఉందని సమాచారం. సినిమాలోని కొంత కంటెంట్‌పై రక్షణ మంత్రిత్వ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీంతో రిలీజ్ ఆలస్యమవుతోందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. దీనిపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. భారత్–చైనా మధ్య 2020లో జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించిన సంగతి తెలిసిందే.

ఇక, ప్రస్తుతం సల్మాన్ ఖాన్, వంశీ పైడిపల్లి దర్శకత్వంలోని ఓ సినిమా షూటింగ్లో బిజీగా ఉన్నారు. ఇందులో నయనతార హీరోయిన్‌గా కనిపించనున్నారు.



# శేఖర్ మాస్టర్‌తో గొడవలు లేవు..

నృత్య దర్శకుడు శేఖర్ మాస్టర్‌తో తమకు ఎలాంటి గొడవలు లేవని, తమ మధ్య యుద్ధం అంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని మరో నృత్య దర్శకుడు జానీ మాస్టర్ చెప్పారు. డ్యాన్సర్స్ అసోసియేషన్ ఎన్నికలు, సభ్యత్వాల విషయంలో వీరిద్దరి మధ్య గొడవలు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నట్లు వీడియోలు బయటకు వచ్చాయి. యూనియన్ పెద్దల జోక్యంతో ఆ వివాదం సద్దుమణిగింది.



దీనిపై జానీ మాస్టర్ స్పందించారు. ఇక్కడ ఎవరికి ఎవరూ శత్రువులు లేరు. మా యూనియన్, డ్యాన్సర్ల కోసం మేము ముందు నిలబడి పనిచేస్తాం. నేను, శేఖర్ మాస్టర్ సోమవారం మధ్యాహ్నం అగ్ర కథానాయకుడు చిరంజీవితో కలిసి భోజనం కూడా చేశాం. ఇద్దరం సినిమాలు, పాటలు, డ్యాన్స్ స్టెప్ లు సహా ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. (అందుకు సంబంధించిన వీడియోను చూపించారు.) మేమెప్పుడూ ఇలా అన్యోన్యంగా ఉంటాం. మాకు చిరంజీవి ఎప్పుడూ మద్దతుగా నిలుస్తారు. ఆయనే కాదు, ఇండస్ట్రీలో ఉన్న హీరోలు, టెక్నీషియన్స్ మా ప్రతిభను ప్రోత్స హిస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవికి ధన్యవాదాలు చెబుతున్నా. ఇది యూనియన్ లో జరుగుతున్న చిన్న సమస్య. మళ్లీ చెబుతున్నా, మా డ్యాన్స్ మాస్టర్ మధ్య ఎలాంటి యుద్ధాలు లేవు. చిన్న చిన్న విషయాల్లో అభిప్రాయ భేదాలు మాత్రమే. ఇలాంటివి ప్రతి ఇంట్లోనూ ఉంటాయని స్పష్టం చేశారు,

# అఖిల్‌కు మెగాస్టార్ ప్రశంసలు

అక్కినేని అఖిల్ తనకు కొడుకుతో సమానమని అగ్ర నటుడు చిరంజీవి అన్నారు. ఈ నెల 10న విడుదలై మంచి టాక్ సంపాదించుకున్న 'లెనిన్' మూవీపై ఆయన స్పందించారు. అఖిల్ నటనను ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. సినిమా విజయవంతమైన సందర్భంగా చిత్రబృందంపై చిరంజీవి 'ఎక్స్' వేదికగా ప్రశంసలు కురిపించారు. "లెనిన్' గురించి అద్భుతమైన స్పందన వింటున్నా. ముఖ్యంగా అఖిల్ నటనకు వస్తోన్న ప్రశంసలకు చాలా సంతోషంగా ఉంది. అఖిల్ నాకు మరో కొడుకుతో సమానం. ప్రతి సినిమాతో అతను ఎదుగుతుంటే చాలా ఆనందంగా ఉంది. నా స్నేహితుడు నాగార్జునకు, మొత్తం చిత్రబృందానికి అభినందనలు. త్వరలో 'లెనిన్' చూస్తా. సినిమాకు మరిన్ని విజయాలు రావాలని కోరుకుంటున్నా" అంటూ చిరంజీవి పోస్ట్ పెట్టారు.



దీనిపై నాగార్జున స్పందిస్తూ.. "ధన్యవాదాలు చిరంజీవి. నా కుటుంబానికి, నాకు.. మీరు ఎప్పుడూ సపోర్ట్‌గా నిలిచారు. సినిమా చూడండి. మీకు తప్పకుండా నచ్చు తుంది" అని రాసుకొచ్చారు. అలాగే అఖిల్ కూడా స్పందించారు 'పెదనా న్న మీ ప్రేమ ఎప్పుడూ అమితమైంది. మీ సహకారానికి ధన్యవాదాలు' అని అన్నారు. లెనిన్ సినిమాకు మురళీ కిషోర్ దర్శకత్వం వహించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక.